ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : రెండవ రోజు)

---

గురువారము, 17 ఫిబ్రవరి, 1994.

---

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

### ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న నెం. 9164.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) :– అధ్యక్షా, ఒక సూచన. ఈ రోజు ఈ ప్రశ్న చూడండి. నల్గొండలోని షెడ్యూల్డు కులాల కార్పొరేషను, డి.ఆర్.డి.ఏ. నుండి సబ్సిడి, మార్జిను ప్రైకంగా రూ. 50 వేల మొత్తాన్ని సమకూర్చి స్టార్ టి.వి.లు కొనుగోలు చేశారా అని.

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ కె. రంగారావు) :– అధ్యక్షా, ఇది డిస్కషనా? నేను ప్రశ్నకు సమాధానం చెప్పేక గౌరవ సభ్యులు ప్రశ్నలు వేయవచ్చు. సప్లిమెంటరీలు అడగవచ్చు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– చాలా చిన్న ఇంపార్టెంటు క్వశ్చను. యాభైవేల రూపాయలు ఒక టి.వి. కోసం సమకూర్చారా? ఆలోచించండి.

(శ్రీమతి నన్నపనేని రాజకుమారి ఇలా ప్రశ్నించడంపై తమ అభ్యంతరం తెలియజేశారు)

ఆర్థిక శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య) :– అధ్యక్షా, ఒక మనవి. క్వశ్చన్ అవర్ ప్రొసీజర్ ఈ సభలో మారిందా అని తెలుసుకోవాలను కుంటున్నాను. నిన్నటికి ఈరోజుకు పద్ధతి ఏదైనా మారిందా?

మిస్టర్ స్పీకర్ :– ఏమీ మారలేదు.

శ్రీ కె. రోశయ్య :- మరి యిది ఏం సంప్రదాయమండి? నిన్నటి క్వశ్చన్ అవర్ ఒక రకంగా సాగింది. ఈ రోజున ఒక వినూత్నమైన పద్ధతిలో ముందు క్వశ్చను వేశాక మినిస్టరుగారు తర్వాత జవాబు చెప్పడమా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అర్థం చేసుకోకపోతే మేము ఏమీ చేయలేం. సారీ ఫర్ దట్.

శ్రీ కె. రోశయ్య :- ఆయన ఆపడం లేదు అధ్యక్షా, శాసనసభ జరిగే పద్ధతి యిదేనా?

మిస్టర్ స్పీకర్ :- శాసనసభను కంట్రోలు చేసి అయినంత మటుకు నడిపించవలసిన ధర్మం వుంది.

శ్రీ కె. రోశయ్య :- నిబంధనల ప్రకారం నడపడానికి ఏమి తీసుకోవాలో తీసుకోండి. సమాధానంతో మొదలు కావాలి గాని సభ్యుల ప్రశ్నలతో మొదలు కావడం కాదు.

## నల్గొండ, ఎస్.సి. సంస్థ టి.వి.లను కొనుగోలు చేయుట

10–

*9164–(క్యూ)– సర్వశ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ), ఎం. నర్సింహులు (ఆలేరు) సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(అ) నల్గొండలోని షెడ్యూలు కులాల కార్పొరేషను డి.ఆర్.డి.ఏ. నుండి సబ్సిడీ మార్జిను ప్రకంగా రూ. 50 వేల మొత్తాన్ని సమకూర్చడము ద్వారా పేద హరిజనుల పేరిట టి.వి.లు కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో కొనుగోలు చేసిన టి.వి. సెట్ల వివరాలేమి, వాటిని ఎవరికి సరఫరా చేశారు, అందుకు వాస్తవంగా ఎంత మొత్తాన్ని ఖర్చు చేశారు?

(శ్రీ కె. రంగారావు :-

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :– చాలా ఇంపార్టెంటు క్వశ్చన్సు వున్నాయి. యింత అన్‌ఇంపార్టెంటు క్వశ్చను ఎందుకు యిచ్చారు ?

మిస్టర్ స్పీకర్ :– ఎ, బి, సి, గ్రూపుల ప్రకారం ఎట్లా యివ్వాలో బిజినెసులో పెట్టినట్టే యిచ్చాం. చూడండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :– లేదండీ, తావు లేదండీ అని సమాధానాలు చెప్పారు. అసలు జరిగింది వాస్తవమా కాదా అన్నది చెప్పకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందా, ఎవరు ఎవరిని మోసం చేస్తున్నారో, తెలియదు. మాకు వివరాలు కావాలి. నల్గొండ జిల్లాలో మొత్తం స్టార్ టి.వి.లు ఎన్ని కొనుగోలు చేశారా ? ఎస్.సి. కార్పొరేషను సబ్సిడీ యిచ్చి, డి.ఆర్.డి.ఏ. మార్జిన్ మనీతో కొనుగోలు చేశారు ? ఎవరి పేరు మీద యిచ్చారు ? ఎప్పుడు కొన్నారు ? ఎక్కడ యిచ్చారు ? ఆ వివరాలు వచ్చేకనే ప్రశ్న వేస్తాను. టి.కి సమాధానం చెబుతూ వివరాలు ఏమీ చెప్పలేదు.

శ్రీ కె. రంగారావు :– అధ్యక్షా, నిరుపేద హరిజనుల పేరిట స్టార్ టి.వి.లు కొని, సప్లై చేసిన మాట వాస్తవమేనా అన్నది ప్రశ్న. మేము టి.వీలు కొనే ప్రశ్నే లేదు. ఫైనాన్సు కార్పొరేషను ద్వారా మార్జిన్‌మనీ 20 శాతం యిస్తాం. టి.వి.లు కొనే అవకాశం మాకు లేదు. మేము కొనలేదని చెప్పాం. రెండు టి.వి.లకు మార్జిన్ మనీ శాంక్షను అయింది. అది గ్రౌండు అయింది. అయితే వివరాలు మాకు తెలిశాక మేము కాన్సిల్ చేశాం.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :– ఒక ఉద్యోగి భార్య పేరు మీద స్టార్ టి.వి. మంజూరు చేశాక, మేము ప్రశ్న వేశాక పాత తేదీతో విత్‌డ్రా చేసినా మాటా వాస్తవమా ? నల్గొండ జిల్లాలో హరిజన, గిరిజనులకు యిచ్చే డబ్బు ప్రతి సారీ దుర్వినియోగం అవుతోంది. క్రితం సారి ఈ దుర్వినియోగం గురించి సభ దృష్టికి తెచ్చాం. ఉమావెంకట్రామిరెడ్డిగారు చెప్పిన విజిలెన్సు ఎంక్వయిరీ గంగలో కలిసిపోయింది. మూడా ఎంక్వయిరీ జరిగింది. ఎ.సి.బి.కి యిచ్చిన సంగతి, వాటి వివరాలు చెప్పలేదు. హరిజన, గిరిజనుల కిచ్చే డబ్బు దుర్వినియోగం అవుతున్నమాట వాస్తవమా ? ఈ ప్రభుత్వ విధానం ఏమిటి ? ఒక సీనియర్ అధికారి చేత దర్యాప్తు చేయించి వాటి వివరాలు పూర్తిగా చెబుతారా ?

శ్రీ కె. రంగారావు:–ఇది యింపార్టెంటు కాని ప్రశ్న గౌరవ సభ్యులే అన్నారు. దీనికి ఒక ఎంక్వయిరీ చేసి విచారణ చేయడం వేస్టు. నేను 8వ నెలలోనే దీనిని కాన్సిల్ చేయడం జరిగింది. 11వ నెలలో గౌరవ సభ్యులు ఒక పేపరు స్టేట్‌మెంటు యిచ్చారు. దీని విషయం ఏమిటని డిపార్టుమెంటు నుంచి సమాచారం తెప్పించుకుని అడిగితే ఒక ఉద్యోగి భార్యకు పొరబాటుగా యిది మంజూరు చేశామని, విషయం తెలుసుకుని మార్జిన్ మనీ, సబ్సిడీ కాన్సిల్ చేశామని వారు చెప్పారు. కనుక వారు క్వశ్చను వేసిన తర్వాత యీ మార్జిన్ మనీ కాన్సిల్ చేయడం జరగలేదు. వారు పేపరు స్టేట్‌మెంటు కూడా యివ్వక పూర్వమే, యిది తెలుసుకొని, ప్రభుత్వం మార్జిన్ మనీ యివ్వడం లేదని బ్యాంకు వారికి తెలియజేశారు.

## ANDHRA PRADESH CREDIT AND TRIBAL DEVELOPMENT PROJECT

11-

*9095-Q-Sri K.R. Suresh Reddy (Balakonda):- Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) Whether it is a fact that a special scheme "A.P. Credit and Tribal Development Project" for providing assistance to minor irrigation, agriculture is being launched in Tribal Agency areas; and

(b) if so, the quantum of funds allotted therefor, the districts covered; the nature of scheme taken up thereunder and the number of beneficiaries identified?

Minister for Tribal Welfare (Sri K. Bhim Rao):- (a) A Project entitled "The Andhra Pradesh Credit and Tribal Development Project", wilth an outlay of Rs. 210.00 crores, has been posed to the International Fund for Agriculture Development, Rome for assistance, The project is still under consideration.

(b) Outlay for the proposed Project has not yet been finalised by the International Fund for Agriculture Development (IFAD), Rome. Following are the components.

(i) Natural Resource Development (Minor Irrigation, Soil conservation, Horticulture and Agriculture Development.

(ii) Off-farm income generating activities for landless tribals.

(iii) Community participation and woman development (Thrift societies, Grain Banks, Community Health and Education Centres, village Link, roads etc.)

(iv) Strengthening of Credit Delivery Marketing and Research and Development for value addition of MFP by Girijan Cooperative Corporation etc. The Project is proposed to cover the five Integrated Tribal Development Agency areas of Utnoor (Adilabad) Eturunagaram (Warangal), Utnoor (Adilabad) Eturunagaram (Warangal), Bhadachalam (Khammam), Kotaramachandrapuram (West Godavari), Srisailam (Kurnool), Prakasam, Guntur, Nalgonda, Mahaboobnagar and Rangareddy.

(v) The Project is expected to cover 76,810 tribal familes.

8-40 (తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు తెలుగులో సమాధానం చెప్పించవలసిందిగా అడుగసాగారు)
ఉ.

మిస్టర్ స్పీకర్ :- ఆయనక్కు కొంచెం లాంగ్వేజ్ ప్రాబ్లెమ్. అర్థం చేసుకోకపోతే ఎట్లా ?

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :- అధ్యక్షా, మీరు మా రెస్క్యూకు రాకుండా ఉంటే ఎట్లా ? తెలుగులో అన్సర్ ఇప్పించండి, అందరికీ అర్థం అవుతుంది.

Sri. F.R. Suresh Reddy :- Mr. Speaker Sir, while appreciating the Government for taking-up such a big plan for the Agency Areas, Sir, as the Hon'ble Minister has pointed out and what I would like to know is whether the said team from Rome had visited Andhra Pradesh, if they had visited, what are the districts they have covered and at what stage are the districts they have covered and at what stage are the deliberations ? That is first question.

My second question is, regarding tribal development. The Hon'ble Minister has pointed out the development in agency areas. What I would like to know is there any similar plan for tribals living in non-agency areas.

My third point is, Sir, we have seen the disparity of develoment in non-tribal and tribal areas. Tribal areas have not been developed at the pace that non-tribal areas have been developed. Sir, what type of action the Government is going to contemplate.

Sir K. Bhim Rao :- Sir, this special project is to launched by Foreign Aid, and generally is depend upon the backwardness of area and tribals economic condition. So, such special projects are not in the plan area. But however, in plain areas also we have got MADA project, at the same time in Cluster Schemes also there is a programme i.e., DTG like that. And even in DRDA programme also we have got 7 per cent allocation. So, economic support programmes are being undertaken by the Government even in the plain areas also, and Government will take care of these plain areas also.

శ్రీ డి. చినమల్లయ్య :– ఈ.డి.టి.ఆర్.డి.ఏల వలన నామ మాత్రయిన అభివృద్ధి ఉందిగాని, గిరిజనేతర ప్రాంతాలలో వున్న గిరిజనులకు ఎటువంటి సదుపాయాలు లేవు, స్కూలుగానీ, ఇండ్లుగానీ, హాస్పిటల్సుగానీ, వాటిని గురించి చెప్పకుండా మీరు ఎదో చెబితే ప్రయోజనం లేదు.

Sri K.R. Suresh Reddy :- Mr. Speaker Sir, I have not yet completed. Regarding the DRDA Schemes which the Hon'ble Minister has pointed out, most of these schemes are not been grounded because the bankers are not coming forward to help either tribals or other SCs. So, what the Minister is going to do regarding the bankers Sir.

శ్రీ కె. భీమ్‌రావు :–అటువంటిది ఏమీలేదు. డి.ఆర్.డి.ఏ.కు 7 పర్సెంట్ సబ్సిడీ యిస్తే, కార్పొరేషన్ 20 పర్సెంట్ మార్జిన్‌మనీ యిస్తుంది.

## కన్సాలిడేటెడ్ జీతంపై పనిచేయుచున్న ఆయాలు

12–

*8619–శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :– స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో రూ. 250/–ల నుండి రూ. 600/–ల నెలసరి జీతానికి మారుమూల గ్రామీణ ప్రాంతాలలో తాత్కాలిక ప్రాతిపదికపై ఆయాలుగా పని చేస్తున్న స్త్రీల సంఖ్య ఎంత;

(ఆ) గత ఐదు నెలలుగా వారికి జీతాలు అందుటలేదను విషయం వాస్తవమేనా;

(ఇ) వారు తమకు జీతాలను చెల్లించవలసిందిగాను, తమను పర్మనెంటు చేయవలసిందిగాను ప్రభుత్వమును కోరుచూ, విజ్ఞప్తులను సమర్పించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి ?

మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖామాత్యులు (శ్రీమతి ఎం. లక్ష్మీదేవి) :- అనెలకు రూ. 250/-ల నుండి రూ. 600/-ల (రోజూ వారీ వేతనాలు/ఏకమొత్తం జీతంప్పైన) 42 మంది స్త్రీలు తాత్కాలిక ప్రాతిపదికప్పై అయాలుగా పనిచేస్తున్నారు.

(ఆ) లేదండీ.

(ఇ) జీతాలు చెల్లించవలసిందిగా కోరుతూ వ్యక్తిగతంగా ఎవరి నుండీ విన్నపాలు అందలేదు. అయితే, వారిని పర్మినెంటు చేయాలని కొన్ని విన్నపాలు అందాయి.

(ఈ) పై విన్నపాలను మహిళాభ్యుదయం, శిశుసంక్షేమశాఖ కమీషనరు పరిశీలిస్తున్నారు. గౌరవసభ్యులు జీతాలు అందలేదని స్వయంగా చెప్పడం జరిగింది. అలాంటిది ఏదయినా నా దృష్టికి తెస్తే తర్వగా జీతాలు అందించే ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ డి. చినమల్లయ్య :- అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో అప్లికేషన్ ఇవ్వలేదు అంటున్నారు. నేను స్వయంగా మహిళా శిశు సంక్షేమ కమీషనర్ వద్దకు వెళ్ళి ఆ 6 మంది స్త్రీలకు రు. 260 నుండి 600 వరకు జీతం పెంచి, ప్రమోషన్ ఇస్తూ, - తరువాత వారిని ఇతర ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ చేశారు. సంవత్సరాల తరబడి జీతాలు లేవు, స్త్రీలను ట్రాన్స్‌ఫర్ చేయడం, సంవత్సరాల తరబడి జీతాలు ఇవ్వకపోవడం, ఇటువంటి పరిస్థితి ఉంది. దీనిమీద ఎంక్వయిరీ చేసి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. వారి పేర్లు కావాలంటే ఇస్తాను. ఇమీడియట్‌గా వారికి జీతాలు ఇచ్చి, ప్రమోషన్స్ ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి :- తప్పకుండా. వారి పేర్లు ఇస్తే చర్య తీసుకుంటాను.

శ్రీ డి. చినమల్లయ్య :- ఇస్తాను.

ఒక గౌ. సభ్యుడు :- అధ్యక్షా, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు క్రింద గ్రాడ్యుయేట్లు పోస్టు గ్రాడ్యుయేట్లు టీచర్లుగా పనిచేస్తున్నారు. వాళ్ళకు సూపర్‌వైజర్ ప్రమోషన్ ఇచ్చే విధానం ఉందా? లేదా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి :- ఇప్పుడు వేసిన ఈ ప్రశ్నకు అసలు ప్రశ్నకు సంబంధం లేదు. ప్రత్యేకంగా ప్రశ్న వేస్తే సమాధానం ఇవ్వడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:– ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులో ఉన్న పోస్టులు భర్తీచేయమంటు న్నారు. ఎక్కడయినా ఖాళీలు వుంటే భర్తీచేయండి

యం.సి.హెచ్. అధికారుల ఆస్థి సంపాదన.

13–

*8302–(ఓ)–సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర), రాఘవరెడ్డి (నక్రేకల్), డి. రాజగోపాల్ (ఆవంఛ), శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల), శ్రీమతి పి. అరుణ (చంద్రగిరి), శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 26–10–1990, 13–12–1990 తేదీలు గల ప్రొసీడింగుల సంఖ్య 3066/ ఓపి/ఓపి4/90ల ప్రకారం, హైదరాబాద్ నగరపాలక సంస్థకు చెందిన చాలమంది అధికారులు తమ ఆదాయానికి మించి ఆస్తులను సంపాదించడంలో అవినీతి, దుర్వర్తనతో ప్రమేయం కల్గి ఉన్నారన్న విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, అటువంటి కార్యకలాపాలలో ప్రమేయం ఉన్న వ్యక్తులమీద తీసికొన్న చర్య ఏమి?

పురపాలకశాఖామంత్రి ((శ్రీ ఎం. నరసింహారెడ్డి):– (అ) అవునండీ ఒకేఒక అధికారి అంటే శ్రీ మహ్మద్ మొయినుద్దీన్ ఖాన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు ఆరోపించడమయింది.

(ఆ) ఈ అధికారిని 23 12.1991న సస్పెండు చేశారు. ఆయన ఇంకా సస్పెన్షన్లో ఉన్నారు. ఈ విషయంలో విచారణ జరపడానికి హైదరాబాదు మున్సిపలు కార్పొరేషన్ సూపరెంటెండింగు ఇంజనీర్ (ప్రాజెక్టులు) మరియు ఇన్ఛార్జి చీఫ్ ఇంజనీర్ను విచారణ అధికారిగా నియమించడమయింది. విచారణ కొనసాగుతున్నది. ఈ విషయాన్ని దర్యాప్తుకోసం అవినీతి నిరోధక శాఖకు కూడా అప్పగించడమయింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– నాకు అర్థం కానిది ఏమిటంటే, నిజమేనని రుజువయింది. 91లో సస్పెండ్ చేశారు. 94 నడుస్తోంది ఇప్పుడు, అయినా విచారణ జరుపుతున్నారని, ప్రశ్నవేస్తే, మంత్రిగారు సాధారణంగా చెప్పడం కష్టం కలిగిస్తోంది. ప్రభుత్వ డబ్బు దుర్వినియోగం చేసి, పదవి దుర్వినియోగం చేసిన విషయం గురించి 'చీమ కుట్టినట్లయినా బాధ లేకుండా' యాజ్ యూజువల్గా సమాధానం చెప్పే పద్ధతి ఇది ఏమిటి? ఏదయితే విచారణ జరుగుతోందో, ఇన్నాళ్లు, ఇన్నేళ్లు చేస్తారా? సస్పెండ్ చేసిన తరువాత 6 మాసాలలో ఎంక్వయిరీ పూర్తిచేయాలనే నిబంధన ఉంది. మరి మూడేండ్లయినా సాగుతోంది. ఎందుకొరకు? ఇప్పుడు ఏదయితే ఈ చీఫ్ ఇంజనీర్ అని ఇప్పుడు ఇచ్చారో, వారు ఎందుకు విచారణ చేయలేదు. ఎసిబికి ఎప్పుడు ఇచ్చారు. విచారించి ఎంతకాలం అయింది.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను ఇదివరకే చెప్పాను. ఎసిబికి అప్పగించడం జరిగిందని. ఎ.సి.బి.లో...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- చీఫ్ ఇంజనీర్‌గారితో విచారణ జరిపిస్తున్నామన్నారు. ఆయన రిపోర్టు ఇచ్చారా? లేకపోతే ఆయన కూడా అందులో భాగస్వామేనాహ

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు వారు చీమ కుట్టినట్లైనా ఉందా? తేలు కుట్టినట్లయినా ఉందా అని అన్నారు. దానికి నేను సమాధానం చెప్పలేను కాని, ఒక విచారణాధికారిని ఏర్పాటుచేసినాము. అప్పుడు ఈ కేసు ఎ.సి.బి.కి. రిఫర్ అయింది. ఇప్పుడు ఈ కేసు ఇంకా ఫైనల్ కాలేదు. రిపోర్టు రాలేదు. మా అధికారి ప్రైమాఫేసీ రిపోర్టు ఇచ్చినారు. ఆయనమీద చాలా బలవత్తరమైన అలిగేషన్స్ వచ్చాయి. ఆయన కొడుకును కాంట్రాక్టరుగా పెట్టుకుని, బిల్లు పే చేసినాడు. ఒక కోటి రూపాయల వరకు ఆస్తులు సంపాదించినాడు. ఆయన బావమరిది, అల్లుళ్లను కామాటీలుగా పెట్టినాడు. ఆ రోజు ప్రభుత్వానికి ఆయనపై అంత విశ్వాసం ఎలా కలిగిందో తెలియదు. ఆయన చాలా పెద్ద వ్యక్తి అయి ఉంటాడు. ఆయనమీద ఎటువంటి ఎలిగేషన్లు ఉన్నాయి అంటే, ఆయన రోడ్ రోలర్ అమ్ముకున్నాడు. ట్రాన్స్‌ఫోర్మేషన్ రేట్లు 35 శాతం ఉంటే, దానిని 45 శాతం చేసాడు. 600 బస్తాల సిమెంట్ డైవర్టు చేశాడు. ఇంకా కమీషనర్‌ను కూడా ఇన్‌వాల్వ్ చేయాలని బ్రహ్మగారి ఇల్లు కన్‌స్ట్రక్షన్ అవుతుంటే, 600 బస్తాల సిమెంట్‌ను అక్కడకు పంపించాడు. మా పరిధిలో ఉన్న 10 ఎలిగేషన్స్‌లో 5 ఎలిగేషన్స్ మీద ఎంక్వైరీ జరుగుతోంది. మొన్ననే 3 మాసాల క్రిందట ఆయన దీంట్లో ఇన్‌వాల్వ్ అయి ఉన్నాడని, వాస్తవాలను చెబుతూ, ప్రైమాఫేసీ క్రింద ఒక రిపోర్టు వచ్చింది. ఇంకొక మాసంలో ఫైనల్ రిపోర్టు వస్తుంది. రిపోర్టు రాగానే పూర్తిగా ఆయనమీద చర్య తీసుకోవడం జరుగుతుంది. 8-50 ఉ.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- 1991లో ఆయనను సస్పెండ్ చేశారు. ప్రైమాఫేసీ క్రిందనే కదా? 1991లో సస్పెండ్ చేసి, వెంటనే సూపరింటెండింగ్ ఇంజనీర్‌గారిని విచారణ చేయమన్నారు. 1991 నుంచి 1994 దాకా విచారణ చేసి ఇంకా రిపోర్టు ఇవ్వలేదు. ఇంకా విచారణ కొనసాగుతోందా? ఎస్.ఇ. గారు 3 ఏళ్లపాటు విచారణ కొనసాగిస్తున్నాడా? ఆయన రోడ్డు రోలర్‌ను అమ్ముకున్నాడు. అసలు మునిసిపాలిటీనే అమ్ముకునే, ఇంకా ప్రభుత్వాన్నే అమ్ముకునే సమర్థులు కొందరు ఉన్నారు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అటువంటి సమర్థులు ఉన్నారు. మునిసిపాలిటీని అమ్ముకునే వారు కూడా ఉన్నారు. కాదని అనడం లేదు. ఇపుడు ఒకరిమీద ఛార్జెస్ వస్తే, ఎలిగేషన్స్ మీద ఎంక్వైరీ జరుగుతోంది. అటువంటి సమర్థులు అన్ని డిపార్టుమెంట్లలోనూ ఉన్నారు. ఒక్క మునిసిపాలిటీలోనే కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎంతవరకూ ఊరుకుంటారు? అయ్యా, గుడినే, గుడిలోని లింగాన్ని మింగేసే బాపతు ఉన్నారు కనుక....

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అయ్యా, ఈ అసెంబ్లీ సెషన్స్ ముగిసేలోపల ఆయనమీద డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ పూర్తిచేసి, చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎస్.ఇ. గారు మూడేళ్ళుగా విచారణ చేస్తున్నారు. విచారణలో ఎందుకు జాప్యం జరుగుతోంది?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- 1991లో ఈ డి.ఇ.ఇ.ఇ.గారు, ఆయన ఏదో పెద్ద మనిషిలాగా, ఎంతో నిజాయితీపరుడులాగా, ఎవరో మన సభ్యులనుంచే ఒక క్వశ్చన్ వేయించాడు. స్టోర్స్ డిపార్ట్‌మెంట్‌మీద రు. 8.00 కోట్ల పేమెంట్స్ చేశారు. అంతా ఎలిగేషన్స్ అని చెప్పినాడు. అది విచారణ జరుగుతోంది. 1989లో ఎంక్వైరీ వేయిస్తే, దాదాపు 8 వేల ఎం.బుక్స్ వెతకగా, విచారణలో దొరికిన ఫిగర్స్ మీకు చెబుతున్నాను. దాదాపు 863 ఎం.బుక్స్ వెతకగా రు.183 లక్షల, 18 వేలు, మొత్తం విచారణ చేసేసరికి రు. 161 లక్షల 23 వేలు మొత్తం తేలింది. ఇంకా ఎం.బుక్స్ దొరకవలసి ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఈ మొత్తం ఎట్లా వసూలు చేస్తారు. ఇది ఆయన ఆస్తులకు మించిపోయింది. కోటి రూపాయలు ఆస్తులు ఉన్నాయి అన్నారు. కొన్ని కోట్ల రూపాయలు వసూలు చేయవలసింది తేలిందని అన్నారు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- ఏమి చేస్తాము? అడ్వాన్సుగా సిమెంట్ ఇస్యూ చేసారు. ఐరన్ ఇస్యూ చేశారు. పత్రాలు లేవు. లెక్కలూ లేవు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, 1993 మార్చిలో మేము ఈ ప్రశ్న ఇవ్వడం జరిగింది. ఆ ప్రశ్నను షార్ట్ నోటీసు క్వశ్చన్ రూపంలో, అందులో ఒక భాగాన్ని ఈ రకంగా కన్వర్ట్ చేశారు. ఈ ప్రశ్నలో ఒక భాగం "Whether it is also a fact that a Urdu Paper published all the details in this regard on 14.7.1990 and other criminal cases in the Municipal Corporation of Hyderabad done by the staff; what action has been taken against the persons involved by the Government and to curb such sort of activities and if not, the reasons therefor." అని నాలుగు పాయింట్లు పెట్టాము. అయ్యా ఇందులో చాలామంది మీద ఎలిగేషన్స్ వచ్చాయి. ఫలానా పేపర్‌లో వచ్చాయి. దానిని పరిశీలించండి అని 1993 మార్చిలో మేము ఇచ్చాము. ఆ భాగం వెళ్ళిపోయింది. సరే, షార్ట్ నోటీసు క్వశ్చన్ ఇచ్చినా, దానిని ఈ రకంగా మార్చినందుకు నాకు బాధ ఏమీ లేదు. మేము ఇచ్చిన ఒక పాయింటు ఎగిరి పోయింది. దానికి ఆన్సర్ రాలేదు.

మిస్టర్ స్పీకర్:- నేను ఒకటి చెబుతాను వినండి. మీరు అడిగినదానికి ఇటువంటి క్వశ్చన్స్ వేసి అడ్మిట్ కాలేదు అన్న భావన వచ్చి, క్వశ్చన్ లేదని ఇపుడు నేను చెబితే మీరు ఇబ్బందిలో పడతారు. మీరు గ్రూప్‌లో క్వశ్చన్ వేసిన తరువాత, గ్రూప్‌వైజ్ నడవనపుడు ఆ క్వశ్చన్ మీదు ఎలా ఎలా చేస్తారు అన్నది రేపు మిమ్మల్ని నేను అడుగుతాను. ఇంక రెండో విషయం. ఈ బిల్డింగ్‌లో మొయినుద్దీన్ అనేటటువంటివాడు ఇన్‌వాల్వ్ అయ్యాడు. కేసు తీసు కుంటారా అంటే, అసలు బాంబే బిల్డింగ్ అవసరం లేదు. అందుకే వారు మొదటనే చెప్పారు, యాక్షన్ తీసుకుంటామని.

శ్రీ పి. నాగేశ్వరరావు(ఖమ్మం) :– మొన్న గ్రూప్‌లది పరిష్కారం చేశాం కదా?

మిస్టర్ స్పీకర్:– నిన్ననే అయినా, కొన్ని వారం రోజుల బిజినెస్ పడుతుంది. మళ్ళీ 4 రోజుల తరువాత ఛేంజ్ ఉంటుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు(మెట్‌పల్లి) :– అధ్యక్షా, మీరు ప్రశ్నలు అడ్మిట్ చేయకపోతే అసలు ప్రశ్నలెలా వస్తాయి? మీరు అన్ని ప్రశ్నలూ అడ్మిట్ చేసెయ్యండి. ప్రశ్నలు సర్ప్లస్‌గా ఉంటాయి.

మిస్టర్ స్పీకర్:– నేను ఒక క్లారిఫికేషన్ ఇవ్వాలి. మీరు ఇచ్చింది ఇట్లావుంటే, నాగేశ్వరరావుగారూ, చంద్రబాబునాయుడుగారూ అడిగారు. గ్రూప్ తీసేసి ఇపుడు కొన్ని అయినా మనం ఇట్లా ఇన్‌వాల్వ్ చేద్దామని.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అయ్యా, శీతాకాలం సమావేశాలు, వర్షాకాల సమావేశాలు అయిపోయాయి. దాని అర్థమే పోయింది. మేము ఇచ్చిన ప్రశ్న మీరు షార్ట్ నోటీసు క్వశ్చన్‌లోకి మార్చినా, మాకు ఆన్సర్ సరిగా వచ్చిందా?

మిస్టర్ స్పీకర్:– షార్ట్ నోటీసు క్వశ్చన్ డిక్–అలా చేయక, క్వశ్చన్‌ను అలా చేసి ఇంకో దానిలోకి తీసుకున్నందుకు మమ్మల్ని అభినందించాలి.

శ్రీ బి. వెంకటేశ్వరావు:–హానరబుల్ ఛెయిర్‌కు మా విజ్ఞప్తి ఏమిటంటే, భవిష్యత్తులో ఇలా జరుగకుండా చర్యలు తీసుకోండి. జాగ్రత్తలు తీసుకోండి. ఇందులో అంతా వచ్చి నట్లయితే, ఫలానా పేజీలో, ఫలానా పేపర్‌లో ఇన్ని కేసులు వచ్చాయి అని చెప్పాన్ను. దానికి ఆన్సర్ వచ్చేది. దానిలో కూడా ఇపుడు చూస్తే, ఒక్కదానికి ఆన్సర్ వచ్చింది. 1991 ప్రారంభంలో మొదలు పెడితే, 1994 ఫిబ్రవరిలో ఉన్నాము. అతనిపై ఇంకా విచారణ జరుగుతోంది అంటే, ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– అధ్యక్షా, ఒక పర్టిక్యులర్ ప్రొసీడింగ్స్ ద్వారా, దీనిలో ఎవరు ఇన్‌వాల్వ్ అయినారని అడిగారు. ఆ పర్టిక్యులర్ ప్రొసీడింగ్స్ ద్వారా ఆ ఒక్క ఆఫీసర్ మీదనే కేసులు నడుస్తున్నాయి. గత 1992 మార్చిలోనే సి.ఇ.గారు ప్రిలిమినరీ రిపోర్టు ఇచ్చారు. విజిలెన్సు డిపార్టుమెంట్‌వారు ఫర్దర్ రిపోర్టుకోసం అడిగారు. కొన్ని వేరే పాయింట్లు ఎగ్జామిన్ చేయాలి అని అడిగారు. అక్కడికి మేము పంపించాము. విజిలెన్సు డిపార్టుమెంట్‌వారికి ఎ.సి.బి.లో వేరే కేసు కూడా ఉంది కనుక మా డిపార్టు మెంటల్ కేసు మాత్రం ఈ అసెంబ్లీ సెషన్సు ముగిసేలోపల పూర్తిచేసి అతనిపై చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– నేను ఇచ్చింది, రెండవ భాగంలో అడిగినదానికి కూడా మీరు చెప్పి ఉంటే, నాకు డీటెయిల్డ్ రిప్లై వచ్చేది అని నా అభిప్రాయం. ఉర్దూ డైలీలో 14–7–1990న ఇటువంటి వార్త ఒకటి వచ్చింది, చాలా కేసులకు సంబంధించింది అని చెప్పాను. అదికూడా క్వశ్చన్‌లో ఉంటే, ఔనో, కాదో, చెప్పేవారు కదా? ఆ దృష్ట్యా నాకు అన్యాయం జరిగింది.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అటువంటిది ఏదైనా జరిగి ఉంటే, నాకు పూర్తి వివరాలు ఇవ్వండి, అన్నిటినీ పూర్తిగా ఎంక్వైరీ చేయించి, చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- I want to suggest to you Sir that you are admitting questions. In certain Assemblies there are certain Question Committees consisting of Members. Questions that are admitted by the Speaker are selected by that Committee. If that is done, this type of problem would not be there.

Mr. Speaker:- You have given a suggestion; we will look into it.

9-00 ఉ. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మునిసిపల్ కార్పొరేషన్‌లో అవినీతి అన్ని కార్యాలయాల్లో ఏవిధంగా జరుగుతుందో అలాగే ఇక్కడా ఉంది, సాంద్రత పేరు అనే పద్ధతిలో వారు అన్నారు. అది వాస్తవమే. ఈ మున్సిపల్ కార్పొరేషన్లో The Officers, at the helm of affairs, are the persons who are supposed to give permission are collecting lakhs of rupees. Everyday we are getting complaints and nobody is taking any action; even no criminal action against them. ఒక కోటి రూపాయలప్పైన చేసినా క్రిమినల్ యాక్షన్ లేదు. అరెస్టు చేయడం లేదు. You don't try to arrest him at least. You take some steps.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- పర్మిషన్ ఇచ్చేచోట అవినీతి అని అన్నారు. కౌన్సిల్‌లో జరిగింది దానిమీద చాలా కుంభకోణాలు అయ్యాయి. ఎంక్వయిరీ పెట్టించడం జరుగుతుంది. ఏ.సి.బి.లో ఎంక్వయిరీ జరుగుతుంది. ఆ విషయం చెబుతున్నాను. ఈనాడు సి.సి.పి. ఆఫీసుల్లో చాలా అన్యాయాలు జరిగినాయని నా దృష్టికి వచ్చింది. సి.సి.పి.ని మార్చడం జరిగింది. తరువాత మళ్ళా ఇంకో సి.సి.పి.ని వేయడం జరిగింది. అయినా నమ్మకుండా కమిటీని వేయడంకూడా జరిగింది. ఎఫ్.ఎస్.ఐ. డీవియేషన్ జరిగితే దానిమీద కమిటీ వేయడం జరిగింది. ఎన్నివిధాల చర్యలు తీసుకోవాలో అన్ని విధాలా తీసుకోవడం జరిగింది. మనసమాజంలో అటువంటి కార్యక్రమాలు ఏళ్ళ తరబడి వచ్చినవాటిని ఒక్కనాడు తుడిచేయాలంటే అది సాధ్యం కాదు. శ్రద్ధతో, ఎంతో శక్తివంతంగా కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఎలాంటి అసౌకర్యమూ ప్రజలకు కలగకుండా మేము ప్రయత్నం చేస్తున్నామని విద్యాసాగరరావుకి మనవిచేస్తున్నాను.

**LOSSES IN STATE FINANCE CORPORATION**

15-

*8719-Q.-Sarvasri Baddam Bal Reddy (Karvan), Ch. Vidya Sagar Rao, T. Rajeshwar Rao (Wardhannapet) and A. Narendra (Himayathnagar):- Will the Minister for Major Industries be pleased to state:

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అటువంటిది ఏద్కైనా జరిగి ఉంటే, నాకు పూర్తి వివరాలు ఇవ్వండి. అన్నిటినీ పూర్తిగా ఎంక్వైరీ చేయించి, చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- I want to suggest to you Sir that you are admitting questions. In certain Assemblies there are certain Question Committees consisting of Members. Questions that are admitted by the Speaker are selected by that Committee. If that is done, this type of problem would not be there.

Mr. Speaker:- You have given a suggestion; we will look into it.

9-00 ఉ. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మునిసిపల్ కార్పొరేషన్‌లో అవినీతి అన్ని కార్యాలయాల్లో ఏవిదంగా జరుగుతుందో అలాగే ఇక్కడా ఉంది, సాంద్రత పేరు అనే పద్ధతిలో వారు అన్నారు. అది వాస్తవమే. ఈ మున్సిపల్ కార్పొరేషన్లో The Officers, at the helm of affairs, are the persons who are supposed to give permission are collecting lakhs of rupees. Everyday we are getting complaints and nobody is taking any action; even no criminal action against them. ఒక కోటి రూపాయలపైన చేసినా క్రిమినల్ యాక్షన్ లేదు. అరెస్టు చేయడం లేదు. You don't try to arrest him at least. You take some steps.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- పర్మిషన్ ఇచ్చేచోట అవినీతి అని అన్నారు. కౌన్సిల్‌లో జరిగింది దానిమీద చాలా కుంభకోణాలు అయ్యాయి. ఎంక్వయిరీ పెట్టించడం జరుగుతుంది. ఏ.సి.బి.లో ఎంక్వయిరీ జరుగుతుంది. ఆ విషయం చెబుతున్నాను. ఈనాడు సి.సి.పి. ఆఫీసుల్లో చాలా అన్యాయాలు జరిగినాయని నా దృష్టికి వచ్చింది. సి.సి.పి.ని మార్చడం జరిగింది. తరువాత మళ్ళా ఇంకో సి.సి.పి.ని వేయడం జరిగింది. అయినా నమ్మకుండా కమిటీని వేయడంకూడా జరిగింది. ఎఫ్.ఎస్.ఐ. డీవియేషన్ జరిగితే దానిమీద కమిటీ వేయడం జరిగింది. ఎన్నివిధాల చర్యలు తీసుకోవాలో అన్ని విధాలా తీసుకోవడం జరిగింది. మనసమాజంలో అటువంటి కార్యక్రమాలు ఏళ్ళ తరబడి వచ్చినవాటిని ఒక్కనాడు తుడిచేయాలంటే అది సాధ్యం కాదు. శ్రద్ధతో, ఎంతో శక్తివంతంగా కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఎలాంటి అసౌకర్యమూ ప్రజలకు కలగకుండా మేము ప్రయత్నం చేస్తున్నామని విద్యాసాగరరావుకి మనవిచేస్తున్నాను.

## LOSSES IN STATE FINANCE CORPORATION

15-

*8719-Q.-Sarvasri Baddam Bal Reddy (Karvan), Ch. Vidya Sagar Rao, T. Rajeshwar Rao (Wardhannapet) and A. Narendra (Himayathnagar):- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that the State Finance Corporation is sustaining heavy losses due to administrative defects, failure in collecting the amounts and in assessing the capacity of repayment of loanes etc;

(b) if so, the amount of loss sustained by the Corporation during 1991-92; 1992-93 and 1993-94;

. (c) the number of Institutions which have not repaid the loans together with the total value of the properties of these institutions; and

(d) whether it is a fact that loans have been given to bogus Industrial Units and announcement was made to know the addresses of such Industrial Units?

Minister for Major Industries (Sri V. Rambhupal Chowdary): (a)No Sir. The operating results of A.P. State Financial Corporation show the following profits:-

| | Rs. in lakhs. |
|---|---|
| 1990-91 | 415.72 |
| 1991-92 | 302.19 |
| 1992-93 | 606.31 |

(b) Does not arise.

(c) As on 31.3.1993, 23,139 units are in arrears of Rs.228.16 crores. 927 units covering Rs.143.50 crores have been seized under Section 29 of SFC's Act.

(d) No Sir. The Corporation has identified 1269 tiny sector units financed under self employment schemes ranging from Rs.10,000/- to Rs.50,000/-. The total exposure of the Corporation under this scheme is Rs.5.65 crores, i.e., about 0.7% of the total loan portfolio. The Corporation has launched a vigorous drive to locate these entrepreneurs and recover the arrear dues.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఫైనాన్స్ కార్పొరేషన్‌లో రుణాలు తీసుకొని ఎంతోమంది ఎగ్గొడుతున్నారు. కోట్ల రూపాయలు ఎగ్గొట్టేవారిని పట్టుకోకపోవడం, వారి ఉనికిని తెలుసుకోకపోవడంవల్ల కోట్ల రూపాయలు నష్టం వస్తోందనే విషయం

మంత్రిగారు స్వయంగా ఒప్పుకుంటున్నారు. ఒక విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తాను ఇది వాస్తవమా, కాదా అనేది చెప్పాలి. లెక్కల ప్రకారం 23, 139 యూనిట్స్ నుండి రు. 228.16 కోట్లమేరకు బకాయి వసూలు కావలసి ఉందని చెప్పారు. దానిలో 104 యూనిట్స్ ఉన్నాయో లేదో అనే విషయాన్ని ఇప్పటివరకూ ఫైనాన్షియల్ కార్పొరేషన్ తెల్సుకోకపోవడం వాస్తవమా, కాదా, రెండవది వీరు రుణాలు ఇచ్చేప్పుడుగానీ, రుణాలు వసూలు చేసేప్పుడు, సంవత్సరంలో వీరి పని తీరును గురించి, రుణాల మంజూరుకు ముందుగానీ, వార్షిక తనిఖీగానీ, సాంకేతిక తనిఖీగానీ జరగగపోవడంవల్ల ఇన్ని కోట్లు నష్టం వస్తున్న విషయం వాస్తవమా? ఈ విషయం స్పష్టంగా తెలపాలని కోరుతున్నాను. అసలు ఈ ఫైనాన్సియల్ కార్పొరేషన్ బీదల గురించి ఉంది. హరిజన, గిరిజనులకు, చెప్పులు కుట్టుకునేవారికి ఎస్.సి. కార్పొరేషన్ నుండి రు. 20,000/-లు సబ్సిడి ఇచ్చినప్పుడు, రు. 30,000/- ఇవ్వమని, మొత్తం రు. 50,000/-లు రుణం పొందాలని వారు తాపత్రయపడి సంవత్సరాలకొద్దీ అప్లికేషన్స్ పెట్టుకున్నా వీరికి డబ్బు ఇవ్వకపోవడం అంటే ఈ ఫైనాన్సియల్ కార్పొరేషన్ ఎందుకు బోర్డు మీటింగ్‌లో నిర్ణయం తీసుకుందో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. అంతేకాకుండా జియాగూడా 50,000ల మంది మోచీవారు 4 సంవత్సరాల క్రితం రు. 50,000/-లకు అప్లికేషన్స్ పెట్టుకున్నారు. ఎస్.సి. కార్పొరేషన్‌వారు మార్జిన్ అమౌంట్ రు. 20,000/-లు రిలీజ్ చేశారు. మిగతా రు. 30,000/-లు ఇవ్వడానికి ముప్పతిప్పలు పెడ్తున్నారు. రు. 228.16 కోట్ల రూపాయలు ఈ రోజు ఎస్.ఎఫ్.సి.కి నష్టం వస్తోంది. అంటే ఈ హరిజన, గిరిజనులకు రు. 25 లక్షలు ఇవ్వడానికి ఎందుకు వెనకాడుతున్నారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :- బాల్‌రెడ్డిగారు లెంథీ స్పీచ్ ఇచ్చారు. స్పెసిఫిక్‌గా 4 ప్రశ్నలు అడిగితే జవాబులు ఇస్తాను.....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- మీరు ఇచ్చేప్పుడు తనిఖీ చేయడం, అంటే వారి అస్తులుకానీ, వారి అడ్రస్‌గానీ ఉన్నాయాఅని అడుగుతున్నాను. 104 వాటికి లేవనే విషయం ఉంది. ఎక్కడ ఉన్నాయో చెప్పలేకపోతున్నారు మీ అధికారులు. మీరు 23,139 యూనిట్స్ ఉన్నాయని చెప్పారు. దానిలో కేవలం 927 యూనిట్స్ జప్తిచేశారని చెబుతున్నారు, మిగతా 2,700 యూనిట్స్ లెక్కలో తీసుకుంటున్నారా లేదాని అడుగుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :- వీటిని సీజ్ చేసిన తరువాత కొంత అమౌంట్ పే చేస్తే సీజ్ లిఫ్ట్ చేస్తారు. కాబట్టి చాలా యూనిట్స్ సీజ్‌చేస్తూ ఉంటారు, డబ్బు కట్టిన తరువాత లిఫ్ట్ చేస్తూ ఉంటారు, కరెక్ట్ ఫిగర్ ఉండదు. కట్టేవారు కడ్తున్నప్పుడు సీజ్ లిఫ్ట్‌చేస్తారు, కట్టనప్పుడు క్రొత్తగా నోటీస్ ఇస్తూ ఉంటారు. ఇది కంటిన్యూయస్ ప్రాసెస్, గౌరవ సభ్యులు అన్నారు దాదాపు 1269 స్మాల్ స్కేల్ యూనిట్స్‌కి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ క్రింద సూచించిన క్యాటగిరీ క్రింద కొలాటరల్ సెక్యూరిటీ, ఎలాంటి

సెక్యూరిటీ, లేకుండా రు· 10,000 నుండి రు· 50,000/–ల వరకూ కొన్ని సంవత్సరాల క్రితం ఇచ్చిన మాట వాస్తవం, ఇచ్చేప్పుడు వారి అడ్రస్ ఇస్తారు, సెక్యూరిటీ ఉండదు కాబట్టి తరువాత తీసుకున్నవారు సకాలంలో చెల్లించకపోవడం, అడ్రస్ మార్చడం జరుగుతుంది· వారిని ట్రేసౌట్ చేయడానికి కార్పొరేషన్ అన్ని ప్రయత్నాలు చేస్తోంది· ముఖ్యంగా మీడియాద్వారా, వారి ఫోటో పబ్లిష్‌చేసి పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ ఇవ్వడం జరుగుతుంది· ఆ డబ్బులు రికవర్ చేయడానికి ఇదంతా జరుగుతుంది అదే విదంగా ఎస్·ఎఫ్·సి·వారు లెక్కలు చూసుకునేప్పుడు ఈ చిన్న చిన్న పెట్టీ ట్రేడర్స్ తీసుకునే 7 పర్సెంట్ అయినా అఫిషియల్స్ ట్రేసౌట్‌చేసి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు· అందులో కొంత అమౌంట్ దాదాపు రు· 19 లక్షలు ఈ మధ్యనే రికవరీ చేయడం జరిగింది 125 కేసులు గుర్తించి రు· 19 లక్షలు రికవరీచేయడం జరుగుతోంది· ఇది కంటిన్యుయస్ ప్రొసెస్· ఎస్·ఎఫ్·సి·సౌండ్ లైన్స్‌లో ఉంది· ఏది ఏమయినప్పటికీ లాభాలు వస్తున్నాయి·

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :– స్వయం ఉపాధి కల్పనా అంటున్నారు హరిజనులకు, వెనకబడిన తరగతులవారు చాలా మంది ఉన్నారు· జియాగూడాలో ఒక గిల్డ్ ఉంది· వాళ్ళు 9–
స్కైకిల్ సీట్లు తయారు చేసుకొనే వారు, 50 మంది ఒక యూనిట్‌గా వచ్చినప్పుడు ఎస్·సి ఉ
కార్పోరేషన్ మార్జిన్ మనీ రిలీజ్ చేసింది, వారు ఎస్·ఎఫ్·సి·కి అప్లికేషన్ పెట్టుకొని నాలుగు సంవత్సరాల నుండి తిరుగుతున్నా ఎస్·ఎఫ్·సి· వారు బోర్డు మీటింగ్‌లో దీనిని పది సార్లు పెట్టుకొని వీరిని తిప్పడానికి కారణము ఏమిటి? వారు కేవలం 50 వేలే అడిగారు, అసలు ఇంత వరకు వారికి ఇవ్వక పోవడానికి కారణము ఏమిటి?

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి :– అధ్యక్షా, సెల్ఫ్ ఎంప్లయిమెంటు స్కీమ్ క్రింద ప్రభుత్వానికి అనేక స్కీమ్స్ ఉన్నాయి, ఎస్·సి· కార్పోరేషన్ ద్వారా సబ్సిడి అమౌంటు కానీ, మార్జిన్ మనీ కానీ, ఇవ్వడం జరుగుతోంది, ఎస్·ఎఫ్·సి· వారు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ప్రమోట్ చేయడం కోసం పాటుపడుతున్నారు, ఈ కార్పోరేషన్‌కి దాదాపు 1269 మందికి సెల్ఫ్ ఎంప్లయిమెంటు క్రింద సెక్యూరిటీ లేకుండా డబ్బు ఇచ్చిన విషయం గౌరవ సభ్యులకు చెప్పాను, గౌరవ సభ్యుడు సూచించిన ప్రపోజల్ ఎస్·ఎఫ్·సి· ఒక పాలసి డెసిషన్ క్రింద ఎస్·ఎస్·ఐ· యూనిట్స్‌కి హెల్ప్ చేయాలన్న ఉద్దేశ్యంతోనూ, గవర్నమెంటు స్కీమ్స్ వారు అవేల్ చేసుకొంటారు అన్న ఉద్దేశ్యంతోనూ ఇవ్వలేదనుకుంటాను, అయినను, గౌరవ సభ్యులు ఇచ్చిన సలహాను ఎస్·ఎఫ్·సి· బోర్డు మీటింగ్‌లో తప్పకుండా పరిశీలిస్తుందని మనవి చేస్తున్నాను·

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :– అధ్యక్షా, ఈ ప్రశ్న వేసి ఎన్నో నెలలు గడిచినా 1269 యూనిట్లను ఉన్నాయన్నారు, వాటిని ఇంత వరకు లొకేట్ చేయలేదు, ఏ విధంగా అడ్రసు లేకుండా అప్పు ఇచ్చారు. ఎన్ని రోజులలో లొకేట్ చేయ గల్గుతారు ? ... ఒకటి

228 కోట్లు రియలైజ్ చేయడానికి 927 యూనిట్స్‌ని అటాక్ చేశారు, ఈ అమౌంటు రియలైజ్ చేయడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది ? రియలైజ్ చేసే హోప్ ఉందా ? ఈ యూనిట్స్‌ని మళ్ళీ తిరిగి ఆక్షన్ ద్వారా అమ్మివేసి ఈ డబ్బును రికవరీ చేసే ఆలోచన ఉందా ? ఈ ఎస్.ఎఫ్.సి.లో ఉన్న డబ్బు నేషనలైజ్డ్ బ్యాంకులలో డిపాజిట్ చేయకుండా ఇతర వాటిలో డిపాజిట్ చేయడం వల్ల స్కామ్‌లోకి పోయింది. ఇలా పెట్టడం వల్ల కార్పొరేషన్‌కి లాస్ ఔతోంది అసలు అమౌంట్స్ ఎంత ఎంత పెట్టారు ? అది రికవరీ అయ్యే అవకాశం ఉందా ? లేదా ?.

అధ్యక్షా, మన రాష్ట్రములోనూ, ఇతర రాష్ట్రములలోనూ ఈ ఎస్.ఎఫ్.సి. వారు బార్ అండ్ రెస్టారెంట్స్‌లో డ్రింక్స్ తీసుకొని లక్షలాది రూపాయల బిల్లులు క్లెమ్ చేసుకొంటున్నారు, వీరిలో ఐ.ఎ.ఎస్. అధికారులు కూడా ఉన్నారు, కాబట్టి ఇప్పటికైనా లిక్కర్ బిల్స్ రియలైజ్ కాకుండా చర్య తీసుకొంటారా ? ఈ విషయమై నేను ముఖ్యమంత్రి గారికి కూడా వ్రాశాను, ఇక భవిష్యత్తులో అయినా లిక్కర్ బిల్స్ అధికారులు క్లెమ్ చేయకుండా చూస్తారా ?

శ్రీ పి. రాంభూపాల్ చౌదరి :– గౌరవ సభ్యులు విద్యాసాగర్ రావుగారికి అనుభవం ఉంది కూడా అడ్రస్ లేని వారికి ఎట్లా ఇచ్చారు అన్నారు, లోన్ తీసుకొన్నప్పుడు అడ్రస్‌లు ఉంటాయి, వారు సెల్ఫ్ ఎంప్లాయిమెంటు క్రింద తీసుకొంటారు, తరువాత ప్రాజెక్ట్ బిల్డ్ అప్ చేసి అసలు అడ్రస్‌లో చేన్జ్ చేసుకొని వేరే ప్రాంతాలకు వెళ్ళిపోతారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంటు క్రింద సెక్యూరిటీ ఉండదు కాబట్టి సులువుగా అవాయిడ్ చేయడానికి ఆ అస్కారం కల్గుతోంది, అయినప్పటికి వీరికి ట్రేస్ అవుట్ చేయడానికి పత్రికలలోను, డిస్ట్రిక్ట్ యిండస్ట్రీస్ సెంటర్లలోనూ, పోలీస్ స్టేషన్స్‌లోనూ వీరి ఫోటోలు పెట్టించి పట్టుకోవడానికి చర్యలు తీసుకొంటున్నాము.

రెండవ ప్రశ్న దాదాపు 928 యూనిట్స్ సీజ్ ద్వారా దాదాపు 200 కోట్లు ఎలా రికవరీ చేస్తారు అన్నారు, ఈ యూనిట్స్ సీజ్ చేసిన తరువాత రెవిన్యూ రికవరీ యాక్టు అన్నది మీకు తెలుసు చాలా పకడ్బందీగా యింప్లిమెంటు చేయడం జరుగుతోంది, నెంబర్ ఆఫ్ యూనిట్స్ ఆక్షన్ చేసి క్రొత్త ఎంటర్‌ప్రేనర్స్‌కి ఇవ్వడం జరుగుతోంది, అంతే కాకుండా ఉన్నటువంటి ఎంటర్‌ప్రేనర్స్ కొంత కట్టి అడిగితే సీజ్ లిఫ్ట్ చేయడం జరుగుతోంది, ఎస్.ఎఫ్.సి. వారు చాలా క్రమ బద్ధంగా రికవరీలు చేస్తున్నారు. ఆ డబ్బుని కూడా తప్పకుండా రికవరీ చేస్తాము, ఆ పర్టిక్యులర్ ఇండస్ట్రీస్ ప్రమోట్ చేయలేనప్పుడు ఓపెన్ ఆక్షన్‌లో కూడా కొత్త ప్రమోటర్స్‌కి ఎస్.ఎఫ్.సి. ఇవ్వడం అన్నది రెగ్యులర్ ప్రాక్టీస్.

మూడవ ప్రశ్నకు సమాధానంగా స్కామ్ గురించి అడిగారు నాకు సంబంధించినంత వరకు ఇంతవరకు నాన్ కమర్షియల్ బ్యాంకులలో డబ్బు డిపాజిట్ వేయలేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :– మీరు ఏ ఏ బ్యాంకులలో డబ్బు డిపాజిట్ చేశారు ? ఎక్కడెక్కడ డిపాజిట్ చేశారు, ఏ సంస్థలో డబ్బు ఇరికి పోయి ఉందో తెలపండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :– ఎస్.ఎఫ్.సి. ఫండ్స్‌కి ఫ్లో వస్తుంది, అంత పెద్ద పెద్ద డిపాజిట్లు ఉండవు ఎందుకంటే యూనిట్లకు ఇస్తారు కాబట్టి అంత పెద్ద అమౌంట్లు డిపాజిట్ చేసే ప్రశ్న ఉత్పన్నము కాదు. ఇక లిక్కర్ బిల్స్ గురించి చెప్పారు, నేను మంత్రి అయినప్పటి నుంచీ, ప్రభుత్వం ఒక పాలసీ డెసిషన్ తీసుకొన్న తరువాత సారా ప్రొహిబిషన్ వచ్చిన తరువాత ఎ.పి.ఐ.డి.సి.లో కానీ, ఎస్.ఎఫ్.సి.లో కానీ, ఏ పార్టీ యిచ్చినా లిక్కర్ బిల్స్ మాత్రము యింక్లూడ్ కావు. ఇండస్ట్రియల్ ప్రమోషన్స్‌కి పార్టీలు, డిన్నర్లు యివ్వడం అవసరం, అయినా లిక్కర్ బిల్స్ రీయింబర్స్ చేయమని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :– ఎస్.ఎఫ్.సి. ఏ ఏ యూనిట్స్‌కి లోన్ ఇచ్చింది. ఆ యూనిట్స్ లోన్ రీ పే చేయలేక పోయినప్పుడు కనీసం ఇంట్రెస్ట్ అయినా వేయివు చేసి ఆ లోన్స్, రికవరీ చేసిన యూనిట్లు ఎన్ని ?

అసలు ఇంట్రెస్ట్ కానీ, లోన్ కానీ తీసుకొన్న యూనిట్స్ ఏవైతే ఉన్నాయో అవి పే చేయనప్పుడు సీజ్ చేసిన వాటిని అమ్మి డబ్బు మనము వసూలు చేసుకొన్న యూనిట్స్ ఎన్ని ?

ఈ ఎస్.ఎఫ్.సి.లోన్ అప్లయి చేసిన తరువాత లోన్ సాంక్షన్ అయిన తరువాత లోన్ అవేల్ చేయని పరిస్థితి ఉన్న సంస్థలు వాటిలో 36 వేలు, 30 వేలు, 50 వేలు పెనాల్టీ లోన్‌లు తీసుకోలేదు, ప్రాసెస్‌లో ఉన్నది కానీ 40 వేల రూపాయలదాకా మీ సర్వీస్ చార్జీస్ అయినాయని చెప్పి వాళ్ళకు, వాళ్ళ అడ్రసు వుంది కదావి పంపారు. అలాంటి యూనిట్లు ఎన్ని వున్నాయి ? ఆ విషయం తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :– ఎక్జాక్టు నెంబరు, ఫిగరు నాదగ్గర లేదు . కనుక ఇన్ఫర్మేషను తెప్పించి, తమకు యిస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :– అధ్యక్షా, ఇన్ఫర్మేషను లేకుండా అసెంబ్లీలో ఏమి జవాబు చెపుదామని మంత్రిగారు వచ్చారు. ఆయన చెప్పిన జవాబుకు మీరు సాటిస్‌ఫై అయివుండ వచ్చు కానీ నేను కాలేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :– ఆయనను ప్రశ్నను చదవమనండి. ప్రశ్నకు సంబంధించిన జవాబు నేను స్పష్టంగా చెప్పాను. ఫిగర్స్‌ను గూర్చి అడిగినప్పుడు ఇన్ఫర్మేషను లేదు కనుక తెప్పించి యిస్తాను అన్నాను.

. శ్రీ ఎ. నరేంద్ర :– పోనీ అలా చేస్తున్నారా? ఇంటరెస్టు తీసివేసి అసలు రాబట్టు కోవడానికి ఏ ప్రయత్నాలు చేశారు ? అలా చేసినా ఎన్ని వచ్చాయి ? ఆ మాటలు కూడా చెప్పక పోతే ఎలా ?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :– ఎంటర్‌ప్రినియర్స్ యూనిట్స్‌ను సీజ్ చేసినప్పుడు, అది పే చేయలేక పోయినప్పుడే ఆ యూనిట్ బి.ఎఫ్.ఐ.ఆర్. యాక్టు క్రింద సీజ్ చేయబడి, వారి చేత ఇన్స్పెక్ట్ చేయబడి కనీసం ఇంట్రెస్టు అయినా పే చేయడమో, లేకపోతే ప్రిన్సిపల్‌లో కొంతైనా పే చేయమనడమో జరుగుతుంది. అలా చేసినప్పుడు. సీజను లిఫ్టు చేయడం కూడా జరుగుతుంది. వారన్నదాని ప్రకారం ఏదో విధంగా డిఫరెంట్ టైప్స్‌గా యస్.యఫ్.సి.రికవరీ చేయలేనప్పుడు కొన్ని స్పెసిఫిక్ ఇన్స్టన్సెస్ ప్రకారం కన్సిడర్ చేసి వీలైనంతవరకూ టోటల్ రికవరీ చేసుకునేందుకు యస్.యఫ్.సి. ప్రయత్నం చేస్తుంది. కొన్ని కేసుల విషయంలో యస్.యఫ్.సి. కొంత ఇంట్రెస్టులో రాయితీ యిచ్చి రికవరీ చేసుకోవడానికి కూడా అది సిద్ధంగా వుంది.

శ్రీ ఎ. మాధవ రెడ్డి (భోన్గిర్) :– అధ్యక్షా, ఇప్పుడు యస్.యఫ్.సి. ద్వారా వివిధ రంగాలలో వివిధ యూనిట్స్‌కు లోన్స్ యిస్తున్నారు. మరి రాష్ట్రంలో యస్.సి.ల కొరకు లారీలు యిచ్చారు. కొందరు భూస్వాములు, వ్యాపారులు, వ్యాపార వేత్తలు బినామీల పేర యస్.సి. యస్.టి.ల పేర రుణాలు తీసుకున్నారు. అనంతపురం జిల్లాలో కాంగ్రెసు పార్టీకి చెందిన మాజీ మంత్రి 50 లారీలు తీసుకున్నారు. అది మీ దృష్టికి వచ్చిందా?

మిస్టర్ స్పీకర్ :– క్వశ్చన్ డజన్టు ప్టరేన్ యిట్.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :– అధ్యక్షా, యస్.సి. యస్.టి.లకు లారీల కొరకు యస్.ఎఫ్.సి. లోన్సు యిచ్చే విధానం వుండేది. అయితే ఏ జిల్లాకు ఆ జిల్లాలో, చాలా చోట్ల బినామీల పేర లారీలకొరకు లోన్స్ తీసుకోవడం జరిగింది. పే చేశారు. ఈ విధంగా జరుగుతున్నది కనుక గానీని రివ్యూ చేసి స్ట్రిక్‌గా ఆ పాలసీని డీవియేట్‌కాకుండా, యిదివరలో జరిగినట్లు జరుగకుండా చూస్తున్నాము.

## DISINVESTMENT IN PUBLIC SECTOR UNDERTAKINS

16-

*8879-Q.-Sarvasri P. Ashoka Gajapathi Raju and B. Janardhan:- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that the State Government had decided to disinvest in certain public sector undertakings; and

(b) if so, the amounts realised by the State during the years 1991-92; 1992-93 and 1993-94 ?

Sri V. Rambhupal Chowdary :-

(a) Yes Sir.

(b) The proposals are at different stages of consideration by the Board for Industrial and Financial Reconstruction.

Sri P. Ashoka Gajapathi Raju :- Is it a fact that some of the Corporations have been asked to revalue their assets with a view to privatise them; if so, which are the Corporations that have been asked to re-value their assets ?

The number of empolyees, in Public Sector Undertakings, is roughly three lakhs and forty-three thousand (in Andhra Pradesh). What are the steps being taken to safeguard the interest of these employees ?

Is the Goverments going to privatise the infratructure Corporation and the financial institutions ?

Is it also a fact that the Government have taken a decision to wind up the A.P. Fisheries Corporation; the A.P. Film Development Corporation, and LIDCAP ?

Is the Government going to merge the Police Housing Corporation and the Medical & Health Housing Corporation ?

Is the Andhra Pradesh State Road Transport Corporation going to be broken up ?

Sri V. Rambhupal Chowdary :- Let the Member read the question. It asks:

(a) whether it is a fact that the State Government has decided to disinvest in certain public sector undertakings ?

For this the Answer is : "Yes Sir."

The bit (b) says:

(b) if so, the amounts realised by the State during the years 1991-92, 1992-93 & 1993-94 ? డిస్ ఇన్వెస్టు ఎప్పుడు వస్తుంది. పర్టికుర్యలర సెక్టర్ హెవీ లాస్సులోవున్నప్పుడు, యిక ఏ పరిస్థితిలోనూ గవర్నమెంటు దానిని మేనేజ్ చేయలేనప్పుడు ప్రైవేటైజ్ చేయాలన్న వుద్దేశ్యంతో బి.ఎఫ్.ఐ.ఆర్. ఎటాక్టు చేసినప్పుడు, ఇక్కడ అంటే పర్టికుర్యలర్ పబ్లిక్ సెక్టార్‌లో అపరేటింగ్ ఏజన్సీని అప్పాయింట్ చేసుకుంటుంది. దానికి స్టేట్‌గవర్నమెంట్ అందులోని ఇన్‌స్టిట్యూషన్స్ సేల్సును డిసిన్వెస్టు చేయడానికి బి.ఎఫ్.ఐ.ఆర్. అఫర్ చేస్తుంది. అలాంటి వాటిలో ఆల్విన్, ఎ.పి.స్టీల్స్, పబ్లిక్ అండర్ టేకింగ్స్ యాజ్ వెల్ యాజ్ ఎ.పి.ఐ.డి.సి. సబ్సిడరీస్ వస్తాయి. అమాల్గమేషన్ ఆఫ్ డిఫరెంట్ కార్పొరేషన్స్ అన్న ప్రశ్న ఉత్పన్నం కాదు. దానిని గూర్చి వేరే ప్రశ్న అడగమనండి.

Sri P. Ashoka Gajapathi Raju :- Disinvestment is becoming a reality, as the Minsiter himself has accepted. With this, the workers are concerned and everybody else is concerned. While dis-investing the public undertakings, will the Government give priority to workers (employed there) and

hand over the units to them; and only when the decline privatisation may be considered ? Will the Government do this ?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :– బి.ఎఫ్.ఐ.ఆర్. యాక్టు ప్రకారం ఏ యూనిట్, ఏ సెక్టర్ అయినా ఫస్టు ప్రైవేట్ ఇండస్ట్రీసుకు, ఎ.పి.ఐ.డి.సి. సబ్సిడరీసుకు, స్టేట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్ ఇన్‌స్టిట్యూట్స్‌కు, ఇండస్ట్రీకు కూడా వర్తిస్తుంది. ఒకసారి యిది దీనికి వర్తించినప్పుడు బి.ఐ.ఎఫ్.ఆర్. ఆపరేటింగ్ ఏజన్సీని అప్పాయింట్ చేస్తుంది. అలాంటి విషయాలలో స్టేట్‌గవర్నమెంట్ రూల్ నథింగ్. ఆ పర్టికులర్ యాస్పెక్టులో బి.ఐ.యఫ్.ఆర్. ఆబ్‌సెన్స్‌లో లాస్టు ఆప్షన్ కూడా న్యూ ప్రమోటర్స్‌ను పిలిచే ప్రయత్నాలు చేయాలి. అలా పిలిచినప్పుడు కూడా ఎవరూ రాకపోయినప్పుడు వర్కర్స్ పార్టిసిపేషన్‌కు కూడా అది ఆప్షన్ యిస్తుంది. బి ఫోర్ వైండింగ్ ఆఫ్ ది యూనిట్ వర్కర్స్‌కు ఆప్షన్ యిచ్చి, ఆపర్చ్యునిటీ యిస్తుంది.

శ్రీ పి. నాగేశ్వర రావు :– అధ్యక్షా, క్వొశ్చన్ చాలా క్లియర్‌గా ఉంది. అన్సర్ కూడా చాలా క్లియర్‌గా ఇచ్చారు. అన్సర్ బి చెబుతూ పారిశ్రామిక ఆర్థిక పునర్ నిర్మాణ మండలి ఈ ప్రతిపాదనలను వివిధ దశలలో పరిశీలించడమవుతున్నది. ఏ ప్రతిపాదన సర్. What are the proposals ? Let us know. మేము చాలా క్లియర్‌గా అడిగాము 1991–92, 1992–93, 1993–94లలో ఏమైనా డిస్‌యిన్వెస్ట్‌మెంట్ జరిగినదా ? ఏవి వివిధ దశలలో ఉన్నాయి. ఏ ఏ పారిశ్రామిక అభివృద్ధి సంస్థలకు ఒక్క రూపాయి కూడా డిజ్ ఇన్‌వెస్టుడు కాలేదని కాదనను మమ్మల్ని సమ్మతమంటారా ?

శ్రీ వి. రాంభూపాలచౌదరి :– బి.ఐ.ఎఫ్.ఆర్.కు రిఫర్ అయిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం రోలు ఏమీ ఉండదు కంటున్యూస్ లాస్ వస్తే ఆటోమెటిక్. That unit will attract. బి.ఐ.ఎఫ్.ఆర్. ఆపరేటింగు ఎజెన్సీ స్టేటు గవర్నమెంటు ఒక పార్టీ ఇన్‌స్టూషన్ ఒక పార్టీ వర్కర్సు ఒక పార్టీ క్రింద ప్రపోజల్సు వాళ్లు ఇస్తారు. బి.ఐ.ఎఫ్.ఆర్. విల్ ఆస్కు గవర్నమెంటు కూడా శాక్రిఫైస్.

Sri P. Nageswara Rao :- I konw the policy, but what are the proposals pending before B.I.F.R. ? Whether any disinvestment had taken place ?

శ్రీ వి. రాంభూపాలచౌదరి :– అధ్యక్షా, బి.ఐ.ఎఫ్.ఆర్. క్రింద గవర్నమెంటుకు సంబంధించి ఆల్విన్, సింగరేణికాలరీస్, ఎ.పి.స్టీల్ ఉంది. ఈ విధంగా ఈవెన్ ప్రైవేటు ఇండస్ట్రీస్‌లో రాయలసీమ పేపర్ మిల్లు ఉంది. కాని గౌరవసభ్యుడు అడిగిన ఒక్కపైసా అయినా డిజ్ ఇన్వెస్టు చేశారాఅని, చాలా ఎమౌంటు డిజ్ ఇన్‌వెస్టు అయినది. ఒక్క ఎ.పి.ఐ.డి.సి. సబ్సిడీస్ ద్వారా నేను చెప్పగల్గుతున్నాను. 1993–94లో 2.65 కోట్లు మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో డిజ్ ఇన్‌వెస్టు క్రింద 25.30 కోట్లు ఇదివరకే రిలీజ్ చేయడం జరిగింది.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, వివరాలు కావాలంటే

శ్రీ వి. రాంభూపాలచౌదరి :- అధ్యక్షా, I will pass on the information. 25.30 కోట్ల రూపాయలు A.P.I.D.C. alone disinvestment.. జరిగింది. రికవరీ చేయడం కూడా జరిగింది.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, డిజ్ ఇన్‌వెస్టు ఎక్కడెక్కడ జరిగిందో సమాచారం టేబుల్ మీద పెట్టించండి.

Sri V. Rambhupal Chowdary :- I will definitely place it on the Table.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ బి.ఐ.ఎఫ్.ఆర్. దగ్గర ఎ.పి. స్టీలు కూడా పెట్టాము అన్నారు. ఒక్క వ్యక్తి ముందుకు వస్తే కొనుగోలు చేయడానికి ఎ.పి.ఐ.డి.సి. వారు అనుభవం లేదని చెప్పి మీరు బి.ఐ.ఎఫ్.ఆర్.కు దాఖలు చేస్తే తాను కొన్ని రాయితీలు అడిగితే 15 కోట్ల రూపాయలు వరకు రాయితీ ఇవ్వడానికి అంగీకరించి చివరకు 18 కోట్ల రూపాయలు వరకు అంగీకరించి. 30 కోట్ల రూపాయలు రాయితీ ఇస్తే కాని నేను ఇండస్ట్రీ టేకప్ చేయండీ అంటే తమరుదానికి ఏమీ కాకుండా ఉండడం మూలాన ఇవాళ కార్మికులు ఎవర్నైతే ఉన్నారో ఏ ఏ రాయితీలు ఇస్తూ బి.ఐ.ఎఫ్.ఆర్. ముందుకు వెళ్ళారో ఆ రాయితీలకు ఎ.పి.స్టీల్ కార్మికులు అడిగితే దానికి ప్రభుత్వం అంగీకరించకుండా మీరు ముందుకు వోక వెనుకకు వెళ్ళకుండా తటస్థంగా పెట్టిన మాట వాస్తవమా ? 4 నెలలు బట్టి ఎ.పి. స్టీల్సులో జీతాలు ఇవ్వడంలేదు.

శ్రీ వి. రాంభూపాలచౌదరి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయంలో కొంత క్లారిటీలేదు. ఏమైనా A.P. Steels also attracts. అయినప్పటికి దానిని వేల్సైనంతవరకు రివైవ్ చేయాలనే ఉద్దేశ్యంతో కొత్త ప్రమోటర్సు కోసం ప్రయత్నం చేసి ఇద్దరు ప్రమోటర్సును ఐడెంటిఫైచేసి ఒక ప్రమోటరు బాలాజీ స్టీలు Negotiations. అంతా స్పెన్ అయినా తరువాత ఆల్ మోస్టు ఒప్పుకుని ఇప్పుడు గాన్ బ్యాక్. ఇప్పుడు ఉన్నటువంటి స్టీల్ ఇండస్ట్రీ రిసిషన్ పిరియడ్ ఉంది. బి.ఐ.ఎఫ్.ఆర్.కు వెళ్ళిన తరువాత చాలా టైము పడుతుంది. రివైవ్‌చేసేదానికి టైము కన్‌జంప్షన్ యూన్నిట్ ఆల్‌సో సిక్కు అవుతుంది. అంతేకాకుండా ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసిన తరువాత ముందుకు వచ్చినటువంటి బాలాజీ స్టీలు ఎగెన్ గాన్ బ్యాక్. వాళ్ళకు ఇచ్చిన కన్‌సిషన్సు Over Steel Authority of India sale price 15%..... ఇస్తున్నప్పటికి కొన్ని నెలలు దాదాపు 18 నెలలు కంటిన్యుస్‌గా ఇంకా ఎక్కువ డిమాండ్సు కోరగా ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లలో ఎక్కువ డిమాండ్సుకు ప్రభుత్వం అంగీకరించలేదు. ప్రమోటరు అంతా ఇష్టము వచ్చినట్లు అడిగితే ప్రభుత్వం అంగీకరించని మాటా వాస్తవమే.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, బాలాజీ స్టీల్సుకు మీరు ఏవైతే కన్‌సిషన్స్ ఇస్తామన్నారో ఆ కన్‌సిషన్సు మీద టేక్ ఓవర్ చేసుకొని నడుపుకొంటామని చెప్పి ఎ.పి.స్టీల్సు వర్కర్సు ముందుకు వచ్చిన మాట వాస్తవమా. దీనిని ప్రభుత్వం అంగీకరించని మాట కూడా వాస్తవమా ? ఎవరైనా ముందుకు వచ్చినా మీరు నిర్ణయించిన కన్‌సిషన్స్ మేరకు వర్కర్సు ముందుకు వస్తే ప్రభుత్వం వారు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా ?

శ్రీ కె. రాంభూపాల్‌చౌదరి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినా బి.ఐ.ఎఫ్.ఆర్. ప్రభుత్వం బాలాజీ స్టీల్సు అయినా ఇంకెవరైనా ఈ ఎగ్రిమెంటు బి.ఐ.ఎఫ్.ఆర్. we have to refer to that B.I.F.R.

శ్రీ ఎ. నరేంద్ర :-అధ్యక్షా, ఎ.పి.స్కూటర్సుకు నష్టాలు వచ్చిందని మూత వేశారు, కొన్ని నెలలుగా ఇక్కడ కార్మికులకు జీతాలు అనేటటువంటివిలేవు. ప్రభుత్వం పెట్టుబడి పెట్టింది. ప్రభుత్వం ఆపెట్టుబడిని తీసుకొందా ? కార్మికుల సంగతి ఏమి చేస్తున్నారు. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ మూతపడి అనేక సంవత్సరాలు అయినది. కార్మికులతో ఒప్పందం చేసుకొన్నారు. కార్మికులను వేరే చోట్లా అబ్జార్బు చేస్తామని దాదాపు 4, 5 సంవత్సరాలుగా అబ్జార్బు చాలా తక్కువ జరిగింది. అనేక మంది ఇంకా అబ్జార్బు కాకుండా బయట ఉండిపోయినారు. ఏమి చేస్తున్నారు ?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:-అధ్యక్షా, ఎ.పి. స్కూటర్సుకు సంబంధించి బి.ఐ. ఎఫ్.ఆర్. తరువాత అపిలెంటు అథారటీ ఎ.ఐ.ఆర్. కూడా యూనిట్‌ను క్లోజరు చేయమని రికమెండు చేశారు. ఈ యూనిట్ క్లోజరుకు రికమెండు అయిన తరువాత బి.ఐ.ఎఫ్.ఆర్. హైకోర్టులో లిక్విడేటరు త్వరలో ఈ నెలలో అపాయింటుమెంటు కానున్నది. జీతాలకు సంబంధించి గత 7సంవత్సరాలుగా జీతాలు చెల్లించడం జరిగింది. 2, 3 నెలల జీతాలు ఇవ్వాలని మొన్న కాబినెట్టులో నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాబట్టి ఎంప్లాయస్‌కు జీతాలు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర .- అధ్యక్షా, ప్రభుత్వం పెట్టుబడిని ఎ.పి. స్కూటర్సు నుంచి తీసివేసుకొన్నారా ? అది ఎంత పెట్టుబడి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :- లిక్విడేటరును అప్పాయింటు చేసిన తరువాత ఎవరికి 9.4 ఎంత ఇవ్వాలో ప్రియారిటీవైజ్ ఇస్తూ వస్తారు. ఉ.

(Interruptions)

Mr. Speaker :- There cannot be half an hour discussion.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వర రావు :– అధ్యక్షా, మీరు మా రెస్క్యూకు రావాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :– అధ్యక్షా, దీనిమీద ఒక గంట డిస్కషన్ ఎలా చేయండి.

మిస్టర్ స్పీకర్ :– అది మీరు ముందే అడగవలసిన అవసరం ఉంది. అన్సర్సు అన్నీ వచ్చిన తరువాత అర్థ గంట, గంట డిస్కషను ఏమిటి ?

శ్రీ బి. వెంకటేశ్వర రావు :– అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్ :– అన్ని అన్సర్సు తీసుకొని మీరు అర్థ గంట డిస్కషను అనకూడదు. మీరు అనుకున్న ప్రకారం సమాధానాలన్నీ రావాలని లేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :– అధ్యక్షా, కనస్ట్రక్షను కార్పొరేషను ఇరిగేషను డిపార్టుమెంటు సంబంధించింది. వారు నన్ను అడిగితే నేను ఏమీ చెప్పేది ?

శ్రీ ఎ. నరేంద్ర :– అది ఎవరిని అడగాలి ?

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వర రావు :– అధ్యక్షా, చిన్న సూచన.

మిస్టర్ స్పీకర్ :– నేను 8 సప్లిమెంటరీస్‌కు అవకాశం ఇచ్చాను. ఈ క్వశ్చన్‌కు 15 నిముషములు తీసుకున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :– అధ్యక్షా, ఈ సమస్య చాలా తీవ్రమైనటువంటిది. రాష్ట్రంలో పారిశ్రామిక అశాంతి ఏర్పడి లక్షలాది కార్మికులు బజారున పడ్డారు. అన్నం అని అడిగితే కాల్పులు, లాఠీఛార్జీలు అవుతున్నాయి. నా విజ్ఞప్తి ఏమిటంటే – గౌరవ సభ్యులు అడిగినట్లు దీనికి గంట సేపు డిస్కషనుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.. మీరు ఏ ఏ ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడులు ఉపసంహరించుకో బోతున్నారు. రాయలసీమ పేపరు మిల్లు గురించి మంత్రిగారు చెప్పారు. రాయలసీమ పేపరు మిల్లు 6 సంవత్సరాలు అయింది. 50 మంది కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. మొన్న చాలా పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది. నెల్లిమర్ల జూట్ మిల్లు విషయం సరేసరి. ఈ ప్రభుత్వం ఎ.ఎఫ్.ఆర్. వారు ఇచ్చిన డైరెక్షనును కూడా పాటించడం లేదు. జీతాలు ఇవ్వనటువంటి అధ్వాన్న స్థితులు ఉన్నాయి. ఏ ఏ ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడులు

ఉపసంహరించుకోబోతున్నారో వివరాలు ఇన్నారా ? వీటి గురించి ఏమి చేయబోతున్నారో చెబుతారా ?

మిస్టర్ స్పీకర్:–ఇండస్ట్రీస్ డిమాండు ఉంది. ఆడిమాండ్ డిస్కషను వచ్చినప్పుడు మాట్లాడవచ్చు. మీరే సమాధానం అడుగుతారు. అర్థ గంట డిస్కషను అంటాయి

శ్రీ బి. వెంకటేశ్వర రావు :– రోజు కాల్పులు, లాఠీఛార్జీలు, బజార్లలో ప్రదర్శనలు చూస్తున్నారు. ఆకలిచావులు ఇవన్నీ ఉన్నాయి, మీరు చూస్తున్నారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :– అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ వెంకటేశ్వర రావు గారు స్వీపింగు రిమార్కుస్ చెసారు. ప్రయివేటు ఇండస్ట్రీస్‌లోని వారికి జీతాలు ప్రభుత్వం ఎందుకు ఇస్తుంది ?

మిస్టర్ స్పీకర్ :– మీరు దానికి అన్సరు ఇచ్చే అవసరం లేదు. వారు అడిగింది అర్ధ గంట, గంట డిస్కషనుకు. దానికి మీరు ఒప్పుకుంటే లాస్టుకు ఎప్పుడు వస్తే అప్పుడు తీసుకోవాలి అది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :– డిస్కషనుకు నాకేమీ అభ్యంతరము లేదు.

శ్రీ పి. నాగేశ్వర రావు :– చాలా మంచిదండి.

**ఎ.పి. భూసంస్కరణల (భూకమతముల గరిష్ఠ పరిమితి) చట్టంలోని 18వ సెక్షను క్రింద భూ పర్యేకరణల మార్పును సరిచూచుట**

17–

*7462–(వి)– సర్వశ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట), డి. చిన్నమల్లయ్య, సి. విఠల్ రెడ్డి (నర్సపూర్), వి. రామయ్య (నిడుమోలు), ఎన్. యతిరాజారావు (చెన్నూరు) ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) 1973, ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (వ్యవసాయ కమతాలపై గరిష్ఠ పరిమితి) చట్టంలోని 18వ సెక్షను ప్రకారం భూముల పర్యేకరణలో మార్పును సరిచూడవలసిందిగా 1992, ఫిబ్రవరిలో కలెక్టర్లకు ఆదేశాలను జారీచేసిన తర్వాతకూడా, సరిచూడవలసిన గడువుమీరి 19 సంవత్సరాలు గడిచినాకూడా ఆ విషయంలో ఎటువంటి పురోగతి లేదను విషయం వాస్తవమేనా;

(అ) 1973వ సంవత్సరపు సదరు చట్టం కోని 18వ సెక్షను క్రింద అవశ్యకమైన అట్టి సరిహద్దుల పనిని ఒక ప్రత్యేక ఉద్యమంగా 3 నెలలలోగా పూర్తి చేసినదా,

(ఇ) ఆ చట్టంలోని లోపాలనన్నింటినీ సరి దిద్దుతూ ప్రభుత్వం ఆ చట్టానికి సవరణలను తెస్తారా ?

ముఖ్యమంత్రిగారి తరఫున రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ కె. రామిరెడ్డి) :—

(అ) (ఆ) కలెక్టర్లు అవసరమైన తనిఖీ పనిని చేపట్టారు. ఈ తనిఖీ కార్యక్రమాన్ని సత్వరమే పూర్తిచేయడానికి కలెక్టర్లు కృషిచేస్తున్నారు.

(ఇ) ఈ విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, ఈ ప్రశ్నను పోస్టుపోన్ చేయండి.

శ్రీ డి. చిన్నమల్లయ్య :— అధ్యక్షా, ఇది భూసంస్కరణలకు సంబంధించిన ప్రశ్న కనుక పోస్టుపోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :— నేను ఇది పోస్టుపోన్ చేయడం లేదు. మొదటి ప్రశ్నలకు టైం అంతా పోగొట్టి ఇప్పుడు పోస్టు పోన్ చేయమంటున్నారు.

శ్రీ డి. చిన్నమల్లయ్య :— దీని మీద మాకు సమాచారం కావలి. ఎన్ని ఎకరాలు పంచారనే వివరాలు కావాలి. ఇది ప్రభుత్వానికి కూడా చాలా ప్రాముఖ్యమైనది.

(ఇంటరప్షన్సు)

మిస్టర్ స్పీకర్ :— కూర్చోండి, ఎవరో ఒకరు మాట్లాడాలి. చూసేవారిని ఇది అసెంబ్లీ అని ఫీల్ కానీయండి. అందరూ లేచి సమాధానం అడిగితే మంత్రిగారు ఏమి సమాధానం చెబుతారు ?

శ్రీ కె. రామిరెడ్డి :— అధ్యక్షా, వారి ప్రశ్నలో క్లియర్‌గా ఉంది. అన్ని విధాలా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. వారు చెప్పిన తరువాత ఇప్పటికి ఎన్నో కేసులు పడెంటిఫై చేయడం జరిగింది అన్ని విధాలా కలెక్టర్లుకు ఆదేశాలు ఇచ్చి రేపు కలెక్టర్సు కాన్ఫరెన్సులో ఇది తొందరగా పూర్తి చేయాలని చెబుతాము.

(ఇంటరప్షన్సు)

మిస్టర్ స్పీకర్ :- నేను దీనిని పోస్ట్‌పోన్ చేయను అని చెప్పాను

శ్రీ పి. నాగేశ్వర రావు .- అధ్యక్షా, ఒక సబ్‌మిషను మినిస్టరు గారు, చాలా ప్రయత్నం చేస్తున్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్సులో కూడా చెబుతామని అన్నారు. అమెండుమెంట్సు ఏమైనా ఉన్నాయా అంటే ఆలోచిస్తామని అన్నారు మీకు కూడా తెలుసు. చాలా సందర్భాలలో ఈ హౌసులో డిస్కస్ చేసాము. దీని యొక్క ప్రాధాన్యత దృష్ట్యా గవర్నమెంటు ఎక్కువ సమాచారం ఇస్తే బాగుంటుంది. నేను గౌరవనీయ మినిస్టరుగారిని మీద్వారా రిక్వెస్టు చేస్తున్నాను. ఇది పోస్టుపోన్ చేస్తే బాగుంటుంది I am requesting through you the Hon'ble Minister to postpone the question so that more light could be thrown on the answer.

శ్రీ కె. రామిరెడ్డి :- అధ్యక్షా, పోస్టుపోన్ చేసే అవసరం లేదు. ఎందుకంటే వారు చెప్పినట్లు అమెండుమెంట్సు ఏవైతే గవర్నరు నుండి తిరిగి రీకన్సిడరేషను కోసం పంపించారో అవి కూడా ఎగ్జామినేషన్ చేయడం జరిగింది. చాలా లిటిగేషను, న్యాయ అనుమానాలు ఉన్నాయి కనుక దీనిని ఎ.జి.కి రిఫర్ చేయడం జరిగింది పోయిన నవంబరులో. ఎ జి ఒపీనియన్ వచ్చిన తరువాత తప్పకుండా మేము ఒక నిర్ణయం తీసుకుంటాము. దీనిలో వెనుకకు జరిగే పరిస్థితి ఏమీ లేదు.

శ్రీ డి. చిన్నమల్లయ్య :- అధ్యక్షా, ఈ క్వశ్చన్ చాలా ముఖ్యమైనది. మీకు తెలియనిది కాదు. మా ప్రభుత్వం మిగులు భూములను పంచుతుందని అనేకమైన వాగ్దానాలు చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. చాలా మంచి రోజులు వచ్చాయని అనుకున్నాము, పంచుతారని అనుకున్నాము. సుప్రీం కోర్టు కూడా ఒక డైరెక్షను ఇచ్చింది. ఇప్పుడు జరిగినటువంటి ఆక్రమణ, దురాక్రమణలన్నింటిని సవరించి, బినామీ బదలాయింపులన్నీ తెల్ల కాగితాలమీద వ్రాసుకున్నవి సవరించి సర్వైన చట్టం తీసుకొని వచ్చి అసెంబ్లీలో పాస్ చేయాలని అన్నాము దానిని కూడా మీరు అంగీకరించడం లేదు. ఈ సెషనులో సవరించి ఆ చట్టం తీసుకొని వస్తాము, భూములు పంపకం చేస్తాము అని హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి :- నేను యిప్పుడే మనవి చేసాను. కలెక్టర్ల కాన్ఫరెన్సులో 9 50
క్లారిఫికేషన్సు తొందరగా చేయాలని చెప్పబోతున్నాము. చాలా వరకు ఐడింటిఫై చేయడం జరిగింది. అవి అన్నీ ప్రాసెస్‌లో ఉన్నాయి. తప్పక చేస్తానని మనవి చేస్తున్నాను.

## NUMBER OF TODDY AND DATE TREES

18-

*9045-Q.-Sri K.V. Narsi Reddy (Gurazala) :- Will the Minister for Excise and Prohibition be pleased to state:

(a) the District-wise number of Toddy and Date Trees in our State and the number out of them fit for extracting Toddy;

(b) whether it is a fact that 30% of the T.F.T. Licencees are not at all accustomed to climb the trees and inculde boys aged below 10 years; and

Hon'ble Minister for Excise and Prohibition (Sri Gadda Venkata Reddy) :-

(a) Statement is placed on the Table of the House. All the trees are fit for extracting toddy.

(b) No. Sir,

(c) Does not arise.

### STATEMENT SHOWING THE DISTRICT-WISE PROVISION OF TREES FOR THE YEAR 1992-93.

| Sl. No. | Name of the District. | 1992-93 | |
|---|---|---|---|
| | | Toddy. | Date. |
| (1) | (2) | (3) | (4) |
| 1. | Hyderabad | 1009 | 724/12 |
| 2. | Rangareddy | 313192 | 100271 |
| 3. | Medak | 672887 | 30760 |
| 4. | Nizamabad | 552902 | 36257 |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 5. | Warangal | 104181 | 290393 |
| 6. | Khammam | 44755 | 89361 |
| 7. | Karimnagar | 866304 | 252060 |
| 8. | Adilabad | 141260 | 35227 |
| 9. | Mahabubnagar | 681682 | 40590 |
| 10. | Nalgonda | 105367 | 475853/4k |
| 11. | Kurnool | 84552 | - |
| 12. | Cuddapah | 15801 | - |
| 13. | Chittoor | 109177 | - |
| 14. | Ananthapur | 123613 | - |
| 15. | Nellore | 100634 | - |
| 16. | Guntur | 89833 | - |
| 17. | Prakasam | 27852 | - |
| 18. | East Godavari | 205571 | - |
| 19. | West Godavari | 260023 | - |
| 20. | Krishna | 161792 | - |
| 21. | Srikakulam | 43085 | - |
| 22. | Vizianagaram | 46496 | - |
| 23. | Visakhapatnam | 78024 | - |
| | | 48,32,982 | 13,51,505/5k |

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- ఆరు లక్షల చెట్లు ఉన్నాయి. మెదక్‌లో, మంత్రిగారు యిచ్చిన సమాచారం తప్పు సమాచారం.

శ్రీ కె.వి. నర్సిరెడ్డి :- టి.యఫ్.టి. లైసెన్సులు పొందిన వారు ఉన్నారు. లైసెన్సులు యిచ్చిన మాట వాస్తవం. మంత్రిగారు కాదంటున్నారు. లైసెన్సులు యిచ్చిన అధికారుల మీద తగు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. 10 సంవత్సరములు బాలురు కూడా ఉన్నారు.

శ్రీ జి. వెంకటరెడ్డి :- మాకు ఉన్న సమాచారం ప్రకారం మీకు వివరణ సభాసమక్షమందుచాను. 10 సంవత్సరములు లోపు బాలురు లేరని చెప్పాను.

సభ్యులు దగ్గర స్పెసిఫిక్‌గా అటువంటి సమాచారం ఏదైనా ఉంటే నా దృష్టికి తీసుకొని వస్తే ప్రభుత్వము తప్పక చర్యలు తీసుకుంటుందని, వెనుకాడదని మనవి చేస్తున్నాను.

## ప్రకటన:
## శాసనసభ్యుడు శ్రీ ఎన్.వి. కృష్ణయ్యగారి అరెస్టు గురించి.

Mr. Speaker :- I am to announce to the House that Sri N.V. Krishnaiah was arrested on 15-2-1994 and how he is in the Central Prison, Warangal - under crime No. 23/94 of P.S. Kamalapur.

## సభాకార్యక్రమము

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. రాష్ట్రము అంతటా లా అండ్ ఆర్డరు పరిస్థితులు దిన దినానికి ఎట్లాగు క్షీణిస్తున్నాయో సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. తాడిపత్రి నడివీధిలో ఒక అమ్మాయిని మానభంగము చేశారు. యాడిక్ మండలానికి చెందిన అచ్చన్న అనే అతను తాడిపత్రిలో టైలర్స్ కాలనీలో నివశిస్తూ, ఫైర్ డిపార్టుమెంటులో పని చేస్తున్నాడు. అతని కుమార్తె విజయకుమారి 3వ తేదీన 11 గంటలకు బజారుకు పోయి తిరిగి వస్తూ ఉంటే ముగ్గురు దుండగులు ఎత్తుకుని పోయి రూములో పెట్టి మానభంగము చేస్తే ఆ అమ్మాయి పెట్రోలు పోసుకుని నిప్పు అంటించుకుని మరణించింది. ఈ రోజున తాడిపత్రిలో ఏమాత్రము లా అండ్ ఆర్డరు లేదు. యింత ఘోరము జరిగితే కేసు పెట్టాలని పోలీసు స్టేషనుకు పోతే అక్కడ కేసు రిజిష్టరు చేసుకోలేదు. ప్రజాస్వామ్యము ఏవిదంగా ఉందో ఆలోచించాలని కోరుతున్నాను. ఆ దుండగులు - కాంగ్రెసు పార్టీకి సంబంధించిన వ్యక్తులు - ఆ అమ్మాయిని మానభంగము చేయడం జరిగింది. కంప్లయింటు చేయాడానికి పోతే భయపెట్టడం జరిగింది. యిది మొదటి సారి కాదు. నేను ఎన్నో సార్లు ఈ సభలో రైజ్ చేశాను. ఇల్లీగల్‌గా వెపన్స్ తాడిపత్రిలో కొన్ని వేలు ఉన్నాయిని నేను యిదివరలో ఎన్నో సార్లు చెప్పాను. దీన్నోన ప్రభుత్వము ఏమాత్రము యాక్షను తీసుకోలేదు. యిదివరలో మంత్రి - ప్రస్తుత మాజీ మంత్రి వారి సోదరులు ఈ అరాచకలు చేయడం జరుగుతూ ఉందని చెప్పడం జరిగింది. దీని మీద యాక్షను తీసుకోండి. శాసనసభ్యులు శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి గారి సోదరుడు శ్రీ జె.సి. ప్రభాకర రెడ్డి యిదివరలో డి.యస్.పి.ని కొట్టడం జరిగింది. కేసు పోలీసు స్టేషనులో బుక్ చేయడం జరిగింది. ప్రభుత్వము దీని మీద యింతవరకు ఏమి యాక్షను తీసుకోలేదని మనవి చేస్తున్నాను. తాడిపత్రిలో డబుల్ మర్డర్స్ జరిగినవి. యఫ్.ఐ.ఆర్. ని కేసు చేసుకుని శ్రీ జె.సి. ప్రభాకర రెడ్డిని అరెస్టు చేసారు. వెంటనే యిక్కడ నుంచి ముఖ్యమంత్రిగారి పేషి నుంచి టెలిఫోను చేయడం - వెంటనే శ్రీ జె.సి. ప్రభాకర రెడ్డిని రిలీజ్ చేయడం జరిగింది. ఏ పరిస్థితులలో ఈ విధంగా

జరిగింది అనే విషయం ఆలోచించాలన్కి కోరుతున్నాను. తాడిపత్రిలో లా అండ్ ఆర్డరు లేదు. అమ్మాయిలను మానభంగాలు చేసినా దిక్కులేని పరిస్థితులున్నాయి. ఈ ప్రభుత్వం ఏమీ చేస్తున్నది.

(షేమ్, షేమ్.....)

మిస్టర్ స్పీకర్:- మెన్షను చేయవలసింది విషయాన్ని. అంతేగాని షేమ్‌లు కాదు... షేమ్ లేదు......

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- గూండాలను ప్రభుత్వము ఉపయోగించుకుంటున్నది. వారిని ఉపసంహరించుకోండి. ఈ గూండాలు వలన అమ్మాయిలకు, అమాయకులకు రక్షణ లేకుండా పోతున్నది. 4వ తేదీన కేసు జరిగితే యింతవరకు కేసు బుక్ చేసిన జాడ లేదు.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ప్రస్తావించవలసి ఉన్నటువంటి అంశాన్ని ఒక తీరుగా మెన్షను చేయండి. షేమ్‌లు లేవు. క్వశ్చను అవరు అయిన తరువాత మనం జీరో అవర్ తీసుకుంటాము. ఉన్నటువంటి అంశాన్ని ఏదో రెండు నిముషాలు టైము తీసుకుని మాట్లాడాలి. అంతేగాని యింత పెద్ద యెత్తున చెప్పడం ఏమీ బాగాలేదు..''సహకరిస్తా మంటారు... యిదేమిటండి....

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- మేము ఎప్పుడూ సహకరిస్తాము. పట్టపగలు యింత దారుణం జరిగిన విషయాన్ని వారు మెన్షను చేశారు. దానిమీద మంత్రిగారిని ఆన్సరు చేయ మనండి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో లేవనెత్తిన అంశానికి యిక్కడే యిప్పుడే - ఆన్సరు ఉండదు. అది ప్రొసీజరు కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అమ్మాయిలు బల్కైపోతున్నారు. డబుల్ మర్డరు జరిగితే యాక్షను తీసుకోవడం లేదు. ఈ గవర్నమెంటు వారిని షెల్టర్ చేస్తున్నది. ఏంటి సోషల్ ఎలిమెంట్స్‌కు ప్రభుత్వమే ఊతమిస్తున్నది. ఆయనను అరెస్టు చేస్తే ముఖ్యమంత్రిగారి పేషీనుంచి టెలిఫోను చేస్తే ఆయనను రిలీజ్ చేయడం జరిగింది. దీని వెనుక ఉన్న వారిమీద యాక్షను తీసుకోవాలి. అరాచకాలు విషయంలో జుడీషియల్ ఎంక్వైరీ వేయించండి. గౌరవ శాసనసభ్యులు - వారి అందరిలో జరుగుతూ ఉన్నాయి. ఆ వాస్తవాలను బయటకు తీయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- సభ్యులు ప్రస్తావించినటువంటి విషయం క్షమించరానటువంటి విషయం. సభ్యులు మీ దృష్టికి జరిగినటువంటి సంఘటన జీరో అవర్‌లో తీసుకుని రావడం జరిగింది. బాగానే ఉంది. కాని యిందులో ముఖ్యమంత్రిగారిని తీసుకుని వచ్చి, వారి పేషీ నుంచి టెలిఫోను చేశారని - విడుదలచేశారని - ఆ విధంగా తీసుకుని రావడం ఏమాత్రం సబబు కాదు. దీనిమీద మాట్లాడదలచుకుంటే ముఖ్యమంత్రిగారి విషయంలో - మీకు ఉన్న రూల్సు ప్రకారం నోటీసు యివ్వండి. జీరో అవర్‌లో తమరు అనుమతి యిస్తే వారికి ఆ అంశాన్ని ప్రస్తావించారు. మాకు ఏమీ అభ్యంతరం లేదు. చర్యలు తీసుకోమన్నారు.

బాగుంది మాకేమీ అభ్యంతరం లేదు నోట్ చేసుకుని మంత్రిగారికి చెబుతాము అదే సందర్భంలో వేరే వారిమీద ఆరోపణలు చేయడం ఎంతవరకు మంచిది – ముఖ్యమంత్రిగారి మీద టెలిఫోను చేశారు అనే మాటలను తమరు దయచేసి అనుమతించవద్దు. లేదంటేవారు అంతటవారే ఉపసంహరించుకుంటే యింకా మంచిది తగునైన నిబంధనల ప్రకారం నోటీసు యిమ్మమనండి. ' గవర్నమెంటు సమాధానం చెబుతుంది

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా,

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఈ పద్ధతి మంచిది కాదు. ఒకటే ఛాన్స్. నాగేశ్వరరావుగారు ఈ పద్ధతిని మాత్రము పొరపాటు చేస్తున్నాము. మీరు జీరో అవర్ వాడు గాని, నోట్ చేసుకోమని, అనవసరమైన మాటలను మనము లేవదీసుకొనేందుకు ఇంకో తీరులో రావాలి. మీకు అది ఉంది

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం).– ఏది అవసరమో, ఏది అనవసరమో ఇండివిడ్యుయల్ పార్టీలకు వదిలివేయండి రోశయ్యగారు చెప్పినట్లుగా అభ్యంతరకరమైనటు వంటివి ఏమైనా ఉంటే తప్పకుండా తీసివేయాలి. ఒకవేళ ఆరోపణలు చేస్తే క్షమించమని అడుగుతాము కాని మా హక్కుని హరించే అధికారం వారికి లేదు

మిస్టర్ స్పీకర్:– బాధ్యత నిజమైన హక్కు

శ్రీ పి నాగేశ్వరరావు:– బాధ్యతాయుతమైన హక్కును ఉపయోగించుకోవాలి

మిస్టర్ స్పీకర్:– మీరు జీరో అవర్ లేపి నాకు ఇది కావాలి అంటే ..

శ్రీ పి నాగేశ్వరరావు – మేము కాదండి వారి పార్టీలో పరస్పరం అనుకుంటున్నారు రాయలసీమలో లైసెన్సులు లేని తుపాకులు ఉన్నాయని Everybody knows it.

మిస్టర్ స్పీకర్.– జీరో అవర్‌ని ప్రక్క త్రోవ ఎందుకు పట్టించాలి మనం?

శ్రీ పి. నాగేశ్వరరావు:– వ్యక్తుల పేర్లు చెప్పడం, రోశయ్యగారు అన్నట్లు నాకు ఇష్టం లేదు అనేక సందర్భాలలో మేము మాట్లాడుకొనేటప్పుడు కూడా వింటున్నాము. చంపి అవయవాలు కూడా తీసుకుపోతున్నారు. చేయినరికి చేయి తీసుకుపోయాడు తాడిపత్రిలో. రెండు డబుల్ మర్డర్స్ జరిగాయి సేమ్ తాడిపత్రిలో అందుకని వారు చెప్పేది ఏదో చెప్పనివ్వండి

మిస్టర్ స్పీకర్.– జీరో అవర్‌లో 1, 2 – లీడర్స్ అంతా మళ్ళా There is no rule.

శ్రీ పి. నాగేశ్వరరావు:– వారు చెప్పిన తరువాత నన్ను అడగమంటారా? మీరు ఏమి ఆదేశిస్తారు?

మిస్టర్ స్పీకర్:- ఆదేశం ఒక్కటే - జీరో అవర్ అంటే మనము చెప్పిన ప్రకారం నోట్ చేసుకోవాలి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఆయన ఏదో చెప్పబోతున్నారు.

Mr. Speaker:- I am not allowing him also. ఆరోపణలు వేయదలుచుకుంటే ఇంకో రూపములో రావాలి. ఇంకో రూపంలో నోటీసుకు తేవాలి. ఇంకో రూపములో తేవడానికి పద్ధతులు లేవా? జీరో అవర్‌లో నెక్స్ట్ మీరు.......

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారు చెపుతాము అన్నారు, చెప్పిన తరువాత అడుగుతాను.

హోంశాఖామంత్రి (శ్రీ ఎ. ధర్మారావు):- జీరో అవర్ స్కోప్. ఆబ్జెక్టివ్ తమకు తెలియనిది కాదు. సభ్యులకు కూడా తెలుసు. మోస్ట్ ఇంపార్టెంట్. అర్జెంట్ పబ్లిక్ ఇంపార్టెన్స్ ఉన్నటువంటి విషయం. నోటీసు ఇవ్వడానికి కూడా వ్యవధిలేని విషయాన్ని మాత్రం, లేటెస్ట్ మోస్ట్ ఇంపార్టెంట్ పబ్లిక్ ఇష్యూని మాత్రం మెన్షన్ చేయాలి. అది కూడా ఒక ఇష్యూ మాత్రమే. With due respects to Shri N. Chandrababu Naidu and Shri P. Nageswara Rao - a single incident has to be raised and has to be mentioned. That is all. Only a single incident should be mentioned. వారు మాట్లాడింది అనంతపురం జిల్లాలో, జనరల్‌గా లా అండ్ ఆర్డర్ ఇష్యూ. పర్టిక్యులర్‌గా అనంతపురం జిల్లాలో లా అండ్ ఆర్డర్ విఫలమైందని ప్రెసిడెంట్స్ కోట్ చేస్తూ ఉన్నారు. ఇది లా అండ్ ఆర్డర్ డిస్కషన్ జరిగినప్పుడు చెపితే మేము సమాచారముతో ఉంటాము. దానికి మేము సమాధానం చెపుతాము. ఏ ఎలిగేషన్ పడితే ఆ ఎలిగేషన్ జీరో అవర్‌లో ఫేస్ట్ మరి దానికి ఒక ఇష్యూకు, ఒక ఇష్యూకు....

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము వేయలేదు.

శ్రీ ఎ. ధర్మారావు:- ఒక సింగిల్ ఇష్యూకి - a single incident has to be raised. అనేక ఇన్సిడెంట్స్. ఎంతోకాలం నుంచి జరుగుతున్నాయి. మర్డర్స్ అని తీసుకువచ్చి ఉన్నవి లేనివి, వైల్డ్ లాంగ్వేజ్, వైల్డ్ ఎలిగేషన్స్ చేస్తూ ఉంటే జీరో అవర్ మిస్‌యూజ్ చేసినట్లు అవుతుంది. మా దగ్గర పూర్తి సమాచారం ఉండదు.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ అయినా స్పష్టీకేసి రమ్మంటాను, ఇంక ఏమి చేయను?

(ఇంటరప్షన్స్)

ఇంకో రూపాన రండి. ఎలా చేస్తాను.

శ్రీ ఎ. ధర్మారావు:- మిస్‌యూజ్ చేస్తున్నారు. ప్రాపర్‌గా యుటిలైజ్ చేసుకోడానికి స్ట్రిక్ట్‌గా ఇనస్ట్రక్షన్స్ ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. So far as that incidence is concerned....... చంద్రబాబునాయుడుగారు రెయిజ్ చేసినట్లు మొదటి ఇష్యూ - మహిళను మానభంగం చేయడం అనేది దారుణమైన విషయం. కఠినమైన చర్య ప్రభుత్వం తప్పకుండా తీసుకుంటుంది. ఈ సమాజములో దురదృష్టకరమైన పరిస్థితి చాలా కాలంనుంచి ఉంటోంది. ఇప్పుడు కూడా ఉంది. నిజంగా ఇది

చాలా అవమానకరమైన విషయం. విచారకరమైన విషయం కఠినమైన చర్యలు తీసుకుంటాము. ఈ వేళ ఈ ఒక్క ఇన్సిడెంట్ కొత్తకాదు. ఇటువంటివి జరగకుండా ఉండటానికి ఏక్షన్ తీసుకుంటాము. ఈ జరిగిన దానికి తప్పకుండా చర్యలు తీసుకుంటాము ఇది ఆసరాగా తీసుకొని అనంతపురం జిల్లాలో ఇతర ఇన్సిడెంట్స్, ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తోంది, ముఖ్యమంత్రిగారి నుంచి టెలిఫోన్ వెళ్ళింది అంటే - they are all irrelevant for discussion and kindly expunge them from the records. So far as the incident i.e., the rape of the lady is concerned, it is a very serious one and this Government will take stern action after enquiry. Except that point, the rest may kindly be expunged from the records Sir.

శ్రీ డి. చినమల్లయ్య:- ఇది రెవెన్యూశాఖామాత్యుల దృష్టికి తీసుకురాదలిచాను. ఇప్పుడు సమస్య ఏమిటంటే మనరాష్ట్రములో దాదాపు ఏడెనిమిది జిల్లాలలో కరువు విలయ తాండవం చేస్తోంది. ఈ కరువు విలయతాండవం చేస్తున్నటు వంటి ప్రాంతాలలో ప్రజలకు సహాయం చేయవలసిన అవసరం పోయి, కరీంనగర్ జిల్లాలో నాకు తెలిసినంతమేరకు పాత బకాయిలు అన్నీ, ఎలక్ట్రిసిటీ రెవెన్యూ పాత బకాయిలు, కోపరేటివ్ పాత బకాయిలు అన్నీ కూడా గోళ్ళూడకొట్టి వసూలుచేస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు రైతులు విషం పుచ్చుకొని, ఉరి వేసుకుని కరీంనగర్ జిల్లాలో చచ్చిపోయారు. ఇప్పుడు ముమ్మరంగా వసూళ్ళు సాగుతున్నాయి. వేలాది రైతులు హాహాకారాలు ఈ ఎనిమిది, తొమ్మిది జిల్లాలలో ఉన్నాయి ఈ కరువు జిల్లాలలో ఎలాంటి వసూళ్ళు చేయకుండా నిలుపుదల చేయమని మీ ద్వారా రెవెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పుడు ఈ వసూళ్ళు చేసినందువల్ల వచ్చే ఇబ్బందులు ఉన్నాయి. ఇప్పుడు వారికి సహాయం ఆగిపోయింది వారు మంచినీళ్ళ సహాయం చేయమంటున్నారు. పశువులను కబేళాకు అమ్ముకుంటున్నారు. ఇప్పుడు వసూళ్ళ కార్యక్రమం చేపట్టడం న్యాయం కాదు. వారి పరిస్థితి భీభత్సంగా ఉంది. వెంటనే కరువు ఉన్న ప్రాంతాలలో, కరువు జిల్లాలలో పాత బకాయిల వసూళ్ళు నిలుపుదల చేయమని, ఆ ప్రాంతాలను డ్రౌట్ ప్రాంతాలుగా డిక్లేర్ చేయమని కోరుతున్నాను.

Mr. Speaker:- He has noted.

శ్రీ డి. రాజగోపాల్(ఆచంట):- ఇది సాంఘిక సంక్షేమశాఖ మంత్రి కోనేరు రంగారావుగారిది. ఈనాడు రాష్ట్రములో హాస్టల్ విద్యార్థులు సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో ఉండేటటువంటి వారు 5 లక్షల మంది ఉన్నారు. ఈ 5 లక్షల మంది కూడా ప్రైవేట్ హాస్టల్స్‌లో ఉండి చదువుతున్నారు. వారికి రు.150 చొప్పున ఈనాడు ఇస్తున్నారు. అది హాస్టల్ మెయింటెనెన్స్‌కి. రు. 150 అంటే మూడు పూటల భోజనం పెట్టాలి. వారి నిబంధనల మేరకు....

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో మినిస్టర్స్ వారి సీట్స్‌లో ఉంటే నోట్ చేసుకోవచ్చు. సంబంధించిన విషయాలు కొద్దిగా నోట్ చేసుకునేందుకు అయినా ఉండాలి.

శ్రీ డి. రాజగోపాల్:– రు. 130 అంటే, 3 పూటలు అంటే పూటకు రు. .-50 పైసలు ఇప్పుడు ఉన్న ధరలను బట్టి ఈ సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో ఉండే పిల్లలకు పెట్టడం ఈనాడు దీనితో సాధ్యమా? ఈ రోజున రాష్ట్రం మొత్తంమీద ఈ 5 లక్షల మంది నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ రోజు జగ్‌జీవన్‌రామ్ స్టాట్యూ దగ్గరకు ఒక ఆందోళనతో వచ్చారు. ఈ హాస్టల్స్‌లో ఉండేవారికి అంటువ్యాధులు మొదలైనవి వస్తే వారికి వైద్య సదుపాయాలు లేవు. మా డిమాండ్ ఏమిటంటే ఇప్పుడు ఉన్నటువంటి ఈ రు. 150 ని కనీసం రు.300 లకు పెంచాలి. వారికి హాస్టల్స్‌లో మెడికల్ ఫెసిలిటీస్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఈ రోజు మంత్రిగారికి మెమోరాండము ఇవ్వడానికి వారు వస్తారు. ఈనాడు రాష్ట్రం మొత్తంమీద ఆందోళన చేస్తున్నారు. సాంఘిక సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ మొదటిగా ఉంది దేశం మొత్తంమీద. మంత్రిగారిని కోరేది సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో ఉండేవారికి రు. 150 లను రు. 300 లకు పెంచాలి ఆ విద్యార్థులకు ఖచ్చితముగా మెడికల్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. విద్యార్థులు నిరాహార దీక్ష చేస్తున్నారు. రంగారావుగారు ఉన్నారు అయిదు లక్షల మంది చాలా ఆందోళన చేస్తున్నారు. మంత్రిగారు హాస్టల్ విషయములో వారు కృషి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారు నోట్ చేసుకున్నారు కాబట్టి వారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు:– నోట్ చేసుకొన్నాను. 10·10 ని.

డాక్టర్ టి. రాజేశ్వరరావు(వర్ధన్నపేట):– అధ్యక్షా, శ్రీరాంసాగర్ విషయం అత్యంత విచారించదగ్గ విషయం. ఈ అసెంబ్లీలో అనేకసార్లు అనేకమంది సభ్యులు ఆ ప్రక్క వున్న సభ్యులు ఈ ప్రక్క వున్నప్పుడు, ఈ ప్రక్క వున్న సభ్యులు ఆ ప్రక్క వున్నప్పుడు మనందరం చర్చించుకొన్నాం. దురదృష్టవశాత్తూ ప్రభుత్వంయొక్క చేతకానితనంవల్ల, ఈవేళ మళ్ళీ శ్రీరాంసాగర్ పనులన్నీ కుంటుపడే ప్రమాదం ఏర్పడింది. ఈనాడు పత్రికల ద్వారా కూడా ఆందోళనకరమైన విషయాలు అనేకం మన దృష్టికి వస్తున్నాయి. శ్రీరాంసాగర్ పనులన్నీ నత్తనడక నడుస్తున్నాయని వార్తలు వస్తున్నాయి. మనకు ప్రపంచ బ్యాంక్ ఋణ సహాయం ఉన్నప్పటికీ ఆ పనులు సక్రమంగా అమలుకాక, లక్షలాది ఎకరాలు సాగయ్యే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వంయొక్క నిర్లిప్త, నిర్లక్ష్య వైఖరివల్ల లక్షలాది ఎకరాలు సాగుబడిలోకి వచ్చే అవకాశంలేకుండా పోయింది. గతంలో జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోకూడా అక్కడ పనులు ఎగ్జిక్యూట్ చేయలేదు కాబట్టి టెండర్లను రద్దుచేస్తున్నామని అన్నప్పుడు ప్రతిపక్ష నాయకులం, మేమంతా ఆందోళన వ్యక్తంచేశాం. ఎవరైతే 50 పర్సెంట్, 60 పర్సెంట్ పనులు పూర్తి చేశారో ఆ పనులు కుంటుపడకుండా జరగనివ్వండి. దానివల్ల వరంగల్ జిల్లాలోగాని, కరీంనగర్‌జిల్లాలో గాని సుమారుగా మూడులక్షల ఎకరాలు సాగుబడిలోకి వచ్చే అవకాశం వుంది కాబట్టి టెండర్స్‌ను విచక్షణారహితంగా కేన్సిల్‌చేయకండి అని అంటే అప్పటి ముఖ్యమంత్రిగారు కాంట్రాక్టర్లతో వున్న వ్యక్తిగతమైన కక్షలవల్ల ఆనాడు పనులను కొనసాగించే అవకాశం ఉన్నప్పటికీ వాటన్నింటినీ రద్దుచేశారు. వారు కాంట్రాక్టర్లతో ఒక అండర్‌స్టాండింగ్‌కు రాకపోవడంవల్లో లేక వ్యక్తిగతమైన వైరంవల్లో వాటిని కేన్సిల్ చేస్తే మేమంతా భయాందోళనలు వ్యక్తంచేశాం. ఈవేళ ఆ భయం నిజమయ్యే పరిస్థితి

రావడం జరిగింది. ఆనాడు మేము కాంట్రాక్టర్ల రింగ్ అయ్యే ప్రమాదం వుంది. దాని ఫలితంగా ఎక్సెస్ కోట్‌చేసే అవకాశం వుంది. దానివల్ల ఎక్కువ డబ్బు వృధా అయ్యే ప్రమాదం వుందని మేము అంటే దానిని పట్టించుకోలేదు. అధికారులుగానీ, ప్రభుత్వంలో వున్న మంత్రులుగానీ దానిగురించి పట్టించుకోక పోవడంవల్ల ఈవేళ టెండర్స్ రీకాల్ చేసే పరిస్థితి వచ్చింది....

ఒక గౌరవసభ్యుడు:- ఇది జీరో అవర్...

డాక్టర్ టి రాజేశ్వరరావు:- ఇది జీరో అవరే. నేను రాజకీయపరమైన వ్యక్తిగత మైన విషయాలగురించి మాట్లాడడం లేదు తీవ్రమైన విషయాన్ని గురించి మాట్లాడు తున్నాను. వరంగల్ మరియు కరీంనగర్ జిల్లాలకు సంబంధించిన అత్యంత తీవ్రమైన విషయాన్ని గురించి మీ దృష్టికి తెస్తున్నాను. మేము ఆ రోజున వ్యక్తంచేసిన భయాం దోళనలు ఈ రోజు నిజమయ్యాయి. మొత్తం టెండర్స్‌ను కేన్సిల్‌చేసి తిరిగి పిలిచినందువల్ల ఎస్టిమేట్ కాస్ట్ సుమారు 100 శాతం ఎక్కువ కావడం, దానిమీద 106 పర్సెంట్ ఎక్కువ కోట్ చేసినందువల్ల సుమారు కేవలం 70, 80 కోట్ల రూపాయలతో పూర్తి అయ్యే పనులకు 350 కోట్ల రూపాయలు ఖర్చయ్యే పరిస్థితి. కాంట్రాక్టర్లు రింగ్ అయ్యారని అంటున్నారు. కాంట్రాక్టర్లు రింగ్ అవుతే ప్రభుత్వం ఏంచేస్తోంది? శ్రీరాంసాగర్ రైట్ బేంక్ కెనాల్‌లోగాని, కందలేరు రిజర్వాయర్‌లోగాని, ఇతర అనేక ప్రాజెక్టులలో ఇదేవిధంగా రింగ్ అవుతోంటే ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేకపోయింది? ప్రభుత్వంయొక్క చేతకానితనంవల్ల ఈ రోజు వరంగల్, కరీంనగర్ జిల్లాలలోని రైతాంగం నష్టపోయింది. ఈవేళ వరంగల్ జిల్లాలలో సుమారు మూడున్నర లక్షల ఎకరాలు సాగుబడి అయ్యే అవకాశం ఉంటే 30 ఏళ్ళుగా మేము చూస్తుంటే ఈనాటికి సాగుబడి అవుతున్నది కేవలం 15 వేల ఎకరాలు మాత్రమే. అలాంటప్పుడు అధికారులకుగాని, ఈ ప్రభుత్వంలో ఉన్న నాయకులకుగాని, మంత్రులకు గానీ బాధ్యతలేదా?.....

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

శ్రీ కె. లక్ష్మణనారాయణ:- అధ్యక్షా, తరువాత బడ్జెట్‌మీద డిస్కషన్ ఉంది. కాబట్టి అప్పుడు ఈ విషయాలు మాట్లాడవచ్చు....

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- టెండర్స్ అన్నీ కేన్సిల్ అయిపోయాక బడ్జెట్‌మీద డిస్కషన్ అయ్యాక చెపుతారా? ....

శ్రీ కె. లక్ష్మణనారాయణ:- ఇరిగేషన్ మీద డిస్కషన్ ఉన్నప్పుడు మాట్లాడండి. తప్పు లేదు...ఇది సీరియస్ ఇష్యూనే. ఇరిగేషన్ పద్దులపై చర్చ జరిగినప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకురండి. కాని దానిపై జీరో అవర్‌లో మాట్లాడడం, దానిని మీరు అనుమతిస్తే ఎట్లా అధ్యక్షా?.....

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- ఇరిగేషన్ పద్దులపై చర్చ జరిగేదాకా ప్రభుత్వం ఈ టెండర్స్‌పై ఏమీ నిర్ణయం తీసుకోదని మీరు హామీ ఇస్తారా? కమాన్, కం ఫార్వర్డ్. గతంలో ముఖ్యమంత్రిగారి తరఫున కుడిపూడి ప్రభాకరరావుగారు మాట్లాడుతూ నిలిచి పోయిన పనులన్నింటినీ తప్పకుండా ఒక సంవత్సరంలోగా మేము పూర్తిచేస్తామని హామీ

ఇచ్చారు· వరంగల్ జిల్లాలో లక్ష 50 వేల ఎకరాలకు నీరు అందిస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చారు· ఆ హామీ ఏమైంది?····

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– రాజేశ్వరరావుగారూ, ముగింపు చేయండి···

డాక్టర్ టి· రాజేశ్వరరావు:– శ్రీశైలం కుడిగట్టు కాలువ, ఇతర ప్రాజెక్టుల పనులను ముఖ్యమంత్రిగారు రెవ్యూచేస్తూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయం పట్టించుకోక పోవడం అంటే ప్రాంతీయ దురభిమానాన్ని సూచించదా? ఈ విధంగా తెలంగాణాకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు? తెలంగాణాకు సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో ఎందుకు ఈ రకమైన వివక్షత చూపిస్తున్నారు? శ్రీశైలం కుడిగట్టు కాలువకు సంబంధించిన పనులలో కాంట్రాక్టర్లు ఎక్సెస్ కోట్ చేసినా పనులు కొనసాగించడానికి అవకాశం ఇస్తారా? తెలంగాణాకు సంబంధించిన శ్రీరాంసాగర్ విషయంలో మాత్రం ఎందుకు ఈ వివక్షత? అధ్యక్షా, నేను మీ ద్వారా మనవిచేస్తున్నాను· కాంట్రాక్టర్లు రింగ్ అవుతారనీ, ఎక్సెస్ కోట్ చేస్తారనీ ప్రభుత్వానికి తెలుసు, దీనివల్ల ప్రపంచ బ్యాంక్ నిధులకు బొక్కపడుతుందనీ తెలుసు· అలాంటప్పుడు ప్రభుత్వ అధికారులుగానీ, మంత్రులుగానీ ఎందుకు ఈరకంగా నిర్లిప్త, నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారు? వరంగల్ జిల్లాకు చెందిన నలుగురు మంత్రులు ఉన్నారు·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– మీరు చెప్పారు, మంత్రిగారు నోట్ చేసుకొన్నారు· డిమాండ్స్‌పై మాట్లాడినప్పుడు చెప్పండి····

డాక్టర్ టి· రాజేశ్వరరావు:– మొత్తం అయిపోయిన తరువాత మేము ఏం చేయాలి?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, సమాధానం చెప్పమనండి· హామీ ఇవ్వమనండి···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ ప్రాబ్లం గవర్నమెంట్ నోట్ చేసుకొంది, జీరో అవర్‌లో హామీ లేదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, 103 పర్సెంట్ ఎక్సెస్ అయిందని, ఇందులో కాన్‌స్పిరెసీ వుందనీ స్పష్టమయింది· కాంట్రాక్టర్లు రింగ్ అయ్యారని, తెలిసి నప్పుడు ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకొంటుందో చెప్పమనండి· టెండర్స్ ఆపుచేయడం వల్ల అదనంగా సాగుకావలసిన లక్షలాది ఎకరాలు సాగుబడిలోకి రాకుండా పోతున్నాయి· నీళ్లు ఉన్నాయి· మెయిన్ కెనాల్స్ అయ్యాయి· ఒక ముఖ్యమంత్రిగారు వున్నప్పుడు ఒక ఆలోచన, ఆ ముఖ్యమంత్రిగారు పోయి ఇంకొక ముఖ్యమంత్రిగారు వస్తే ఇంకొక ఆలోచన చేయడం, దీనివల్ల సర్వనాశనం అయిపోతోందని రాజేశ్వరరావుగారు చెపుతున్నారు· రోశయ్యగారిని చెప్పమనండి, ఇమేడియెట్‌గా మీటింగ్ పెట్టమనండి· పత్రికలలో వార్తలు వస్తున్నాయి· టెండర్స్ కేన్సిల్ కానున్నాయని తెలిసిపోయింది· 103 పర్సెంట్ ఎక్సెస్ అయింది? అసలు ఈ పర్సెంటేజ్ ఏమిటి? ప్రపంచబ్యాంకు సహాయాన్ని ఎక్కువ అవినీతి కార్యక్రమాలకే వినియోగిస్తే ఎట్లా? దేనికైనా హద్దూపద్దూ వుండాలికదా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఒక్కొక్క అంశాన్నే రెయిజ్‌చేస్తే దాని ప్రాధాన్యత పెరుగుతుంది? మరొకరకంగా అయితే తగ్గుతుంది· 'జీరో అవర్' అనేది మన రూల్స్‌లో

లేకపోయినా కన్వెంక్షన్‌గా పెట్టుకొన్నాం. 'జీరో అవర్' అంటే మరొక రకంగా రెయిజ్ చేయడానికి వీలులేని స్పెసిఫిక్ ఇష్యూ ఏదైనా ఉంటే మాట్లాడాలి. గౌరవ రాజేశ్వరరావుగారు చాలా ఆందోళనకరమైన విషయం గురించి చెప్పారు. వారి ఆవేదనను నేను తక్కువగా అంచనావేయడం లేదు. కాని 'జీరో అవర్'లో ఇలాంటి విషయాన్ని రెయిజ్‌చేస్తే, దాని ప్రాధాన్యత తగ్గుతుందో, పెరుగుతుందో అనేది మీరు ఆలోచించండి. ఒకటి కాదు, అనేక టెండర్ వర్క్సు గురించి జీరో అవర్‌లో రెయిజ్ చేస్తే ఎట్లా? అయినా వారు చైర్ పర్మిషన్‌తో రెయిజ్ చేశారు. హి మస్ట్ లీవ్ ఎట్ దట్ స్టేజ్. అంతేకాని జీరో అవర్‌లో అనేక టెండర్స్ విషయం రెయిజ్‌చేస్తే ప్రభుత్వం ఎట్లా రిప్లయి చెప్పగలుగుతుంది? అందువల్ల గౌరవ సభ్యులకు నేను మనవిచేసేది ఇంకో పద్ధతిలో మేక్ ఇట్ యాన్ ఇష్యూ. అప్పుడు ప్రభుత్వం కూడా మీరే చెప్పే సలహా వింటుంది. అలా చేయండి తప్ప జీరో అవర్‌లో ఇలా మెన్షన్ చేసి దాని ప్రాధాన్యతను తగ్గించవద్దని నా మనవి.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఒక్క విషయం. కాంట్రాక్టర్లు రింగ్‌గా ఏర్పడి ఎక్సెస్ కోట్ చేశారు కాబట్టి వాటిని రద్దుచేయాలంటున్నారు. ఎక్సెస్ కోట్‌చేసినందు వల్ల రాష్ట్రప్రభుత్వ ఖజానాకు గండి పడుతుందన్న ప్రభుత్వ ఆలోచనతో నేను ఏకీభవిస్తున్నాను. నా రిక్వెస్ట్ ఏమిటి అంటే రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి ఏమి నిర్ణయం తీసుకొంది? కాంట్రాక్టర్లు రింగ్‌గా ఏర్పడకుండా చేయడానికి ఏమి చర్య తీసుకొంటుంది? ప్రతిపక్ష నాయకులతో ఈ విషయమై చర్చించడానికి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయమనండి. సంబంధిత జిల్లా ఎం.ఎల్.ఏ.లతో సమావేశము ఏర్పాటు చేయండి. యీ అసెంబ్లీలో అత్యంత ప్రాముఖ్యంగల విషయాలను చర్చించకుండా వుంటే ఎలా? జీరో అవర్‌లో టెన్షన్ క్రియేట్ చేయాలని కాదు. నా ఆవేదన ఏమిటంటే రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. రెండు సంవత్సరాలనుంచి యిదే పరిస్థితి వున్నది. శ్రీశైలం కుడిగట్టు పనులు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు నిధులను రిలీజ్ చేస్తున్నారు. యీ తెలంగాణా ప్రాంతానికి యివ్వడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌లో నోట్‌చేసుకుంటారు.

డా. టి. రాజేశ్వరరావు:- ప్రభుత్వం ముందుకు రావాలి. హామీ ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సఫిషియెంటు టైము తీసుకున్నారు. జీరో అవర్‌లో హామీలు వుండవు.

శ్రీ టి. రాజేశ్వరరావు:- నా ఉద్దేశ్యం మీరు గమనించలేదు. యిది అత్యంత కీలకమైన విషయం. నేను ఎక్కడో ఏదో టెన్షన్ క్రియేట్ చేయాలని కాదు. మీరు తప్పకుండా ప్రభుత్వం తరఫున ఎస్యూరెన్స్ యివ్వాలి. అపోజిషన్ లీడర్స్‌తో ప్రభుత్వం తరఫున ఒక సమావేశము ఏర్పాటు చేసి ఏమి జరిగిందో తెలపాలి. సమగ్రంగా చర్చించాలి. ఎందుకు డిలే జరుగుతోంది. యీ కాంట్రాక్టర్స్ విషయంలో ఏమి జరిగింది? లేకపోతే సంబంధిత ఎం.ఎల్.ఏ.లతో సమావేశము ఏర్పాటుచేయాలి. ద్వంద వైఖరి కనిపిస్తున్నది. శ్రీశైలం కుడిగట్టుకు ఒక వైఖరి. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు విషయంలో వేరొక వైఖరి అవలంబిస్తున్నారు.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):– రాజేశ్వరరావుగారు చెప్పినట్లు, కనీసం జిల్లాలో వుండే అన్నిపార్టీల ఎం.ఎల్.ఏ.లతో సమావేశము పెడతామని చెప్పండి అయిపోతుంది. అది ఏమీ కష్టం కాదు. జీరో అవర్‌లో అమాత్యం చెప్పరా? దానికి ప్రభుత్వం ఎందుకు స్పందించదు?

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్‌లో గవర్నమెంటు నోటు చేసుకునేవరకే. సమాధానం అనేది లేదు. అది ఫ్లోర్ లీడర్స్‌కు కూడా తెలుసు.

శ్రీ టి. రాజేశ్వరరావు:– మీకు అధికారం ఉంది. సమస్య ప్రాధాన్యతను బట్టి మీరు తప్పకుండా ఇంటర్‌ఫియర్ కావచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు చెప్పింది కన్‌వే చేస్తాను.

శ్రీ టి. రాజేశ్వరరావు:– రైతుల ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి యుకెన్ డ్రైరెక్టు ది గవర్నమెంటు. శ్రీశైలం కుడికాలువకు ఒక వైఖరి. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు ఒక వైఖరి– ద్వంద వైఖరి ప్రభుత్వం ఎట్లా వహిస్తుంది సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిష్టరుగారు నోట్‌చేస్తున్నారు. చాలా ఎలాబొరేట్‌గా చెప్పారు.

శ్రీ టి. రాజేశ్వరరావు:– పదే పదే ఎస్‌ఎన్‌క్యు 304 ఎల్‌ఏక్యు ద్వారా ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. తెలంగాణా పట్ల ఎందుకు యీరకంగా చిన్నచూపు చూస్తున్నది? శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు విషయంలో ఎందుకు యీ రకంగా వైఖరి అవలంభిస్తోంది? మా జిల్లాలో నలుగురు మంత్రులు ఉన్నారు. ఏమి చేస్తున్నారు? ప్రతి పక్షాలతో సంప్రదించమనండి, ఒక నిర్ణయానికి రావాలి.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్‌లో యీ విధంగా చేయకుండా డెమోక్రసీ ప్రాసెస్‌లో లేవనెత్తాలి?

(ఇంటరప్షన్)

శ్రీ సాయిరెడ్డి:– అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:– సాయిరెడ్డిగారు మీరు యింకో రూపంలో రండి? యిది బాగుండదు. మీరు దయచేసి కూర్చోండి. లేకుంటే ఏక్షన్ తీసుకుంటాను. నన్ను అనవద్దు. బాల్‌రెడ్డిగారు మీరు సీనియర్ మెంబరు. మీకు జీరో అవర్ గురించి తెలుసు. రాజేశ్వర రావుగారు కొత్తగా రావచ్చు. నేను సమాధానం చెప్పనీయను. నోట్ చేసుకున్నారు. ఏక్షన్ తీసుకోవడానికి నేను వెనుకకు పోను. మళ్లీ అడుగుతున్నాను. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

(ఇంటరప్షన్)

మీరు యిట్లా వినకుంటే బాగాలేదు. నేను నీకు దండం పెట్టి చెప్పుతున్నాను. నేమ్ చేయాల్సి ఉంటుంది. అయాం నాట్ గోయింగు టు ఫియర్ ఎనితింగ్.. మీరు నిరసన తెలిపినా బాధ లేదు కాని మీరు కూర్చోండి. నేను మిమ్మల్ని ఛాంబర్‌లోకి పిలిచి మాట్లాడ తాను. కూర్చోండి దయచేసి.

(ఇంటరప్షన్)

శ్రీ టి. రాజేశ్వరరావు:- మీరు కూడా వున్నారు...

మిస్టర్ స్పీకర్:- నాకు కూడా ఇంటరెస్టు ఉన్నది. దయచేసి కూర్చోండి.. ఐ అస్క్ టు మూవ్ రెజల్యూషన్. ఛాంబర్‌లోకి పిలుస్తాను అని హామీ యిచ్చాను. యింకేమి హామీ యివ్వాలి? నేను క్లారిఫికేషన్ ఎలౌ చేయడం లేదు.

(ఇంటరప్షన్)

30 శ్రీ మహమ్మద్ విరాసత్ రసూల్ ఖాన్:- అధ్యక్షా, యిప్పటికే 20 నిముషాలు వేస్టు అయింది.

మిస్టర్ స్పీకర్:- దయచేసి చెప్పేది వినండి. వినకపోతే హౌస్ అడ్జర్న్ చేస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సమస్య ప్రాధాన్యతను బట్టి అవకాశం ఇవ్వాలి కదా.

Mr. Speaker:- I cannot help. I am not goint to hear. Nothing will go on record.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు వినకపోతే ఎలా?

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ అని తెలిసీ మీ యిష్టం వచ్చినట్లు చేస్తే ఎలా? కూర్చోమన్న తరువాత కూడా ఒకరి వెనుక ఒకరు లేస్తారు. యాక్షన్ తీసుకుంటే బాధ పడతారు. మీకు క్లారిఫికేషన్ యిప్పుడు యివ్వను. నా ఛాంబర్‌కు రాండి. అక్కడకు రోశయ్యగారు కూడా వస్తారు. యస్.ఆర్.యస్.పి. గురించి అక్కడ మాట్లాడతాను. దయచేసి కూర్చోండి ఇంక ఏమీ మాట్లాడవద్దు

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- అధ్యక్షా, దయచేసి చెప్పేది వినండి.

మిస్టర్ స్పీకర్:- నేను వినను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, విన్న తరువాత నిర్ణయం తీసుకోండి. అధ్యక్షా, దయచేసి వినండి.

మిస్టర్ స్పీకర్:- వినే ప్రశ్నే లేదు. అర్థం చేసుకోండి. మీరంతా చదువుకున్న విజ్ఞులు, ప్రాజ్ఞులు, ద్విజులు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేము మేధావులం కాదు. కర్షకులం. వారి గురించి చెప్పేది వినండి.

మిస్టర్ స్పీకర్:– చెప్పుకోవడానికే కర్మకులం. నాకు అడ్డుపడవద్దు.

(ఇంటరప్షన్స్)

(గౌరవసభ్యులు శ్రీ మహమ్మద్ విరాసత్ రసూల్‌ఖాన్ తమస్థానంలో నిలబడి మాట్లాడుటకు ప్రయత్నిస్తూనే ఉన్నారు.)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:–నేను పిలిచి మాట్లాడతానని అంటున్నాను. ఇంకేమీ వినదల్చుకోలేదు. మీరు కూడా నాకు సహాయపడాలి. కూర్చోమనగానే కూర్చోవాలి. నేను పిల్చి మాట్లాడతాను. కూర్చోమన్నాను, కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, చిన్న సజెషన్.

మిస్టర్ స్పీకర్:– సజెషన్ వద్దు. ముందు మీరు కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మీరంటే మాకు నమ్మకం ఉంది. ఇది చాలా యింపార్టెంట్ సబ్జెక్ట్ సర్. మూడు సంవత్సరాలుగా మేము చూస్తూనే వున్నాము.

మిస్టర్ స్పీకర్:– విద్యాసాగరరావుగారూ, నేను చెప్పినా మీరు వినడం లేదు. మరొక పది నిముషాల్లో రోశయ్యగారిని, మిమ్మల్ని పిలుస్తాను. మాట్లాడతాను, కూర్చోండి. You have no respect to the Chair.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:– కూర్చోమంటే కూర్చోవాలి. ఈ విధంగా యిబ్బంది పెట్టడం ఏమాత్రం బాగా లేదు. మీరు యింకొకరి గౌరవం కూడా కాపాడాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మీరు సీరియస్‌గా తీసుకోవద్దు.

మిస్టర్ స్పీకర్:– మీరు నా సహాయానికి రండి. విద్యాసాగరరావుగారూ, కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Nothing will go on record.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, తమరికి యిబ్బంది కలిగించాలనేది మా ఉద్దేశం కాదు. సభా సమయం దుర్వినియోగం చేయాలనేది మా అభిమతం కాదు. తమరు సమస్య ప్రాధాన్యతను గుర్తించండి.

మిస్టర్ స్పీకర్:– నేను నా ఛాంబర్‌కు పిలుస్తాను అన్నప్పుడు మీకు నమ్మకం లేకపోతే ఎలా? మిమ్మల్ని వారిని పిలుస్తానన్నప్పుడు. యికనయినా కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, తమకు మైక్ వస్తుంది. మేము ఎవరం మాట్లాడినా మైకు రాదు. దయచేసి మైక్ యివ్వండి. చెప్పేది వినండి.

మిస్టర్ స్పీకర్.- వారిని, మిమ్మల్ని పది నిముషాల్లో పిలుస్తాను, కూర్చోండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్‌లో కాకుండా వేరే నోటీస్ ఇవ్వమనండి.

(Interruption)

Mr. Speaker:- Please resume your seat. Otherwise, I have to name you.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రాష్ట్రంలో...

మిస్టర్ స్పీకర్.- కూర్చోమన్న తరువాత కూడా 50 సార్లు లేచి నిలబడితే ఎలా? నేను నేమ్ చేయవలసి వస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మేము చెప్పేది వినకుండా నేమ్ చేస్తే ఎలా? మాకు మైక్ కూడా ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్.- జీరో అవర్‌లో రిప్లయ్ కాదు. మీకు మైక్ యిచ్చే ప్రశ్నే లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మమ్మల్ని బయటకు పంపుతారా? ఇదేనా పద్ధతి? మైక్ ఇవ్వరా?

Mr. Speaker:- Nothing will go on records. You should also develop the habit to hear others.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మేము చెప్పేది కొంచెం వినండి.

Mr. Speaker:- No. Please resume your seat.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- దయచేసి మాకు మైక్ ఇచ్చి, చెప్పేది వినండి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఒకరే మూడు ఛాన్స్‌లు తీసుకునే అవకాశం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- జీరో అవర్‌లో యివ్వకూడదని రూల్ ఉందా? ప్రభుత్వం స్పందించకుండా వుండాలని వుందా? సమస్య ప్రాధాన్యతను బట్టి స్పందన వుండాలి కదా

మిస్టర్ స్పీకర్.- మీరు నా మాట వినడం లేదు. మీరు కూర్చోండి. ఛాంబర్‌లో డిస్కస్ చేద్దాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- గత మూడు సంవత్సరాలుగా చూస్తున్నాము. వందల కోట్ల రూపాయలు తగలబెడుతున్నారు. లక్షల ఎకరాల భూమి సాగులోకి రాకుండా ఉంది.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి. కొంచెం బాధ్యతాయుతంగా వ్యవహరించండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేము బాధ్యతను విస్మరించము. మీరు మాకు మైక్ ఇవ్వరు:

మిస్టర్ స్పీకర్:- థేంక్ యు వెరీమచ్. నేను [illegible] వినండి. కూర్చోండి.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, నాకు ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి

మిస్టర్ స్పీకర్.- నేను అవకాశం ఇవ్వను. దయచేసి నాకు సహకారం చేయండి.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- మరొకసారి చెబుతున్నాను. కూర్చోండి. నా రిస్క్యూకి రాండి.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, సమస్యను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.
శ్రీ బి. బాల్‌రెడ్డి.- మీరు ఛైర్‌లోకి వచ్చాక వినలేదు కదా, వినండి సర్.

మిస్టర్ స్పీకర్:- రాజేశ్వరరావుగారూ, వినడానికి కూడా హద్దు ఉంటుంది. మీరు నా రెస్క్యూకి రావాలి. మిమ్మల్ని పిలిచి మాట్లాడతాను అని అన్నాను

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఇందులో రెండు విషయాలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి. నేను వినను. మైక్ ఇవ్వను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇది దేశ యింపా? ప్రజాస్వామ్య పద్ధతిలో మైక్ యివ్వననడం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో పేరు పిలిచిన వారికి మైక్ యిస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సమస్య ప్రాధాన్యతను గమనించండి.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, తమరి దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే...

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు వద్దు. దయచేసి వినండి.

Dr. Mohammed Virasat Rasool Khan:- Sir, I would like to bring to the notice of the Government through you an important matter.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- అడిగే పద్ధతి ఇదే నా? నేను కూర్చోమన్న తరువాత, మీరు పదిమంది లేచి నిలబడతారా? కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

చెప్పి చెప్పి విసుగు పుడుతోంది. దయచేసి కూర్చోండి.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఒక్క చిన్న అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్ – ఇంత సాధించుకొని, ఒక్క సెకండులో ఏమి చెబుతారో, చెప్పండి. నేను చాంబర్‌కి పిలిచి మాట్లాడతానన్న దానిమీద చెప్పండి.

(ఇంటరప్షన్)

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– ***

Mr. Speaker:- It does not go on record.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- ***

Mr. Speaker:-It does not go on record ఎన్నిసార్లు రిక్వెస్టు చేసినా మరలా, మరలా మాట్లాడుతున్నారు. ఇప్పుడైనా నా మాట వినండి.

శ్రీ ఎ. ధర్మారావు.– అధ్యక్షా, గౌరవసభ్యుడు అరగంట సమయం వ్యర్థం చేయడమే కాకుండా, సభను నడవనివ్వడం లేదు. ఆయన కావాలని డెలిబరేట్‌గా మాట్లాడుతున్నారు. అది రికార్డులోకి పోకూడదు Purposefully and deliberately he is inciting the regional feelings.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– ప్రతిపక్ష నాయకులందరితో సమావేశం ఏర్పాటు చేయండి.

మిస్టర్ స్పీకర్.– అది లోపల ఛాంబర్స్‌లో మాట్లాడతాను. కూర్చోండి దయచేసి ఇప్పుడయినా కూర్చోండి.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– ఎస్యూరెన్సు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్.– ఏమి చేస్తారో, అది ఛాంబర్స్‌లో మాట్లాడతాను. రాజేశ్వరరావుగారూ నేను కూర్చోమంటున్నాను. కూర్చోండి.

Dr. Mohammed Virasat Rasool Khan (Charminar):- It is a very important matter of public importance and I hope the concerned Minister will take action.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– అధ్యక్షా,...

మిస్టర్ స్పీకర్:– దయచేసి కూర్చోండి. ఏమి యాక్షన్ తీసుకోవాలో, లోపల చెబుతానన్నాను. Do not you have belief in the Speaker? If you do not resume your seat I have to name you. I am telling again.

0.40 శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు.– 'నేం' చెయ్యడం పెద్ద విషయం కాదు. సమాధానం చెప్పించండి. మీరు కూడా ఇట్లా మాట్లాడితే ఎట్లాగండీ?

*** Expunged as ordered by the chair.

మిస్టర్ స్పీకర్:– ఇప్పటికే చెబుతున్నాను. ఏదయినా ఉంటే మిమ్మల్ని పిలిచి, ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడతాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– రోశయ్యగారు ప్రభుత్వపరంగా....

మిస్టర్ స్పీకర్:– నేను వినను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మీరు మైక్ ఇవ్వకున్నా, మైకు లేకపోయినా మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్:– ఛేంబర్‌కు పిలిచి మాట్లాడతాను అని చెప్పాను. అది కూడా మీరు వినకుంటే ఎట్లా? ఈ విధంగా అయితే సభను నడపలేను. మీరు కూర్చోండి దయచేసి. ప్లీజ్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మా చేతిలో ఉన్నది నిరసన తెలుసుకోవడం. మాకు మైక్ ఇవ్వకుండా, 'నేం' చెయ్యడమేమిటి? ఇది పద్ధతా? ఇది ప్రజాస్వామ్య విధానమా?

మిస్టర్ స్పీకర్:– ఇది పద్ధతే. జీరో అవర్‌లో ఎవరు మాట్లాడాలో వారే మాట్లాడాలి. కనుక దయచేసి రూల్ ప్రకారంగా కూర్చోండి. దయచేసి కూర్చోండి అంటున్నాను. If you do not have respect for democratic procedure I have got it. I asked you to resume your seats.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఇది ప్రజాస్వామ్య పద్ధతా?

మిస్టర్ స్పీకర్:– మీరు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్నారనుకుంటే కూర్చోండి. రాజేశ్వరరావుగారూ....

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– సమస్య ప్రభుత్వ దృష్టికి తెస్తే ప్రభుత్వం స్పందించదా?

మిస్టర్ స్పీకర్:– ఇంత సహకరించినా మాట్లాడుతున్నారు. మిమ్మల్ని 'నేం' చెయ్యవలసి వస్తుంది.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– ఇంత నిర్లక్ష్య వైఖరి ఎందుకు?

Mr. Speaker:- If you do not listen to me I have to name you.

మీరు కూర్చోరా? కూర్చోండి. ప్రజాస్వామ్యబద్ధంగా నడవాలంటే డిస్కషన్స్ కావాలి. డిమాండ్స్ కావాలి. వీరాసత్‌గారూ మాట్లాడండి.

(ఇంటరప్షన్స్)

జీరో అవర్‌ని జీరో అవర్‌గానే వాడుకోండి. ఈ ఇబ్బందులు పెట్టి 'నాకు అవకాశం ఇస్తారా లేదా' 'చెబుతారా లేదా' అంటూ మాట్లాడడం ఏమిటి?

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

Sri Mohd. Virasat Rasool Khan:- Sir, I would like to bring to the notice of the Government through you and I hope the Government will take immediate action in this matter. The working and the condition of the Government hospitals in the Twin Cities has gone from bad to worse. Repeatedly, for the last four years I have been requesting the Government standing on the floor of this August House to improve the condition of the Government hospitals. I have told a number of times regarding the non-functioning of Ultra-Sound machine, X-Ray machine and the scanning machine in the Government hospitals. Even medicines are not available. For eg., the Fever hospital is located at Nallagunta. You know that jaundice is spreading in Hyderabad at a great speed and hundreds and thousands of patients are rushed to the Fever Hospital and the doctors are asking the patients to bring all the medicines. The doctors are not giving even glucose injections to the patients. Gastroenteritis, Malayria and other diseases are spreading and the doctors are not giving any treatment at all. There are two bore-wells located in the Fever Hospital near the nallah. The water in the bore-wells is polluted. It is the duty of the hospital authorities to close the bore-wells and get new bore-wells drilled. This is also causing concern among the public because the polluted bore-well water is helping the diseases to spread. Out of 21 X-Ray machines 20 are not working. Ultra-Sound and scanning machines are not working. There are a number of private hospitals come up in the twin cities. Government gave orders relaxing excise duty and other duties regarding purchase of machinery by the private hosptials on the condition that 30% of the patients sent by the Government Hospitals should not be charged. But the patients sent from the Osmania, Gandhi and Nelofur Hospitals are charged. I give an example. Recently, a rickshaw puller suffered head injury in an accident. When he was admitted in the Osmania Hospital they did not treat him because scanning machines were not working. They tried to send him to two or three private hospitals but they refused to treat him under the plea that they did not get the X-Ray and the scanning machines under the duty exemption scheme of the

Government. The Condition of the Nelofur hospital has gone from bad to worse. Number of women had gone there for the sake of delivery. But deaths occurred due to non-availability of medicines and blood. The condition of the Osmania Hospital also has gone from bad to worse. I cite another example. Prof. Gopalakrishna, Superintendent, Osmania Hospital met with an accident. He, himself has not convinced with the treatment in the Osmania Hospital. Therefore, he got admitted himself in NIMS instead of Osmania Hospital. You can only imagine the fate of the Osmania Hospital. I would like to request the Government to pass orders that the Chief Minister, Ministers, MLAs and IAS Officers should go to the Osmania Hospital and that they should not go to NIMs. If VIPs go to the Osmania Hospital then the condition of the Osmania Hospital will improve. Osmania Hospital is the biggest hospital in Asia. Unfortunately, it is neglected.

Mr. Deputy Speaker:- You can discuss about this at the time of Health Demands.

శ్రీ కె. రోశయ్య:- జీరో అవర్‌లో ఒక స్పెసిఫిక్ ఇన్సిడెంట్ చెబితే నోట్ చేసుకుని సమాధానం చెప్పడానికి వీలుంటుంది. ఉస్మానియా హాస్పటల్, జంట నగరాలలో గల ఇతర ప్రభుత్వ హాస్పటల్‌లో వారికి తెలిసిన పరిస్థితి చెప్పారు. నేను నోట్ చేసుకున్నాను.

Sri Mohd. Virasat Rasool Khan:- I have raised only one matter of Government hospitals. I have been telling about the state of Government Hospitals in the twin cities.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:- క్వశ్చన్ వేసో లేదా మరొక రకంగానో రావచ్చు. జీరో అవర్‌లో మంత్రిగారు ఎట్లా సమాధానం చెబుతారు?

Sri Mohd. Virasat Rasool Khan:- It is a matter of urgent public importance. Mysoora Reddy, who is the Transport Minister, is replying.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- నేను రిప్లయ్ ఇవ్వడం లేదు. ప్రొసీజర్ గురించి మాట్లాడుతున్నాను. జీరో అవర్‌లో కేవలం విషయం మెన్షన్ చెయ్యాలి. ఏదయినా ఉంటే ఎస్.ఎన్.క్యు ఉంది, కాల్ అటెన్షన్ ఉంది. 304 నోటీసు ఇవ్వవచ్చు. ఆ విధంగా ఇచ్చి, మాట్లాడవచ్చు. ప్రశ్నలు రావడం లేదని పత్రికలో చూశాను.

Sri Mohd. Virasat Rasool Khan:- The Health Minister is there and he will reply. I do not understand why the Transport Minister is replying. The Transport Minister does not know anything about hospitals.

శ్రీ కె. రోశయ్య:- ట్రాన్స్‌పోర్టు మంత్రిగారు మంత్రిగా సమాధానం చెప్పలేదు. సభ్యుడిగా ఇక్కడ జరుగుతున్న పరిస్థితి గురించి జోక్యం చేసుకున్నారు. వారేమీ చెప్పలేదు. As a Member he intervened to say something.

Sri Mohd. Virasat Rasool Khan:- When the Health Minister is replying why the Transport Minister has intervened?

శ్రీ కె. రోశయ్య:- నా తరఫున వారు జవాబు చెప్పలేదు. ప్రశ్నలు లేవని చెప్పారు. ప్రశ్న రూపంలో ఎస్తే మంచిది అన్నారు. సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన నివారణ చర్యలు తీసుకుంటాను.

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా, నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థలో 18 లైబ్రరీ పోస్టులకు నిన్న రిటెన్ టెస్ట్లు జరిగాయి. దీనికి ఒక్కొక్క పోస్టుకు సుమారుగా 70వేల రూపాయల చొప్పున అధికార పార్టీకి సంబంధించిన ఛైర్మన్‌గారు ఉన్నారు. వారు ఒక్కో పోస్టుకు రు. 70 వేలు తీసుకుని ప్రశ్నాపత్రాలను లీక్‌చేసి ఈ 18 మందికి ఇచ్చి ప్రశ్నాపత్రాలు వ్రాయించినట్లు నల్గొండ జిల్లా ఎడిషన్‌లో వచ్చింది. ఈ రిక్రూట్‌మెంట్ ఆపి ప్రభుత్వపరంగా పంపించి మరొకసారి రిక్రూట్‌మెంట్ జరపాలి. విద్యావంతులయిన వాళ్లు క్వాలిఫైడ్ అయిన వాళ్లు ఎంతోమంది ఉద్యోగాలు లేక బాధపడుతున్నారు. నల్గొండ జిల్లాలో ఆందోళన జరుగుతోంది. ప్రభుత్వం స్పందించి ఈ రిక్రూట్‌మెంట్ మరొకసారి జరపండి.

డాక్టర్ పి.వి. రంగారావు:- నర్సింహులుగారు చెప్పిన వివరాలు నల్గొండజిల్లాకు సంబంధించి నల్గొండ జిల్లా ఎడిషన్‌లో వచ్చిందన్నారు. ఆ వివరాలు పంపించండి. నేను పరిశీలిస్తాను.

శ్రీ ఎం. నర్సింహులు:- రిటెన్ టెస్ట్ అయిపోయింది. రిక్రూట్‌మెంట్ అయిన తరువాత ఇంకా ఏమి చర్య తీసుకుంటారు? తరువాత మంత్రిగారు చేయగలిగింది ఏమీ లేదు. క్వాలిఫైడ్ అయినా వాళ్లు ఎంతోమంది ఉన్నారు.

డాక్టర్ పి.వి. రంగారావు:- జీరో అవర్‌లో వివరాలు లేకుండా ఎలా చెబుతారు. వివరాలు పంపించండి.

శ్రీ ఎం. నర్సింహులు:- ఇది మరొక రూపంగా వచ్చే అవకాశం లేదు. నేను క్లియర్‌గా చెప్పాను. పత్రికలలో వచ్చింది. ఇది రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన సమస్య. ఇది మరో రూపంగా రాదు. మంత్రిగారికి ఏమి పంపించాలి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చెప్పారు. వారు నోట్‌చేసుకున్నారు. కూర్చోండి.

శ్రీ ఎం. నర్సింహులు.- రిక్రూట్‌మెంట్ ఆపి విచారణ జరిపించాలి. క్వాలిఫైడ్ వాళ్లకు ఇవ్వాలి. డబ్బులు ఇచ్చి పరీక్ష వ్రాసిన వారికి ఉద్యోగం ఇవ్వడం మానండి.

డాక్టర్ పి.వి. రంగారావు:- నర్సింహులుగారి ఆవేదన అర్థం చేసుకున్నాము. నల్గొండ ఎడిషన్‌లో వచ్చింది. వివరాలు తెలియకుండా చెప్పమంటే జీరో అవర్‌లో ఇది కష్టం. హామీ ఇవ్వడం న్యాయం కాదు. పద్ధతి కాదు. వారు వివరాలు పంపిస్తే పరిశీలిస్తాము.

శ్రీ ఎం. నర్సింహులు:- రిక్రూట్‌మెంట్ సమస్య. రేపో, ఎల్లుండో చెప్పే సమస్య కాదు. ఒకసారి రిక్రూట్‌మెంట్ అయిన తరువాత ఎలా ఆపుతారు? డబ్బు తీసుకుని వాళ్లను సపరేట్‌గా కూర్చోబెట్టి చేశారు. అర్థం చేసుకుని ప్రభుత్వం స్పందించి రిక్రూట్‌మెంట్ ఆపి న్యాయంగా ఎవరికి రావాలో వారికి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరొక రూపంగా రావడానికి వీలులేని సమస్య.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- మంత్రిగారు నోట్ చేసుకుని చర్య తీసుకుంటామన్నారు.

శ్రీ ఎం. నర్సింహులు:- నోట్‌చేసుకునే సమస్య కాదు. రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన సమస్య. డబ్బులు మొత్తం కూడా అధికార పార్టీకి సంబంధించిన ఛైర్మన్‌గారు డబ్బు తీసుకుని 18 మందికి ప్రశ్నాపత్రాలు ఇచ్చి సపరేట్‌గా కూర్చోబెట్టి వ్రాయించారు. కాబట్టి మంత్రిగారు దయచేసి రిక్రూట్‌మెంట్ ఆపాలి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌లో ఆన్సర్ రాదు.

శ్రీ ఎం. నర్సింహులు:- మీరే ఆలోచించండి. ఇది రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన సమస్య. రిక్రూట్‌మెంట్ అయిన తరువాత చేయగలిగింది ఏముంది? అందుకని వెంటనే రిక్రూట్‌మెంట్ ఆపి ఆదేశాలు ఇచ్చి ఎలా వీలయితే అలాచేయమనండి. ముందు దానిని జరగకుండా ఆపండి.

డాక్టర్ పి.వి. రంగారావు:- ప్రాథమికమయిన సాక్ష్యాధారాలు లేకుండా వివరాలు మాకు తెలియకుండా వారు చెప్పిన నోటిమాటమీద చర్య తీసుకోవడం సాధ్యం కాదు. వారిని దయచేసి వివరాలు పంపించమనండి. తప్పకుండా ప్రభుత్వం స్పందించి అవసరమయిన విధంగా, అవసరమైన రీతిగా అవసరమయిన సమయంలో స్పందిస్తుంది.

శ్రీ ఎం. నర్సింహులు:- మంత్రిగారికి మాటలు వస్తాయని ఆ విధంగా మాట్లాడితే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చెప్పారు. మంత్రిగారు తగు చర్య తీసుకుంటామని చెప్పారు. ఇంక అంతకన్నా ఏమి కావాలి? వివరాలను బట్టి తగు చర్య తీసుకుంటామన్నారు.

శ్రీ ఎం. నర్సింహులు:- రిక్రూట్‌మెంట్ కాన్సిల్ చేస్తారా? మంత్రిగారికి టెలిఫోన్‌లో విషయం తెలుసుకోవడం అయిదు నిముషాల పని.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - కూర్చొండి నర్సింహులుగారు

శ్రీ సిహెచ్. జమగాంబాబు (గుంటూరు-II) :- గుంటూరుకు సంబంధించిన సమస్య భజరంగ జూట్‌మిల్‌లో 5 వేల కుటుంబాలకు సంబంధించిన సమస్య గత 7 సంవత్సరాలుగా భజరంగ జూట్‌మిల్ యాజమాన్యం అసమర్థత వల్ల మిల్లు మూసివేయడం జరిగింది ఇప్పటికే యాజమాన్యం కూడా బి.ఐ.ఎఫ్.ఆర్.కు రిఫర్ చేయడము ఒక ప్యాకేజ్ డీల్ ఇవ్వాలని చెప్పడం, ఏలూరుకు సంబంధించిన వారికి ఇవ్వడం జరిగింది కార్మికులు కూడా కొత్త యాజమాన్యం ఇచ్చే జీతాలకు ఇష్టపడి కొత్త ఒప్పందం చేసుకోవడం జరిగింది బి ఐ ఎఫ్ ఆర్ తరఫున రాష్ట్రప్రభుత్వం కొత్త యాజమాన్యానికి రాయితీలు ఇవ్వవలసిన అవసరం ఉంది. దీనికి సంబంధించి సేల్స్‌టాక్స్, ఎలక్ట్రిసిటీ లక్షలాది రూపాయలు ఉండి కనుక కొత్త మ్యానేజ్‌మెంట్‌కు రాయితీలు ఇవ్వవలసిన అవసరం ఉంది. 21న జరిగే బి.ఐ.ఎఫ్.ఆర్ హైదరాబాదులో మీటింగు ఉంది ఈలోపు రాష్ట్రప్రభుత్వం వారిచ్చే రాయితీలు గురించి ఒక ప్రకటన చేయాలి. ఇండస్ట్రీస్ మినిస్టరుగారిని కోరుకున్నాను

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి.- గౌరవసభ్యులు చెప్పిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది లేబర్ మినిస్టరుగారు కూడా నా నోటీసుకు తెచ్చారు. ప్రభుత్వం దానిని యాక్టివ్‌గా కన్సిడర్ చేస్తుంది. కన్సిడర్‌చేసి ప్రభుత్వ విధానాన్ని ఆపరేటింగ్ ఏజెన్సీకి తెలియ పరచి బి.ఐ.ఎఫ్.ఆర్ వాటిని పరిష్కరించిన తరువాత ప్రభుత్వ నిర్ణయం తెలియజేయడం జరుగుతుంది

శ్రీమతి కె ప్రతిభా భారతి.- అధికార పక్ష సభ్యులు అడిగితే లేచి సమాధానం చెబుతారు మేము అడిగితే సమాధానం చెప్పరు. ఇదేమీ న్యాయం?

శ్రీ కె ఎర్రంనాయుడు (హరిశ్చంద్రాపురం) :- రాష్ట్ర విద్యాశాఖమంత్రిగారికి సంబంధించిన విషయం. 40వేల మంది ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశించాలి. గ్రామాలలో స్కూల్స్ మూతపడ్డాయి. అన్ని పక్షాల సభ్యులు మీ దృష్టికి తెచ్చారు. కాబట్టి గౌరవ మంత్రివర్యులు ఖాళీలను వెంటనే భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలి.

(పిటిషన్ అందించారు )

డాక్టర్ పి.వి. రంగారావు:- నోట్ చేసుకున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :- అధ్యక్షా, ఈ శాసనసభలో అస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. 1991లో సింగూరు ప్రాజెక్టు ల్యాండ్ అక్విజిషన్ విషయంలో అవక తవకలు జరిగాయని చెబితే అప్పుడు సి.ఎల్.ఆర్.తో ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. తరువాత రిపోర్టు వచ్చింది పరిశీలన చేస్తామన్నారు. ఈ శాసనసభలో ప్రభుత్వం చెప్పింది. క్యాబినేట్ పరిశీలనలో ఉంది అన్నారు. ఇంతవరకూ టేబిల్ చేయలేదు. ఎప్పుడు టేబిల్ చేస్తారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌లో చెప్పమంటే ఎలా? మీ ఛార్జ్ సరస్సుని తేయి పోయింది. జీరో అవర్ అయిపోయింది.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను జీరో అవర్‌లో అడగడం లేదు. దయచేసి రూల్సు చూడండి. ఈ హౌసులో అస్యూరెన్సు ఇచ్చారు. మీరు విషయం తెలుసుకోకుండా ఎట్లా? నేను జీరో అవర్ క్రింద అడగడం లేదు. సెక్రటరీగారిని అడగండి ఈ హౌసులో అస్యూరెన్సు ఇవ్వడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఐ యామ్ నాట్ ఎలవింగ్ దిస్ ఇన్ జీరో అవర్.

శ్రీ కె. విద్యాధరరావు:- ఎలౌ చేసేదేమిటి? అస్యూరెన్సు ఇవ్వడం జరిగింది కమీషనర్ ఎంక్వయిరీ వేశారు. దేనికి వేశారు? బుట్టదాఖలాచేశారా? విషయం తెలియకపోతే తెలియదని చెప్పండి. అస్యూరెన్సు ఇచ్చారు. ఛైర్ ఇచ్చిన ఆదేశాల మేరకు అస్యూరెన్సు ఇచ్చారు. రూల్సు చూసుకోండి. కమీషనర్ ఎంక్వయిరీ వేస్తే ఏం చేయాలో రూల్సు చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్ అయిపోయింది.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను చెప్పేది వినండి. జీరో అవర్‌లో ప్రశ్నించడం లేదు ఈ హౌసులో వచ్చిన ఆరోపణల మీద ల్యాండ్ అక్విజిషన్ మీద ఎంక్వయిరీ వేశారు. అస్యూరెన్సు ఇచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఐ యామ్ నాట్ ఎలవింగ్. జీరో అవర్ అయిపోయింది. 304 తీసుకోవాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఏమిటి ఎలౌ చేయడం లేదు. మీరు ఇచ్చిన అస్యూరెన్సు అలౌ చేయడం లేదా? రూల్సు బుక్ తెరవండి. తెలియకపోతే తెలుసుకోండి. కమీషనర్ ఎంక్వయిరీ వేశారు.

**రూలు-304 క్రింద ప్రభుత్వముదృష్టికి తీసుకువచ్చిన విషయము: నెల్లిమర్ల జూట్‌మిల్లు కార్మికులపై జరిగిన కాల్పుల గురించి.**

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- Speaker Sir, it is with great pain and agony that we have given this notice under rule 304. I submit through you Sir that Vizianagaram district is one of the most peaceful districts in the State of Andhra Pradesh and this fact was publicly acknowledged by no person less than Director General of Police, Mr. T.S. Rao when he visited the district a few months back, stating that

this was the most piceful district, that this had the least police force among all the districts in the State and he attributed this basically to the goodness of the people of the district. We have an industry there known as the Nellimarla Jute Mills. This industry has a chromic case of clolsures... Sir, I need the attention of the Chair..

Mr. DY. SPEAKER:-Minister is there..

Sri P. ASHOKA GAJAPATHI RAJU: Sir, I need the attention of the Chair because I know what the Minister is going to answer. If the Chair cannot give undivided attention to the members, then I am sorry, Sir. That is what I can say.. Sir, this industry has had a history of closure.. If we take the past few years, in 1989 it was closed for eight months, in 1990 it was closed for two months, in 1991 four months, in 1992 three months and in 1993 it was closed from July onwards. Now we are in February. Sir, this management had declared a lock out which the State Government by law was declared illegal and which it has prohibited. That management, I understand, has violated legislations enacted by Parliament and this Assembly and approximately sixty cases of violation are pending inclusive of not remitting P.F. contributions of the labour and their E.S.I. contributions are also not being given by that management. few months back the unfortunate labour were even refused sick leave. This was the state in which this industry was running. Gratuity has not been paid to the labour. To tap this all, after this Government has come into power, each labour has to contribute out of his daily wage Rs.5/- which is cut and credited to the industry to run this industry. At that time I remember in this House that the present Minister for Sugar who was then a member congratulated the Government for seeing that the labour forgo Rs.5/- per day per head. I said that I was not willing to congratulate the Government on this anti-labour step at that time. But that agreement expired in 1991. It was again renewed and went on

till 1993. We do not know how it will be in future. But this weapon of closure has been utilised to the detriment of the workers and of labour in our State and particularly in our district. To the detriment of the people who are working hard and toiling, this weapon of lock out was being used. The unfortunate labour during the last session itself had a programme of Chalo Assembly. They came in substantial numbers to Hyderabad City. But Government did not respond. A mention was made in Zero Hour for about three times. The assurances then given by the Labour Minister here had come to naught. None of them were implemented. Sir, for about seven months the labour was kept out of employment, depriving their families of even the pay. Added to that the district of Vizianagaram had a drought this year and even outside employment is impossible, Sir. In the month of September, no less an executive than the Chief Minister of the State of Andhra Pradesh visited Vizianagaram and a delegation of public representatives met him. My party delegation also met him and they represented about this problem. He had delegated it to the Ministers, who are now Minister for Sugar and Minister for Forest, requesting that they will help in sorting out the problem. September was over. November has come about. The situation was deteriorating. I myself called on the District Collector. I told him in person, "sir, do'nt allow these things to deteriorate. It is not a law and order problem. It is not a police problem. It is a problem of implementation of the laws of the land. Please treat it like that. Please make an effort to sort out this problem." But there was a stony silence. He told me that if anything deteriorates as a law and order problem he would take action. That is all. Sir, the Minister for Sugar had taken upon himself to draft an agreement, a copy of which I managed to get from the police. They were going about getting signatures on it and I am sending a copy of it to you, Sir. (Papers were sent to the Hon'ble Dy.Speaker)

Sir, the Minister said that he drafted this in the presence of Minister for Forest, Sri Kolla Appala Naidu, MLA, myself District Congress President , G. Kalavarthy, . Perusul of that so-called agreement exposes the stand of the Government that they are interested in perpetration of slavery, Sir, we have laws against slavery and laws against bonded labour. The Commissioner of Labour also told us that the agreement was illegal. The High Court also called the agreement illegal. But the Government through its whole strength, all its machinism, the whole district administration, the whole Government administration...

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- గౌరవసభ్యులు చెప్పినట్లు గవర్నమెంట్ మిషనరీ మేనేజ్‌మెంట్‌కు ఫేవర్‌గా వేస్తున్నదనే పద్ధతిలో మాట్లాడడం సరైనది కాదు. లాస్ట్ టైమ్ క్లియర్‌గా చెప్పాను.

Sri A. Dharma Rao:- Sir, if Hon'ble Member yields I would like to make a point clear. Tnis notice is confined only to the incident of police firing. The Hon'ble Member is relating the whole history of the factory, with which I am not concerned as Home Minister. I am prepared to answer only to the extent of police firing ...

·10 శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, లేబర్ మినిస్టర్‌గారు చాల చక్కగా మాట్లాడారు. మంత్రి కావచ్చు, లేదా ఎవరైనా కావచ్చు, అందులో తప్పు ఏమిటి అని అన్నారు. అయితే మీ జాయింట్ రెస్పాన్సిబిలిటీ ఏమైంది. Sri the Minister for Sugar is not an ordinary citizen. He is here on behalf of the Vizianagaram Dist. He is representing the whole state. He has interfered and said that he has drafted that Agreement, and you said that Sri Sambasiva Raju has nothing to do with this Ok. మీ మంత్రిగారి మాటకే విలువలేదని మీరు అంటే నాకు అర్థంకావడం లేదు.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I am not questioning the right of the people's representative to intervene to try to find a solution. What I am questioning is that the Minister in Government, who was sworn by the Constitution of India and who was sworn to uphold the laws of the land, is working overtime to subvert and to see that the laws of this land are ineffective Sir. Sir, I am sending you two press statements which were issued not by my party men, but by Congress men.

(The press statements were sent to Hon' ble Speaker)

Sir, please understand that this issue has cut across party lines. Now, it is no longer a petty party issue. In fact, the Telugu Desam Party has nothing to go with the Trade Union there. It is an issue, a gross injustice of trying to subvert the labour to an extent of slavery. Sir, we have heard of people being sentenced to Siberia for hard labour. Just read it. The people here are being sent to hard labour. This is not police problem. It has become a police problem. It was forced to become a law and order problem. This is my contention Sir. sir, strikes have gone on, lockouts have gone on numerous occasions. In fact, what is the demand of the labour here. No demand Sir. It is just - allow us to work. Allow us honourably earn our wage and live like honourable citizens of society. What was happened Sir. Is the Minister directly getting involved in union politics. Nothing wrong if an individual get involved in union politics. Subverting laws of the land for his own personal gains- this is incorrect, unwanting and this is unbecoming of the stature of the office of the Minister. It is unbecoming of the stature of our district administration to work overtime and whole time against the laws of the land and police men going around, getting labour to sign this type of agreements - this is unbecoming.

శ్రీ ఎ. ధర్మారావు:- నాకు సంబంధం లేనివి మాట్లాడితే, సమాధానాలు చెప్పడానికి నాకు వీలు కాదు. మరి, ఏ నోటీసు లేకుండా అంతా చెప్పుతున్నారు. రూల్సుకు విరుద్ధంగా ఉంది. It seems you want to make allegations against the Minister. I regreat it. Please discuss in a different way.

శ్రీ కె. విద్యాధరరావు:- చచ్చిపోయినవారి గురించి, జూట్‌మిల్లు తెరిపించడానికి నోటీసు ఇచ్చాం. మీ పోలీసులు ఇన్‌వాల్వ్ కావడంవల్లే ఈ ఇష్యూ ఇంతవరకు వచ్చింది.

Sri A. Dharma Rao:- At that rate you can extend the debate to whole of the Industrial Policy of Government of India.

(ఈ దశలో శ్రీమతి కె. ప్రతిభా భారతి, శ్రీమతి పి. అరుణమ్మ మరియు శ్రీ టి. జయప్రకాష్ తమ తమ స్థానాల వద్ద లేచి నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు.)

(ఇంటరప్షన్స్)

Sri K. Laxminarayana:- You are implicating.

Sri P. Ashoka Gajapathi Raju:- I am not implicating anybody's name.

Sri K. Laxminarayana:- Not like that. You said that the Ministers are responsible.

Sri P. Ashoka Gajapathi Raju:- I said that the Minister for Sugar is responsible.

Sri P. Jaganmohan Rao:- Sir, the original issue is between the workers and the management. He simply implicating everything on us.

(Interruptions)

Sri P. Ashoka Gajapathi Raju:- The thing is, were you there when the Minister claimed that he had drafted the Agreement.

Sri P. Jaganmohan Rao:- This is the incidence between....

Sri P. Ashoka Gajapathi Raju:- Please say yes or no.

Sri P. Jaganmohan Rao:- You are simply diverting the issue and throwing the blame on us.

Sri P. Ashoka Gajapathi Raju:- I have no intention of diverting the issue. I am going through the difficulties that have led to the firing.

Mr. Speaker:- Please confine yourselves to the facts.

Sri P. Ashoka Gajapathi Raju:- Yes Sir. I am confining very much to the facts, I will confine myself to the facts. Sir, this lockout is illegal. What steps are the Government taken for these 8 long months. Simply nothing Sir. Management have been invited but they have not turned up. Why, because they have got the support of the Government.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- నో.. అధ్యక్షా,...పాయింట్ ఆఫ్ ఆర్డరు-

(తెలుగుదేశం పార్టీసభ్యులు అభ్యంతరం చెప్పారు.)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ....

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- వెంకటేశ్వరరావుగారు ఒక నిమిషం .... నెల్లిమర్ల జూట్ కర్మాగారంలో 1982వ సంవత్సరం నుండి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దగ్గర దగ్గర 12 స్ట్రైక్స్ జరిగాయి. అదేవిధంగా ఇప్పటివరకు మొత్తం 631 రోజుల లాకౌట్ పీరియడ్ ఉంటే, తెలుగుదేశం గవర్నమెంట్ హయాంలో 415 రోజులు కాగా, కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తరువాత 220 రోజులు మాత్రమే లాకౌట్ జరిగింది. In these 222 days we have issued prosecution notice. Then why you are attributing on the Government. We have issued a prosecution notice against the Management. We have taken action. But whereas in those 400 days of lockout no action was initiated.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మేము లాకౌట్ గురించి, మిల్లును తెరిపించమని నోటీసులు ఇచ్చాం. దానికి సమాధానం చెప్పమనండి అధ్యక్షా,.

శ్రీ సి. నాగేశ్వరరావు:- మేము యిచ్చిన దానిలో ఒక్క ఫైరింగు గురించి మాత్రమే కాదు. లాకౌట్సు మరియు ఫైరింగు అని యిచ్చాం. Nothing wrong in it. Let us discuss all the problems. What led to firing. Whether firing is correct or not. Whether any judicial enquiry is necessary or not. Let us argue.

శ్రీ ఎ. ధర్మారావు:- ఇది 304 కాబట్టి స్పీకరుగారు కేవలం ఫైరింగు వరకు మాత్రమే అడ్మిట్ చేశారు. మిగతాది ఎడ్మిట్ చేయలేదు. He has admitted only to that extent. My appeal to the Hon'ble Member is this pertains to Home Department. నన్ను రిప్లై చెప్పమంటే ఎలా చెబుతాను? ఈ నోటీసు కేవలం హోం డిపార్టుమెంటువరకు సంబంధించింది. అన్నిటి గురించి చర్చించాలంటే డిస్కషన్ పెట్టుకుంటే బాగుంటుంది. 304లో ఫైరింగు గురించి మాత్రమే వుంది. అన్నిటికి రిప్లై అంటే వీలుకాదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మేము యిచ్చిన దానిలో ఒక్కటి కాదు. లాకౌట్లు, దానితోబాటు పోలీసు కాల్పులు కూడ. నూటికి 190 పాల్లు మాది కార్మిక అనుకూల ప్రభుత్వమని చెప్పుకోమనండి. కాల్పులు జరిగాయి. మరణాలు జరిగాయి. లాకౌట్ ఉన్న మాట వాస్తవం. ఓపిక పట్టి వినండి. మరోసారి అపీలు చేస్తున్నాను. మా వెర్షన్ విన్న తర్వాత మేము వారికి అనుకూలమని చెప్పుకోండి. మాకు అడ్డు తగలవద్దని మాత్రం మనవి చేస్తున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir the whole nation knows what was answered in Parliament in 1992. More than half of the industrial unrest has been in Andhra Pradesh. More

than half of the layouts in the country have taken place in Andhra Pradesh. These are answers given in Parliament by a Congress-I Government. It is not my answer. I had to say that because the Minister went off tangent. Sir this is a situation which has been forced systamatically for a period of 8 months, not one or two days, on the unfortunate poor labour. Sir, the labour was always agitating peacefully. I am not siding with any trade union. This particular trade union is not even affiliated to the Telugu Desam Party. But what is painful is, responsible Ministers in Government either by closing their eyes to these facts or actively abating these crimes, have contributed and only made this problem what it is today. Sir, if you go through the statements made by Congress-I MPs, whose statements I have sent to you Sir, they blamed the management. Why? can a management go against the Government. Is it humanly possible for a Management not to. It might agree or disagree for any length of time. Can a management avoid going to a district administration or to a Minister in Government, when called. I do not think so. Who has given the confidence that you go ahead and violate laws, nothing will happen. This is the unfortunate situation we are in Sir, all things went of peacefully, till the labour have driven to desperation went to a Rail Roko agitation. Even during that period of agitation the demand was only one Sir. Let the District Collector come and assure us that our problem will be genuinely looked into. even that type of demand should not be conceded by this heartless Government. You chose to open fire where it was all in your hands, where your man could have gone and said - look here, we will try and consider it. No Sir, it is not a police problem. The poor police - they were left with unfortunate incident right infront of them, a heartless Government whose orders they have to carry, and carry it as brutally as they can. Otherwise this Government will take them to task. This inhuman Government saw to it that there was a police problem. Five innocent victims lost their lives. Number of people were injured. What this Government do. They unleashed a reign of terror. They instructed the police to enter the houses of people in Nellimerla and destroy electrical fittings and bulbs and things like that. They did not announced curfew, but they announced 144. They saw to it that the poor people - not only the labour but the poor could not go outside in the morning to respond to nature calls. Is this human? This is the level of harrassment that they went into. They went to the Union Office and took away cycles from there. They went to the Mandal Praja Parishad's Ofice and ... took away cycles from there. But when the people came and asked the police to return back their cycles, they were arrested. This is what your Government Machinery was meant for.

Sir, please consider our demands. They are very very simple. they hardly relate to the Police Department. Because

Policemen will have to do their duty when the Government asks them to do. They cannot avoid it. But such a situation can be avoided, if humanitarian consideration would have taken place. Unfortunately, after firing, we visited the place My leader visited the place. My leader who is the Dy. Leader of the Opposition visited the place. The policemen stopped him twice. We never supported this union or that union. He never went into the politics as a Minister. He wanted to convey his deep sense of sympathy to the bereaved families. Twice he was stopped on the way. No idea why? Sir, you go Nellimarla Sir, unannounced curfew prevailing there. People are not allowed to go to their houses even to catch a pot of water-they are being harrassed. Is this called for. We understand law and order problem. We are also in Government once and now we are a responsible opposition. This is not definitely a law and order problem. Sir, this Government have reduced this incident and treated it as an extremist problem. What do we do. What does any one can say. Are all labours naxalites?

The Minister's answer there is a talk about firing in 1974/75. Is that relevant today? How can from 1974 the whole thing was so peaceful for so many years? What provoked this incident. Sir, this industry is in existence since 1921. I am surprised that when he went to 1974, We do not start from 1921 - what all problems were there and try to subvert the issue. Sir, this is a simple labour problem. It is not a police problem, it is not an extremist problem. It has to be treated like a labour problem. Solutions ought to be found. Can solutions be found under duress? Does the Government have any intention to cease that? Solutions are found keeping workers under duress? This is my question to you Sir. If the Government supports slavery and wants banded labour, go ahead. People are there to judge. They judged your performance and they judged our performance. But if you stand for principles, if you stand by the vote by which you have sworn in, then I have lot of demands.

Sir, my demands are very very simple. On my Party side we never asked for judicial enquiry. There is no meaning in it. Because everybody knows what has happened. Congress has also given statement. TDP People have given statements. CPI, CPM, BJP...many parties have given statements Sir. Everybody's stands are very clear. Everybody knows what has happened. Judicial Enquiry is just a waste of time according to me and my party. What we demand is...Our first demand is that the Mill should open unconditionally. Our second demand is that if in case the very defaulting management cannot continue running this industry in a responsible way, the industry should be handedover to the workers Sir. It should be handed-over to the workers.

Sri K. laxminarayana:- It is already...

Sri P. Ashoka Gajapathi Raju:- Yes, I am aware of it. I am aware of the continuous lockouts and that illegal lockouts which have led this industry.. .

(Interruptions)

. Sir, I can well deprecate the fact of trying to disrupt me by turning hard Sir. But this industry has also used closer as an excuse and has got lot of tax concessions from this Government. Commercial Taxes, other taxes and tariffs.. So many other concessions, showing the miserable plight of the labour Sir.

Sri K. Laxminarayana:- ఆహా, ఎంత అభిమానమో, లేబర్ అంటే.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, Sir, my third demand is...

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- ఈనాడు లేబర్ అని మాట్లాడుతున్నారు గానీ, ఇందులో మీకేమీ ఇంటరెస్టు లేదు. ఏదో కావాలని మాట్లాడడం తప్ప, ఏమీ మాట్లాడతారండీ, అబ్బబ్బ, ఇంకా 36 మంది మాట్లాడాల్సి ఉంది. ఇంకా ఎప్పుడు కంప్లీట్ అవుతుంది.

(ఇంటరప్షన్స్)

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker Sir, my third demand is... I think that he (Minister) has understood my heart. . It is a very simple demand. The laws of the land should be allowed to take it's own course, and Hon'ble Minister like him should not subvert the laws of the land. My fourth demand is Sir, that victims of this police firing be paid an ex-gratia of a minimum of 1.00 lakh maximum I leave it to their good sense. A minimum of 1.00 lakh and a job for each family. Sir, in Vizianagaram District when there was an unfortunate situation in the past at Godivada, the victim's wife was given one job and the children were also taken in

the social welfare hostels and educated Sir. We want similarly one job be given to each of victims families and their children be admitted in the social welfare hostels, so that atleast they will have a childhood and will be able to survive Sir. Sir, my 5th demand is that if this Government has any sense of shame, it will come forward and accept this demand, is the sacking of the Minister for Sugar. Sir my 6th demand...

(Interruptions)

Sri A. Dharma Rao:- That seems an ambitious demand.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I have given my demand in order of priority.

(Interrpution)

Sir, the Minister for Labour also had given statements that on such and such date that he will open the mill. I am just reminding this to him. Sir, instead of this like comments, he would do much better and as a much more responsible Minister. If he uses his office to reopen the mill.. Sir, I have given my demands in order of priority. That is why I said 1,2,3 and 4. My 6th demand is that the harrassment that has been unleashed on the population irrespetive of whether they are labor or not, this harrassment should be withdrawn Sir, Start immediately, and further no harrassment should be allowed on the innocent population. My last demand is.... I am very unfortunate, that I had never thought in my life that I would ever make such a demand Sir. Sir, I had pleaded with the district administration to use their good offices to open the mill. They chose to be silent, chose to view the violation of laws of the land. Sir, initially in the public statement I demanded the dismissal of the Collector. But I do not demand it now. I demand that atlast the least the Govt. can do is to transfer that person who' has definitely demonstrated an anti-labour bias. Just transfer him if you are convinced. Otherwise I have another pray...atleast do not keep opening firing. It is not a solution to our problem. It only aggravates the problem. I pray to the Ministers and very himbly the Minister for Labour to give up anti-labour activities.

(Interruptions)

Sri K. Laxminarayana:- Sir, I object to this. He is attributing against the Government. As a Government whatever steps we have to take, we have taken those steps. We have issued the prosecution orders against the management. And we declared it is an illegal lockout. So many times we have tried to solve this problem.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I am again repeating the first two demands made by me. The first demand is.. open

the mills unconditionally. I hope it will be done. My second demand is...if in case the management will not run the mill, let it be handedover to the labour. Let the Government give assistance to the labour and let the labour run the mill.

With these words, I thank you Mr. Speaker Sir, and I also thank the Minister for interrupting my speech and trying to cow me down.

Mr. Speaker:- Now, the House is adjourned for Tea Break for 10 Minutes.

(The House then adjourned at 11.40 a.m.)

(తిరిగి సభ ఉదయం 11 58 గంటలకు సమావేశమైనది.)
(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

**రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము.**
**-నెల్లిమర్ల జూట్‌మిల్లు కార్మికులప్తై జరిగిన కాల్పుల గురించి.**

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, గత నెల నెల్లిమర్లలో జరిగిన కాల్పుల సంఘటనకు సంబంధించి మేము అంతా కలసి 304వ నిబంధన క్రింద నోటీసు ఇచ్చాము. మేము ఇచ్చిన (304) నోటీసులో లాకౌట్, కాల్పులు మొదలైన వివరాలన్నీ పేర్కొన్నాము. కాని దురదృష్టవశాత్తు, లా అండ్ ఆర్డర్ సమస్య చూస్తూనే ఉన్నారు. కార్మిక వర్గం, ఫ్యాక్టరీ తెరవడం, ఇవి అన్నీ ఇమిడి ఉన్న సమస్యనే చర్చించాలనే అభిప్రాయంతో ఉన్నాము. ఏది ఏమైనా లిమిటేషను ఉంది. ధర్మారావుగారు అన్న తరువాత, నాకు కూడా అనిపించింది. నిజమే కదా, హోండిపార్లమెంట్ అంతవరకే ఆలోచిస్తుంది. జవాబులో మాత్రం లిమిటేషన్ కనిపించడం లేదు. ఇందులో కోడ్ చేసింది చదువుతున్నాను. వాస్తవానికి వేతనాల చెల్లింపుకు సంబంధించి వివాదం ఉత్పన్నమయి కార్మికులు మిల్లు ఆవరణలో కార్మిక అధికారిని చంపి, 11 మంది పోలీసు సిబ్బందితోపాటు పెక్కుమందిని గాయపరచిన దరిమిలా 1974 నుండి మిల్లులో అశాంతి నెలకొని వున్నది. మొన్న నెల్లిమర్లలో 29న జరిగింది. ఫైరింగ్ గురించి కాకుండా వేరే ఉద్దేశ్యం ఏదయినా కానివ్వండి. 20 ఏళ్ళుగా రెండు దశాబ్దాల కాలంగా కార్మికవర్గం యెడల ప్రభుత్వ వైఖరి యాజమాన్య వైఖరి చర్చించడానికి ఇష్టపడుతున్నారని దీనిద్వారా అర్థమవుతుంది. ఇంకో రెండు వాక్యాలు చదివి వినిపిస్తాను. 'యాజమాన్యంతోనూ, కార్మిక సంఘాలతోను చర్చలు జరపడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని కూడా ప్రభుత్వం ప్రయత్నించింది. మంచి ఉద్దేశ్యంతో వ్రాశారు. కానీ కార్మికులతో, యాజమాన్యంతో ఒకవేళ ఈ సమస్య పరిష్కార మయితే ఈ ఫైరింగ్ అయ్యేది కాదు. కాకుండా ఎవరయినా ప్రయత్నించవచ్చు. గౌరవ మంత్రిగారు ప్రయత్నించవచ్చు. కార్మిక మంత్రిగారూ ప్రయత్నించవచ్చు, మేమూ

ప్రయత్నించవచ్చు, జగన్మోహనరావుగారు చేయవచ్చు. ఎవరయినా ప్రయత్నించవచ్చు. అందరికీ హక్కు ఉంది. ఎవరయినా మంచికోసం అశాంతిని కలిగించకుండా, పరిశ్రమను తెరిపించడంకోసం ప్రయత్నం ఎవరుచేసినా హర్షించవలసినదే. కానీ దురదృష్టవశాత్తు ఈ ప్రయత్నాలు ఎటువైపునుండీ సక్సెస్ కాలేదు. కార్మికమంత్రిగారి ఛాంబర్స్‌లో ప్రతిపక్ష నాయకులను పిలిస్తే నేనూ, బొడేపూడి వెంకటేశ్వరరావుగారు, ఓంకార్‌గారు గత నెల 10వ తారీఖున సమావేశమయ్యాము. షుగర్‌మిల్స్ సాంబశివరాజు, లేబర్ ఆఫీసర్ అందరూ ఉన్నారు. సిన్సియర్‌గా ప్రయత్నించాము. ఆ రోజు మేము చెప్పినది వినివుంటే బాగుండేది. ఏదో ఒక పరిష్కారం కావాలని అన్‌కండిషనల్‌గా కార్మికులను పనిలోకి పోమ్మని అడిగాము. అదేవిధంగా మిల్లు తెరవమని యాజమాన్యాన్ని అడిగాము, మంత్రిగారూ అడిగారు. కానీ యాజమాన్యం తిరస్కరించింది. కార్మికుల్లో డిఫరెంట్ యూనియన్స్ ఉన్నాయి. అందరికీ ఒకే అభిప్రాయం ఉంటుందని అనుకోవడం లేదు. ఏదయినా జరగవచ్చు. పోయిన నెల 15వ తారీఖున జరిగిన సమావేశంలో యాజమాన్యం ఒప్పుకుని ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాష్ట్రంలో స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ వస్తుందనే భయం కలుగుతోంది ఇప్పుడు నంద్యాలలో కూడా ఏదో జరిగింది అవన్నీ నేను చెప్పదలుచుకోలేదు. మన ఒక మెంబర్ కరీంనగర్ జైలులో ఉన్నారని అన్నారు. ఈ విధంగా ఎన్నో ఇలాంటివి జరుగుతున్నాయి. ధర్మారావుగారూ, కార్మికమంత్రిగారు మరింత లోతుగా సమస్య పరిష్కారం చేసి కార్మికులఅశాంతిని పోగొట్టాలని కోరుతున్నాను. ప్రభుత్వం సరయిన సమయంలో స్పందించి ఈ విషయం బయటపడకుండా ప్రయత్నం చేసి ఉంటే ఇంతవరకూ వచ్చేదికాదని నా అభిప్రాయం. అడిషనల్ లేబర్ కమీషనర్‌పై హైకోర్టులో అఫిడవిట్ వేశారు. ఆయన ఒక రెస్పాండెంట్. ఒక వాక్యం చదువుతాను. బలవంతంగా కార్మికవర్గం హామీపత్రాలు వ్రాసి ఇస్తే తప్ప మిల్లు ఓపెన్ చేయరు అని మేము ఉన్న రోజున జరిగిన చర్చ అది. ఏదోవిధంగా చేయండి, అలా వ్రాయించవద్దు అని అన్నాము. లేబర్ కమీషనర్ ఏమన్నారంటే In reply to para 4 of petitioner's affidavit it is submitted that it is a fact that the Management insisted on an undertaking to be given by workers before resuming work . It is a general practice in any company where recognised Union is functioning that all matters will be discussed and settled with the recognised Union and individual undertakings from workers are not obtained. This is the sentence to quote. మీకు కావలసివస్తే పంపిస్తాను. ఇది అడిషనల్ లేబర్ కమీషనర్ ఇచ్చిన అఫిడవిట్. గవర్నమెంట్ కంటెన్షన్ కానివ్వండి. మిత్రులు కన్నా లక్ష్మీనారాయణగారి కంటెన్షన్ కానివ్వండి. కానీ మేనేజ్‌మెంట్ తాము చెప్పిన పద్ధతిలోనే పోవాలని అంటున్నది. మేము అన్‌కండిషనల్‌గా ఫ్యాక్టరీని తెరవాలని అన్నాము. ఆనాడూ అదే చెప్పాము. ఆనాడు చెప్పిన మాట గుర్తుచేస్తున్నాను. అవసరమయితే ప్రపంచంలో ఎక్కడికయినా అరగంటలో మాట్లాడవచ్చు. వారు మేనేజ్‌మెంట్‌తో మాట్లాడడానికి రెండురోజుల టైమ్ కావాలన్నా, ఎస్.టి.డి.లు, ఐ.ఎస్.డి.లు చాలా వచ్చాయి. ఇష్టమయితే ఎక్కడయినా మాట్లాడవచ్చు.

యాజమాన్యానికి కష్టం కలిగేపని నేను చెప్పలేదు. కార్మిక తగాదాలు చాలా ఉన్నాయి. అవన్నీ అడగలేదు. అన్‌కండిషనల్‌గా పనిలోకి వెళతాము. ఉత్పత్తి ప్రారంభించండి అన్న తరువాత అన్‌కండిషనల్‌గా ఓపెన్ చేయడానికి వారికి ఇష్టం లేదనేది మా ఎదుట మంత్రిగారి ఎదుట వారు చెప్పారు. తర్వాత మళ్లీ 10, 12, 15, 20 తేదీన గానీ కూర్చొని పరిష్కారం చేసుకొని ఉంటే ఈ ఫైరింగ్ అనేది వచ్చేది కాదు. ఇప్పుడు ధర్మారావుగారికీ, మాకు పని ఉండేది కాదు. అనవసరంగా ఇంత పెద్ద అల్లరి. 29వ తారీఖున 4 గంటలకు మా జిల్లా పార్టీ సెక్రటరీ కృష్ణంరాజుగారు, తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కలెక్టర్ వద్దకు వెళ్లారు. సిట్యుయేషన్ ఈజ్ డిప్పింగ్ అని చెప్పాలని అనుకుంటే కలెక్టరుగారు ఇంటర్వ్యూ ఇవ్వలేదు. How things are drifted. ఏదయినా ఫ్యాక్టరీ తెరవాలి. లక్ష్మీనారాయణగారు ఏలూరు సదస్సుకన్నా ముందు గుంటూరు నుండి ప్రకటన ఇచ్చారు. సాంబశివరాజు ఇచ్చారు. కార్మికులకు పనికావాలి. ఫ్యాక్టరీ తెరవాలని నిన్న కూడా ఏదో చర్చ జరిగిందని మావాళ్లు బయట చెప్తున్నారు. సెటిల్‌మెంట్ వైపుకి, ప్రయాణమవు తున్నారు అని అల్టిమేట్‌గా యూనియన్ రంగంలోకి వస్తుంది. వారితో సంతకాలు పెట్టించాలి. there must be a common understanding. ఈ ఫైరింగ్ వారెంటెడా, అన్ వారెంటెడా. దానికి జ్యుడీషియల్ ఎంక్వయిరీ కావాలి. If you go on to support. మా వల్ల నష్టం జరగలేదు. చాలా సమయం ఇచ్చాము. భాష్పవాయువు ప్రయోగించాము. లాఠీఛార్జీ చేశాము. గాలిలో కాల్పులు జరిపాము. కొట్టారు. తరువాత చనిపోయారు. అసలు ఫైర్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది. మన లక్ష్మీనారాయణ కార్మిక మంత్రిగా వచ్చిన తరువాత ఈ లాకౌట్ ఇల్లీగల్ అని నిషేధించారు. On whose side are you - on the side of workers or on the side of the Management? మానేజ్‌మెంట్ చేసిన లాకౌట్ ఎప్పుడైతే ఇల్లీగల్ అని నిషేధించారో You must argue on behalf of the working class. ఇక్కడ యాజమాన్యం 20 సంవత్సరాల నుండి ఎట్లా చేస్తున్నది బ్యాక్‌గ్రౌండ్‌కి వెళ్లి వాదించే దానికంటే ఘటన వరకే సంబంధం లేదు. అందుకని They have got into the background. I don't want to drag further. సార్, ఈ రోజు పరిష్కారం కావాలన్న అభిప్రాయంతో ఉంటే మిల్లు తెరవాలి. బి.ఐ.ఎఫ్.ఆర్.కి పంపించామంటున్నారు అక్కడ ఉన్నా తెరవవచ్చు కదా. మీరు తెరుస్తామని అన్నారు కదా? ఒకవేళ విల్‌ఫుల్‌గా అన్నారంటే పొరపాటు అని చెప్పవలసి వస్తుంది. When the issue is before B.I.F.R. and when it cannot be opened why you said to open the mill within one week? వన్‌వీక్ అని వ్రాశారు. మమ్మల్ని ఆయన ప్రక్కదారి పట్టించడానికి అయినా అయి ఉండాలి. మిల్లు తెరవాలి. కార్మికవర్గానికి పని దొరకాలి. ఉత్పత్తి పెరగాలి. వీటికి యాజమాన్యం ఎట్లా ఉన్నారనే పరిశీలన తీసుకోకపోతే యాజమాన్యం తరఫున బుల్లెట్ ప్రయోగించే పరిస్థితి ఈ ప్రభుత్వానికి వస్తుంది. It is more and more anti-Working Class Government. గవర్నమెంటుగా ముద్ర తీసుకొనే

పరిస్థితి ఈ ప్రభుత్వానికి వస్తుంది. అనేక సెక్షన్స్‌లో అనేక అనుమానాలు వస్తున్నాయి. గిరిజనులలో, పూరర్ సెక్షన్స్‌లో. నిన్న భద్రాచలంలో గిరిజనులపై ఏదో చేసే, రజనిగారు నిన్న ప్రస్తావిస్తే ధర్మారావుగారు ఎంక్వయిర్ వేస్తామని చెప్పారు. When they have been driven away by Police... ఎటుపోతోంది. Where we are going? How the Government is functioning? దీనివరకు లోతుగా ఆలోచించండి. తప్పు చేసినటువంటి ఆఫీసర్ని శిక్షించాలి. When it is not warranted... శిక్షించవలసి వస్తుంది. నేను కోరేది న్యాయ విచారణ కావాలి. అందరికీ తెలిసిన విషయమే కదా న్యాయ విచారణ ఎందుకని అశోకగజపతిరాజు అన్నారు. అందరికీ తెలిసినా సరే ఈ అంశం డిస్‌ప్యూట్ చేస్తున్నది గవర్నమెంటు కాబట్టి యాజమాన్యం తరఫున మీరు లేరు కాబట్టి లాకౌట్ ఇల్లీగల్ కాబట్టి, ఫ్యాక్టరీ తెరిపించాలి. అనే ఉద్దేశ్యం ఉంది కాబట్టి You must persuade the management to open it. ఆ ప్రయత్నం వైపు ప్రయాణం కాకుండా సమస్య ఇప్పుడే ఏదో లా అండ్ ఆర్డర్ 304 క్రింద డిస్కస్ చేస్తాము అంటే నాకు ఏమీ అభ్యంతరం లేదు. హోంమంత్రి ఇంతవరకే సమాధానం చెపుతారు. I can't compel him to answer all these things. Our labour Minister is present. He can intervene. Nothing wrong in it. పార్లమెంటులో అనేక విషయాలలో అనేకమంది ఇంటర్‌వెన్షన్ వస్తుంది. ఎందుకంటే ఇట్ ఈస్ ది జాయింటు రెస్పాన్సిబులిటీ ఆఫ్ ది గవర్నమెంటు. ఈ లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్‌కి కారణం ఏమంటే కార్మికుల అశాంతి. దానికి కారణం ఏమంటే మీరు అధికారంలోకి వచ్చిన తరువాత 1989 నుండి 25 నెలలు లాకౌట్‌లో ఉంది ఈ జూట్ మిల్లు గురించి చెపితే మీకు ఆశ్చర్యం వేస్తుంది. అక్కడ పనిచేసే వారి పి.ఎఫ్. ఖాతాకి జమకట్టవలసిన 2 కోట్ల 60 లక్షలు కట్టలేదు. దీతానికి సంబంధించి 10 లక్షలు సార్. 1992-93లో కార్మికుల దగ్గర నుండి 5 రూపాయల చొప్పున కోత కోసి ఒక కోటి రూపాయలు బాకీ ఉన్నారు. అలాగే గవర్నమెంటుకి యివ్వవలసినవి చాలా ఉన్నాయి. ప్రభుత్వ బ్యాంకులకు, సంస్థలకు కట్టవలసిన బాకీలు దాదాపు 11 కోట్లు ఉన్నాయి. మీరు కామన్ రెస్పాన్సిబులిటీ క్రింద ఆలోచించాలి. పరిశ్రమల మంత్రిగారు, హోంమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. ఇది ప్రభుత్వానికి బాకీ ఉన్న వాడు కార్మికవర్గం యొక్క పి.ఎఫ్. వాడుకొన్న వారు ఇ.ఎస్.ఐ. వాడుకొన్న వారు ఏమను కోవాలండీ. What right he has got to utilise? Why you have allowed when you are there or somebody else in the Government. గవర్నమెంట్ సమస్య ఇది. ఇదంతా చూస్తూవుంటే మాకు అర్థమయ్యేది ఏమంటే యాజమాన్యం చాలా పవర్‌ఫుల్‌గా ఇన్‌ఫ్లూయన్షియల్‌గా ఉండి అక్కడ ఉన్న అడ్మినిస్ట్రేషన్ మీద వత్తిడి తెచ్చి ఈ పరిస్థితి సృష్టించారు. మమ్ముల్ని కూర్చోపెట్టిన తరువాత 20 రోజుల తరువాత సమస్య పరిష్కారం కాని పరిస్థితి వచ్చింది. Whatever it is... నేను కోరుతున్నాను, హోంమంత్రి కానీ, లేబర్ మంత్రి కానీ పెద్ద మనస్సుతో యింటర్‌వీన్ కావాలి. If we are sincere let us open. ఈ విషయమై హైకోర్టు సిటింగ్ జడ్జితో వేసి నష్టపరిహారం ఇప్పించి వాళ్ళ పిల్లలకు చదువు నేర్పించి, ఉద్యోగాలు

ఇప్పిగావి ఏదైనా పరిష్కారం వైపు ఆలోచించకపోతే ఈ రోజు నెల్లిమర్ల ఇండస్ట్రీస్ మంత్రిగారు శ్రీ రాంభూపాల్ చౌదరిగారు చెప్పారు ఎ పి· స్టీల్స్, ఆర్ ఎఫ్ సి ఆల్కిన్స్ మొదలైన మూయడానికి సిద్ధంగా ఉన్నాయని, గుంతకల్ స్పిన్నింగ్ మిల్\, గురించి గత సమావేశంలో చర్చించాం. అలాగే అజాంజాహి మిల్స్ గురించి శ్రీ పురుషోత్తమరావుగారు మాట్లాడుతూ ఉంటారు ఇప్పుడు రాష్ట్రంలో దురదృష్టవశాత్తు చాలా ఫ్యాక్టరీలు ప్రైవేటువి కానీ, పబ్లిక్‌వి కనీ లేదా ఎ పి ఐ డి సి స్పాన్సర్ పై ఆధారపడినవి క్లోజ్ కావడానికి సిద్ధంగా ఉన్నాయి దీని ఎడల మనము స్పందించవలసిన పరిస్థితులు ఏర్పడు తున్నాయి స్పందించకపోతే ఇటువంటి సంఘటనలు చాలా వస్తాయి ఉద్యమాలు జరుగు తాయనే భావన నాకు ఉంది అందుచేతనే గౌరవమంత్రిగారు ఆ ఇన్సిడెంటు వరకు ఆలోచించండి ఈ రోజు యాజమాన్యంపై వత్తిడి తెచ్చి మిల్లు మామూలుగా తెరిపించ డానికి పట్టింపులకు పోకుండా We will also utilise our good offices. చాలామంది జైళ్ళలో ఉన్నారు ఇక్కడకు రావడానికి వీలు లేదు, మీరు వారిని పిలిచారు అయినా వారు కండిషనల్ బైల్‌లో ఉన్నారు ఒకరో ఇద్దరో ఇక్కడకు వచ్చి ఉండవచ్చు, వారితో మాట్లాడండి let us settle the issue. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం కాకుండా కార్మికవర్గం, ఉత్పత్తి, ఇవన్నీ సమిష్టిగా ఆలోచించకపోతే యాజమాన్యం తరఫున కాల్పులు కాల్చివేస్తే You will bear the brunt of it. జనరల్ కార్మిక **వర్గం అపార్థం తే**సుకొనే పరిస్థితి ఉంది మీరు కార్మిక వ్యతిరేక విధానం అనుసరించి యాజమాన్యం తరఫున వ్యవహరిస్తానంటే నేను ఏమీ చెప్పలేను If you want to show sympathy towards the working class and if you want a peaceful atmosphere to prevail... విజయనగరం, నెల్లిమర్ల, అలాగే భజరంగ్ వస్తుంది ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయి, అలాగే చక్కెర ఫ్యాక్టరీలు క్లోజ్ కావడానికి సిద్ధంగా ఉన్నాయన్న ఆవేదనతో నేను చెపుతున్నాను, కార్మిక అశాంతి వచ్చేపరిస్థితి దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేయాలి· ఈ జరిగిన తప్పు వారివైపు జరిగింది Let us stick to our guns. Let us be with open mind. మీరు హైకోర్టు జడ్జిచేత జుడీషియల్ ఎంక్వయిరీ ఆర్డర్ చేసి చర్యలు తీసుకోవాలి కార్మికులను అరెస్టు చేశారు అసలు టాడా క్రింద యాజమాన్యాన్ని అరెస్టు చేయండి తెల్లవారు జాము అయ్యేసరికి పరిష్కారమౌతుంది· You have got your own right. మీరు ఇల్లీగల్ లాకౌట్ అని ప్రకటన చేసిన తరువాత What guts he has got to function against you? Let him be put behind the bars. మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రయత్నం చేయాలని మంత్రిగారిని, కార్మిక మంత్రిగారిని ఇతర పెద్దలను Above partylines I am requesting through you to solve the problems. ఆ విక్టిమ్స్‌ని ఏదో ఆదుకోవడానికి చేసి ప్రభుత్వం తరఫున మీరు చేయాలి అది ఎనౌన్స్ చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను

12 20 శ్రీ బి వెంకటేశ్వరరావు.- అధ్యక్షా, ఇక్కడ ఉన్న అధికారులు, అనధికారులు,
మ శాసనసభ్యులు, ప్రభుత్వం కూడా ఆలోచించి కొన్ని నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం

ఉంది. ఓపెన్ మైండ్‌తో వుండమని మనవిచేస్తూ, ముఖ్యంగా నెల్లిమర్ల జూట్‌మిల్ కార్మికులపై జరిగిన కాల్పుల విషయమై చాలా వివరాలు వచ్చాయి. దానికి సంబంధించిన మంత్రిగారు మాకు జవాబు యిచ్చారు. బి.ఐ.ఎఫ్.ఆర్. డబ్బులు తీసుకుని లాభాలు పొందుతున్న విషయాన్ని నేను సోదాహరణంగా చెప్పగలను. మీరు ఓపెన్‌మైండ్‌తో ఆలోచించండి. నెల్లిమర్ల జ్యూట్‌మిల్ యాజమాన్యం లాభసాటిగా నడుస్తున్నదే. అది ఏ రకంగా కార్మికుల పొట్టకొట్టి, ప్రావిడెంట్ ఫండ్ వగైరాలను, అప్పులతోసహా ప్రభుత్వం దగ్గర తీసుకుని లాభాలు పొందడాన్ని శ్రీ నాగేశ్వరరావుగారు చెప్పారు. ఆ విషయాలను నేను అడగను. గత శీతాకాల సమావేశంలో కార్మికశాఖ మంత్రిగారు తానిచ్చిన వాగ్దానం మేరకు ప్రతిపక్షనాయకులతో, యాజమాన్యంతోనూ, దానితోబాటు కార్మికనాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. దానికి నేను కూడా వెళ్ళాను. ఆ వివరాలు సభ్యులు చెప్పారు. అప్పుడు అక్కడ ఆఫీసరు ఎంత అహంభావ పూరితంగా సమాధానం యిచ్చారో పెద్దలు సాంబశివ రాజుగారికి తెలుసు. ఆయన చాలా పొలైట్‌గా మాట్లాడతారు. మేనేజరుని మేము లాకౌట్ ఎత్తి వేయమని చెప్పాం. వారి యజమాని విదేశాల్లో ఉన్నారన్నారు. కమ్యూనికేషన్స్ ఎంతో ఎక్కువగా ఉన్న ఈ రోజుల్లో ఈ దేశమైనా విదేశమైనా వారితో మాట్లాడి సంప్రదించి ఓపెన్ చేయమని మేమందరం చెప్పాం. మంత్రిగారు కూడా చెప్పారు. 12వ తేదీన సమావేశానికి రమ్మన్నాము. దానికి కూడా వారు రాలేదు. యాజమాన్యానికి సరెండరు అయ్యారని కాదు. మీరు నిషేధించిన తరువాత ఎత్తి వేయకుండా వున్నారు. మరి అలాంటి వారిని అరెస్టు చేశారా? వారిని ప్రాసిక్యూట్ చేయవలసిన అవసరం లేదా? కార్మికులు వైలెట్ చేశారని అంటున్నారు. గవర్నమెంటు నిషేధించిన తరువాత, లాకౌట్ ప్రకటించడానికి వీలులేదని చెప్పిన తరువాత కూడా వాళ్ళు అలా చేస్తే మీరు ఏరకంగా చర్య తీసుకోకపోవడం శోచనీయం. 12వ తేదీన కాల్పులు జరిగిన తరువాత ప్రభుత్వం తరఫున ఎటువంటి యాక్షను తీసుకున్నారు? కార్మిక అనుకూల విధానాలు అవలంభించి వుంటే పరిణామాలు వేరుగా వుండేవి. అలా కాకుండా యిప్పుడు రెచ్చగొట్టబడం జరిగింది. కార్మిక శాఖ తరఫున కమీషనరు, హైకోర్టు స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత కార్మిక వర్గాన్ని చీల్చి వేయడానికిగాను పనిగట్టుకుని, అండర్‌టేకింగ్ యివ్వమని ప్రోత్సహించి, సెంట్రల్ గవర్నమెంటు నుంచి అప్పులు యిప్పించి కొంతమందిని చేరదీసి, మీ నాయకత్వాన్ని మార్చుకోండి అని యాజమాన్యం ప్రకటించింది. దానికి అనుకూలంగానే ఇక్కడ ఉన్న నాయకులు కొందరు ప్రయత్నించడం ఫలితంగా, ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని వ్యక్తం అవుతోంది. ఆనాడు మేము చెప్పాం. మీరు అన్‌కండీషనల్‌గా పనిచేయండి. మేము తరువాత మాట్లాడతామని. అయినా యాజమాన్యం ఎటువంటి చర్యా తీసుకోలేదు. వస్తామన్న మేనేజ్‌మెంట్ చర్చలకు రాలేదు. ఈ రాష్ట్రప్రభుత్వమూ, యాజమాన్యం కూడా కార్మికుల పట్ల ఉదాసీనత వహించింది. ఒకప్పుడు బ్రిటిష్‌వారు అవలంభించిన వైఖరికే మనం అంతా పోట్లాడాము. కానీ యిప్పుడు కార్మికుల పట్ల యాజమాన్యం ప్రవర్తనపై ప్రభుత్వం ఎటువంటి చర్యా చేపట్టకపోవడం అన్నీ కూడా కార్మికవర్గాల చీల్చి వేసే ప్రయత్నం కాక మరేమిటి? ఏడు నెలల పాటు ఆకలి మంటలకు తట్టుకున్నారు. ఇక యిప్పుడు చివరి దశకు వచ్చారు. ఈ స్థితిలో ఈ కాల్పులు జరిగాయి. ఇందులో చాలా వివరాలు ఉన్నాయి.

వాటితోక్క నేను పోను. కలెక్టరుగారు అక్కడికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్నారు. జాయింట్ కలెక్టరు, యస్.పి.గారూ అందరూ కూడా సంఘటనా స్థలానికి దగ్గరలోనే ఉన్నారు. 2,500 మంది కార్మికులు వచ్చి రైల్వే ట్రాక్‌మీద కూర్చుంటే పై అధికారులకు తెలియదు అనడం అసంబద్ధమైన విషయం. 29న కాల్పులు జరిగిన అనంతరం ప్రతిపక్ష నాయకులు 30వ తేదీన గౌరవనీయ ప్రతిపక్షనాయకులు వెళ్ళారు ఆ తరువాత 31న తేదీన నేను కూడా వెళ్ళాను. వూర్లోకి వెళ్ళి మరణించిన వారి కుటుంబాలను కూడా సందర్శించాము. అప్పుడు వాళ్ళు చెప్పారు కనీసం కలెక్టరుగారైనా మాకు తొందరలో ఫ్యాక్టరీ ఓపెన్ చేయిస్తామని ఒక్కమాట చెప్పినా చెప్పినా మేము తప్పకుండా అక్కడ నుండి వెళ్ళిపోయే వారం కానీ వారలా చేయలేదన్నారు. కనుక ఈ ప్రభుత్వం, ఈ అధికార యంత్రాంగం ఈ విషయంలో ఎందుకు యాజమాన్యానికి వంత పాడడం జరిగిందో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. కాల్పులకు అదనపు యస్.పి వెళ్ళారు. పరిస్థితులు విషమించాయని అక్కడే వున్న ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నెల్లిమర్లకు మండల రెవెన్యూ ఆఫీసరు చెప్పడంతో అతను కాల్పులకు ఆదేశాలు యివ్వడం జరిగింది. ఆనాటి బాధ్యతారహిత వారి ప్రవర్తన వల్ల 5గురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది మరి యిందుకు కారణభూతులైన వారిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటోంది? యాజమాన్యంతో ప్రభుత్వ యంత్రాంగానికి లాలూచీ లేకపోతే యిలా జరుగుతుందా? అక్కడి కార్మిక నాయకుడైన ప్రసాద్ అనే వ్యక్తిని దారుణంగా కాళ్ళూచేతులూ విరిచేసి తిరిగి పనికి రాకుండా చేయమని ఆదేశించారట. అలా రెచ్చగొట్టి అక్కడ 300 మంది సాయుధ పోలీసులను దించారు. ఆడపోలీసులు లేరు. కార్మికుల్లో ఆడవాళ్ళు ఉన్నా కూడా, విచక్షణా రహితంగా అందరినీ పోలీసులు కొట్టడం జరిగింది. వాళ్ళల్లో 70 సంవత్సరాల ముసలి వాళ్ళు కూడా వున్నారు. వారితో సహా

12.30 అందరినీ విచక్షణారహితంగా హింసించడం జరిగింది. ఒకవైపున ప్రభుత్వం పరిష్కారం

మ. చేయలేదు. యాజమాన్యం మొండిగా ఉంది. ఆకలితో చచ్చే దానికంటే అక్కడ కాల్పులలో చనిపోయినారు, బులెట్లుతో చనిపోయినారు. హక్కులకోసం పోరాడితే ఆడవాళ్ళను 70 ఏళ్ళ ముసలివాళ్ళతో సహా కొడితే వాళ్ళ వీపులు హొంగి ఉన్నాయి. ఆడవాళ్ళను మగ పోలీసులు బూటుకాలితో తన్నారు. శ్రీ నల్లి ముత్యాలనాయుడు అనే కార్మికుడు చచ్చి పోయినాడు. భర్త చనిపోతే భార్య శవంమీద పడి ఏడుస్తూ ఉంటే పట్టి కాళ్ళతో తన్నడమే కాకుండా గొడ్డును బాధినట్టు బాదారు. ఈ తరహా ఏమి తెలియచేస్తున్నది అని నేను అడుగుతున్నాను. జరజాపపేట కార్మికులు 6 వేల మందిలో 1700మంది పనిచేస్తున్నారు. ఈ ఊరిలో ముగ్గురు కార్మికులు చనిపోయినారు. ఒక విద్యార్థి బస్సు దిగి జరిగిన విషయం చూడడానికి వస్తే అతను చంపబడ్డాడు. కాల్పుల్లో చనిపోయినవారు మొత్తం 5గురు. ఒక కార్మికున్ని బాయినెట్‌తో పొడిస్తే పేగులు బయటకు వచ్చినాయి. ఉదాహరణకు చెబుతున్నాను. అత్యంత దారుణంగా చంపబడ్డారు. అక్కడికి ప్రతిపక్ష నాయకులు వెళితే కాస్త పోలీసు నిర్బంధ విధానం సడలించింది. నెల్లిమర్ల నుంచి ఆయన వెళ్ళలేదు. ఎక్కడైతే జనం ఎక్కువ చచ్చారో అక్కడకు వెళ్ళలేదు. నేను తెల్లవారి వెళ్ళాను. అక్కడ పోలీసు క్యాంపులు ఎట్లా ఉంటాయో పోలీసు నిర్బంధాన్ని కనీసం మంచినీరు రాకుండా చచ్చిపోయిన శవాల్ని చూడలేకుండా పోయింది. విజయనగరం పోతూ ఉంటే నెల్లిమర్ల

పోలీసులు వాళ్లను అపుచేసి పోలీస్ స్టేషన్ లాకప్‌లో పెట్టారు. ఈ సంఘటన చర్యలు అన్నీ ఏమి తెలియచేస్తున్నాయని నేను అడుగుతున్నాను. నేను ఆసుపత్రికి వెళ్లినాను. వాళ్లకి అక్కడ కార్మికుల వీపులు పగలగొట్టబడ్డాయి. చేతులు పోయి ఉన్నాయి ఇనుప మంచాలపై గొడ్డును కట్టి వేసినట్లు గొలుసులతో మంచాలకు కట్టివేసినారు. చరిత్ర తెలిసిన కాంగ్రెసు వాళ్లు ఇక్కడ ఉన్నారు. మోప్లా తిరుగుబాటు అని చెప్పి, ట్రావెన్‌కూర్, కొచ్చిన్ సంస్థానంలో మోప్లా ఉంది. మోప్లా అంటే అత్యధికభాగం ముస్లీమ్‌లు ఉన్నారు. జమిందారీ దోపిడీకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తే వాళ్లను తీసుకొనివెళ్లి కాళ్లకు చేతులకు కట్టి బళ్లారి జైలులో పిట్టలను కాల్చిననట్లు కాల్చి చంపారు. వాళ్లకి మీకు తేడా ఏమిటని నేను అడుగుతున్నాను. ఇనుప మంచానికి చేతులను గొలుసులతో గొడ్లను కట్టివేసినట్లు కట్టివేశారు. ఇంతకంటే సిగ్గులేటు ఏమిటి. దీనికి వ్యతిరేకంగా మనం పోట్లాడలేదా అని నేను అడుగుతున్నాను. ఆ రకమైన పద్ధతులు అనుసరించారు. అక్కడ ఉన్న మమూలు పోలీసు ఉద్యోగిని అడిగితే పై వాళ్లు చెప్పారు. మేము చేయగలిగింది ఏమీ లేదు అన్నారు. నేను వెళ్లిన కాసేపటికి శ్రీ జగన్మోహనరావు, వ్యవసాయశాఖామాత్యులు, మాజీ కార్మిక మంత్రి శ్రీ పి. జనార్థనరెడ్డిగారు వచ్చినారు. వాళ్లు వచ్చిన తరువాత మాత్రమే గొడ్లకు పలుపును వదిలిపెట్టినట్లు ఆరకంగా వాళ్లను వదిలి పెట్టారు. ఈ చర్యలు అన్నీ ఏమి తెలియచేస్తున్నాయి అని నేను అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, మామూలుగా ఆ సబ్జెక్టు మీద చెప్పవచ్చు వారిని నేను కాదు అనడం లేదు. మరి దానిని మసిపూసి మారేడు కాయ చేయడం బాగుండదు. సానుభూతి అందరికి ఉంది. అలాంటి సంఘటనలు జరగకూడదు. కాని నేను బోడేపూడి వెంకటేశ్వరరావును అడుగుతున్నాను. పశ్చిమ బెంగాల్‌లో కుమారి మమతా బెనర్జీని, ఎం.పి. ఆడమనిషిని గొడ్డును బాదినట్లు విరగగొట్టారే మరి. అతి భయంకరంగా సృష్టిస్తున్నారు ఎందుకు, జరగడం పొరపాటు కానీ అతి భయంకరంగా మీరు మాట్లాడవద్దు. తప్పులు అందరిలో ఉన్నాయి. మరి టంగుటూరులో కాల్పుల సంఘటన రైతుల మీద. పశ్చిమబెంగాల్ సంఘటన. కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం చేసిన అరాచకత్వం అది. కాస్త సౌమ్యంగా చెప్పండి. అక్రమం, అన్యాయం అని చెప్పకండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, కుమారి మమతా బెనర్జీని కొట్టారు. ఆ సంఘటన తప్పు కాని కుమారి మమతా బెనర్జీగారి ఇన్సిడెంటు అయిన తరువాత అక్కడ జరిగినటువంటి చౌరంగి ఎన్నికలలో కాంగ్రెస పార్టీ ఓడిపోయింది. అది ప్రజలు ఇచ్చిన తీర్పు. రేపు మీ మీద కూడా ఇస్తారు. People have given the Judgement. Let us wait. Wait for that.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, కుమారి మమతా బెనర్జీ పైన్యాయాన్ని వేసుకొని సెక్రటేరియట్‌ను ముఖ్యమంత్రిగారి ఆఫీసును ఘేరావుచేయడం చట్టబద్ధమా? కానీ సమస్య ఏమిటంటే పశ్చిమబెంగాల్ వాళ్ళుచేస్తే తప్పు నేను కాదు అనడం లేదు. వేశారా లేదా అనేది

తెలుసుకోకుండా ఏదో ఒక ముడి పెట్టి చెబుతున్నారు. శ్రీమతి రాజకుమారిగారు నాతోబాటు ఉంటే 70 ఏళ్ల ముసలివాళ్లను కొట్టిన దెబ్బలు చూస్తే ఏమి అనేదో నాకు తెలియదు. మన ప్రభుత్వ వైఖరి ఎటు పోతుంది. మాది కార్మిక వర్గం అనుకూలం అంటున్నాము. శ్రీ రోశయ్యగారికి తెలుసు. మీరు మేము అందరకం కూడా ఆనాడు బ్రిటిషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోట్లాడం వేళ్లు.. అనుసరించిన పద్ధతులు ఏమిటి, ఏరకమైన పద్ధతులు అని నేను అడుగుతున్నాను. పైగా కార్మిక వర్గాన్ని చీలదీయడానికి కోసం అక్కడ పోటీ యూనియన్ పెట్టి వాళ్లకు అప్పులు ఇప్పించి ఆ పని చేస్తూ ఉంటే కడుపు మండి ఏడునెలల పాటు ప్రభుత్వ నిషేధాజ్ఞలు కూడా ఉల్లంఘించి యాజమాన్యం చేయకుండా ఉంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేకుంటే, ఆ రకంగా దారుణంగా కొట్టడం ఏరకమైన న్యాయమని నేను అడుగుతున్నాను. ఇది ఒక్కటే కాదు అనేక మిల్లుల పరిస్థితి అలాగే ఉంది. రాయలసీమ పేపరు మిల్లులో కాల్పులు జరిగే అంత పరిస్థితి వచ్చింది. గుంతకల్లు స్పిన్నింగు మిల్లు, అజంజాహి మిల్లు మామూలుగా అశాంతి రాష్ట్రమంతటా అలుముకొని ఉన్నది. 37 పరిశ్రమలు మూతపడ్డాయి. మనకు చీమ కుట్టినట్టుకూడా లేదు. మన ప్రభుత్వం స్పందించాలి. ఈ కార్మిక అశాంతిని తీర్చాలి. నిన్న మొన్న దాకా లాభాలు వచ్చినాయి ఎట్లా నష్టాలు వచ్చినాయి. అనేక పరిశ్రమలు బి.ఐ.ఎఫ్.ఆర్. క్రిందకు పోయి మళ్లా అప్పులు తీసుకొని కొత్త పరిశ్రమలు అనేకం ఉన్నాయి. కోటానుకోట్ల రూపాయలు వందలు కోట్ల రూపాయలు ఈ పారిశ్రామిక యజమానులు ప్రభుత్వాన్ని మోసగించి, ప్రజలను మోసగించి కళ్లలో దుమ్ముకొట్టి కోట్లరూపాయలు సంపాదించిన వారిపైన మీ మెతక వైఖరి ఏమిటి అని నేను అడుగుతున్నాను. ప్రభుత్వం అనవసర ప్రతిష్టకు పాకులాడకుండా దయచేసి న్యాయ విచారణ జరిపించడం దానితోబాటు వెంటనే అన్‌కండిషనల్‌గా కార్మిక వర్గానికి గాని యాజమాన్యానికి గాని ఏ కండిషన్ లేకుండా అన్‌కండిషనల్‌గా మిల్లు తెరిపించండి. కార్మిక శాఖామాత్యులు గుంటూరు నుంచి ఈ ఇన్సిడెంటుకు స్పందించి వెంటనే మిల్లును ఫిబ్రవరిలో తెరిపిస్తాను అన్నారు. ఇప్పుడు బి.ఐ.ఎఫ్.ఆర్. అంటున్నారు. నాకు అర్థం కావడం లేదు. మీ కార్మికవర్గ వైఖరి ఏమిటని నేను అడుగుతున్నాను. దయచేసి యాజమాన్యం పైన కఠినమైన చర్య తీసుకోండి. ఏరకమైన కక్షా సాధింపు వైఖరికి పోకుండా వెంటనే కార్మికులను ఆదుకోమని విజ్ఞప్తిచేస్తున్నాను. న్యాయ విచారణ జరిపించండి ఎవరు తప్పు చేస్తే వారికి శిక్ష విధిస్తారు. హైకోర్టు సిటింగు జడ్జిచేత న్యాయవిచారణ జరగాలి. దానితో బాటు అన్యాయంగా చనిపోయిన కార్మికులకు లక్ష రూపాయలు ఇప్పించండి. లక్ష రూపాయలు పెద్ద సమస్య కాదు. కోటి రూపాయలు సంపాదించిన యాజమాన్యంపైన విధించి లక్ష రూపాయలు చొప్పున చనిపోయిన 5 గురు కార్మికులకు ఇప్పించండి. గాయపడ్డ వాళ్లకు కనీసం కుటుంబంలో ఒకరికైనా ఉద్యోగం ఇప్పించండి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మొత్తం సంఘటనకు బాధ్యులైన వారిపైన చర్య తీసుకోవాలంటే హైకోర్టు సిటింగు జడ్జితో న్యాయవిచారణ జరిపించాలి. ఇప్పటికి కక్ష సాధింపు చర్యలు మూకుమ్మడిగా అరెస్టులు చేస్తున్నారు. కాల్పులు సమర్థించుకోవడం కోసం తప్పుడు కేసులు పెడుతున్నారు. నిజంగా ప్రభుత్వం కార్మికవర్గం అనుకూలం అయితే బాధ్యతా రహితంగా వ్యవహరించినటువంటి జిల్లా యంత్రాంగంపైన చర్య తీసుకోవాలి. 2,500

కార్మికులు బయటాయించి రాస్తారోకో చేస్తూ ఉంటే బాధ్యత కల్గిన అధికారి కలెక్టరుగారు వచ్చి చెబితేనే ఊరుకొంటాము అని అన్నారు. కలెక్టరుగారు ఎందుకు వెళ్లలేదని నేను అడుగుతున్నాను యాజమాన్యంతో మిలాఖత్ అయినట్లు కనబడుతుంది అందుకని మంత్రివర్గాన్ని శాసనసభ్యులు అందరిని అధికార శాసనసభ్యులను కోరుతున్నాను. కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరించకండి మీరు కార్మికులకు అనుకూలం అనే విధానాన్ని అనుసరించండి. కార్మికులు తప్పుచేస్తే సమర్థించమని నేను అడగడం లేదు. కాబట్టి మీరు నిజాయితీని రుజువుచేసుకోవాలంటే కఠిన చర్యలు తీసుకోమని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు – అధ్యక్షా, చాలా విషయాలు తోటి సభ్యులు ఇదివరకే చెప్పడం జరిగింది. కేవలం పార్టీపరంగా డిమాండ్లు చెప్పి ముగిస్తాను అధ్యక్షా, ఇది ఆరువేల మంది కార్మికులకు సంబంధించిన విషయం లాకౌట్ కాకముందు, లాకవుట్ అయిన తరువాత, ఇల్లీగల్ లాకవుట్‌గా డిక్లేర్‌చేరసిన తరువాత ఎన్నో సందర్భాలలో యాజిటేషన్లు జరిగాయి. చివరకు అక్కడ ఫైరింగు జరపడం జరిగింది. దాని తరువాత ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఏవిధంగా ఇచ్చిందో దానికి జవాబు మాత్రమే ఉంది. ఇది ప్రధానమైన అంశం కాదు. గతంలో ప్రభుత్వం మేనేజిమెంటుతో కాని కార్మికులతో కాని ఎన్నో సందర్భాలలో చర్చించడం జరిగింది ఇల్లీగల్ లాకవుట్‌ను డిక్లేర్ చేసిన తరువాత ప్రభుత్వానికి సంబంధించిన మంత్రులు ఆ మేనేజిమెంటుతో చర్చించినట్లు వార్తలు చూశాము. అది ఏవిధంగా లీగల్‌గా అవుతుందో వీరు ఏ విధంగా చర్చించారో ఇవన్నీ చూస్తే అక్కడున్నటువంటి యూనియన్‌మీద ఆధిపత్యాన్ని పొందడంకోసం చేసినటువంటి ప్రయత్నంలో, ఆ పరంపరలోని ఇటువంటి హింసాయుత సంఘటనలు జరిగినట్లుగా కనిపిస్తున్నది. అవేమీ చెప్పలేదు. ఈనాడు శాసనసభలో చేసినటువంటి చర్చ కాని ప్రభుత్వం ఇచ్చే జవాబు కాని 6 వేలమంది కార్మికుల పాలిట ఉరితాడుగా మారడానికి వీలు లేదని మనవిచేస్తున్నాను. ఈనాడు కేవలం ఈ చర్చలు చేసినంత మాత్రాన, మేమంతా ఇంత పకడ్బందీగా ఈ చర్య తీసుకోండి, ఆ చర్య తీసుకోండి అని చెప్పినంత మాత్రాన ఇది కాదు. అదంతా పూర్తిగా ప్రభుత్వంమీద ఆధారపడిన విషయం. సంబంధిత కార్మికశాఖ మంత్రిగారు, మంత్రి శ్రీ సాంబశివరాజుగారు చర్చలు చేస్తున్నారు. శ్రీ సాంబశివ రాజుగారు ఇదివరకే అందులో మునిగి ఉన్నారు. చర్చలు చేస్తున్నారు. ఏవో కొన్ని భేధాభిప్రాయాలు ఉండవచ్చు. వీరు చేసినందువల్ల కొంత వ్యతిరేకత రావచ్చు. అయినప్పటికీ వీరందరు ఖచ్చితంగా కూర్చొని ఆలోచిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. కాని ఇంకా యాజిటేషనుద్వారానో లేకపోతే ప్రభుత్వంలో ఏమాత్రం చిత్తశుద్ధి లోపించినా ఇది తీవ్రమైన పరిణామాలకు పోతుంది, ఈ 6 వేల మంది కార్మికుల ఉపాధి కల్పన కోల్పోయే ప్రమాదం ఉందని మనవిచేస్తున్నాను. ఎన్నో సందర్భాలలో 304లలో ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. దాదాపు 10 కి పైగా సంఘటనలు జరిగాయి. లాకవుట్ ఇల్లీగల్‌గా డిక్లేర్‌చేసిన తరువాత ఆ కార్మికులు నెల్లిమర్లలోనే కాకుండా హైదరాబాద్‌లో కూడా యాజిటేషను చేయడం జరిగింది. నిన్న సందర్భాలలో యాజిటేషన్లు చేస్తూ ఉంటే

ప్రభుత్వపరంగా ఏ ఒక్క చర్య కూడా తీసుకోలేదు. మీరు ఏదో ఒక ఎమికబుల్ సొల్యూషన్‌కు వచ్చినట్లయితే లేక చర్చలు ఫలితంగా కొంత ఆశాభావం కార్మికులకు మీరు కలిగించినా ఈ ఫైరింగుకు దారితీసేది కాదు. కేవలం ప్రభుత్వం నిర్లిప్తంగా ఉండటం వల్లనే ఈ ఫైరింగు సంఘటన జరిగిందని మనవిచేస్తున్నాను. ఈ పోలీసు ఫైరింగు మీద జుడీషియల్ ఎంక్వయిరీ పెట్టించండి. ఆ జుడీషియల్ ఎంక్వయిరీలో లాకవుట్ డిక్లేర్ అయిన తరువాత వేరుచేస్తున్నటువంటి యాజిటేషన్ను దానికి ప్రభుత్వ స్పందన కూడా ఆ టరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో ఉండాలి. ఆ జుడీషియల్ ఎంక్వయిరీలో అది ఇన్‌క్లూడ్ చేసిన తరువాత ఆనాటి పోలీసు ఫైరింగుకు సంబంధించిన అధికారులను ఖచ్చితంగా సస్పెండు చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం వైఫల్యం కావచ్చు ఇది. ఈనాడు మేము ప్రభుత్వాన్ని రాజీనామా చేయమని అంటే వెంటనే రాజీనామా చేసే ప్రసక్తి లేదు. అమానుషంగా చేసిన పోలీసు ఫైరింగులో ఐదుగురుకార్మికులు బలైపోయారు. మీరు ఏదో టియర్ గ్యాస్ అన్నారు. లాఠాఛార్జి అని ఎన్నో చెప్పారు. పోలీసువారికి ఓపిక నశించిపోయి విధిలేని పరిస్థితులలో ఫైరింగు చేసారని చెప్పారు. కార్మికులకు కూడా ఓపిక నశించిపోయింది. ఎన్నో సందర్భాలలో వీరు యాజిటేషను చేసారు. ధర్నాలు చేసారు. హైదరాబాదులో కూడా ధర్నాలు చేశారు. అవన్నీ మీరే చెప్పారు కాని ఎమికబుల్ సొల్యూషను మీరు ఆలోచించకుండా మీరు అమానుషంగా ఫైరింగుచేసి కార్మికులను పొట్టన పెట్టుకొన్నారు. కనుక ఖచ్చితంగా దానికి సంబంధించిన అధికారులను సస్పెండు చేయాలని మనవిచేస్తున్నాను. ఆ చనిపోయినటువంటి కుటుంబాలకు లక్ష రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియాతోబాటు వారి కుటుంబసభ్యులకు ఉపాధి కల్పన కలుగజేయాలి. ఆ ఫ్యాక్టరీని మీరు ఎలాగ ఓపెన్ చేయబోతున్నారు? కార్మికులకే అప్పగిస్తారా? ఏమి చేస్తారో ప్రభుత్వం ముందు ఆలోచించుకోవాలి. అక్కడున్న మంత్రులలో పరస్పర వైరుధ్యం ఉంది. ఒక అవగాహన లేదు. ఒక మంత్రి ఒకటి అంటే ఇంకొక మంత్రి ఒకటి అంటున్నారని పత్రికలలో వార్తలు వచ్చాయి. మీరు ప్రభుత్వపరంగా ఒక అవగాహనకు రండి. మంచి బుద్ధితో ఆ ఫ్యాక్టరీని మేము ఖచ్చితంగా పున:ప్రారంభిస్తామనే ఆలోచనకు మీరు వస్తే సంబంధిత అధికారులతో, మేనేజిమెంటుతో ఆలోచించి చేయవచ్చు. లేకపోతే ప్రభుత్వపరంగా ఈనాడు మేనేజిమెంటుమీద కూడా చర్య తీసుకొని మీరు ప్రారంభించవలసిన అవసరం ఉంది. ఇప్పుడు మీరు కొత్తగా ఫ్యాక్టరీలు ఓపెన్ చేసే ప్రసక్తి లేదు. ఉన్న 6 వేల మందికి ఉపాధి కల్పన ఊడగొడతే అది బాగుండదు. మీరు చిత్తశుద్ధితో, మంచి మనసుతో ఆలోచిస్తేనే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. యాజిటేషనుద్వారా కాని లేక మేము ఇచ్చినటువంటి 304తోనో అవుతుందని కాదు. వీటిని ఆసరాగా చేసుకొని మళ్లీ కార్మికులకు అన్యాయం చేయడమో లేక మేనేజిమెంటుకు ఫేవర్‌గా పోయే ప్రమాదం కూడా గతంలో ఎన్నో సందర్భాలలో చూసాము. ఆవిధంగా కాకుండా సామరస్యంగా ఈ సమస్యను పరిష్కారం చేయాలని మీద్వారా ప్రభుత్వానికి నేను విన్నవించుకొంటున్నాను.

శ్రీ టి. గురునాథరావు:– అధ్యక్షా, గత నెల 29వ తేదీన విజయనగరం జిల్లాలోని నెల్లిమర్ల జూట్ ఫ్యాక్టరీ దగ్గర అనుకోని సంఘటన ఊహించనటువంటి సంఘటన జరిగింది. దానిని గురించి ప్రభుత్వం కూడా తెలియపరిచింది. ఆ రోజున జరిగినటువంటి

సంఘటన పూర్వాపరాలు నాముందు మాట్లాడినటువంటి సభ్యులు కొన్ని విషయాలు క్లుప్తంగా మనవిచేశారు. 29వ తేదీన ప్రసాద్ అనే ఐ.ఎఫ్.టి.యు. కార్మిక నాయకుడి నాయకత్వంలో రైల్ రోకో ఉద్యమం చేబట్టి సుమారు 10 గంటలపాటు అటు హౌరా నుంచి విశాఖపట్నం వెళ్ళే ట్రెయిన్సును, విశాఖపట్నం నుంచి హౌరా వెళ్ళే ట్రెయిన్సును ఆపి వేయడం జరిగింది. వేలాదిమంది ప్రయాణీకులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్న సందర్భంలో సమయం చూసి అక్కడున్నటువంటి జిల్లా యంత్రాంగం అంతా వారి న్యాయమైన కోర్కెల గురించి చర్చలకు రమ్మని చెప్పారు. మీరు తెలియజేసే నిరసన గంట, రెండు గంటలు అయితే సమంజసంగా ఉంటుంది. రోజుల తరబడి రైల్ ట్రాక్‌మీద చేస్తే అనేక వేలమంది ట్రెయినులో ప్రయాణించే ప్రయాణీకులకు, రోడ్డు ప్రయాణీకులకు, సామాన్య జనజీవనానికి ఇబ్బంది కలుగుతుంది. ఈ సమస్య సున్నితమైన సమస్య. మీరు తెలియజేసిన నిరసనను ప్రభుత్వానికి తెలియజేస్తాము అని జిల్లా యంత్రాంగం వారికి తెలియజేసినా దానికి వారు అంగీకారం తెలియపరచక మేము చేసే ఈ కార్యక్రమం పూర్తిగా కొనసాగవలసిందేననే ఉద్దేశంతో చేశారు. అక్కడున్నటువంటి కార్మిక నాయకులు జిల్లా కలెక్టరు ఇచ్చిన ఆదేశాలను ఖాతరు చేయకుండా కలెక్టరు కార్యాలయానికి చర్చలకు రమ్మని కబురు పంపించినా రాకుండా అక్కడ ఆ కార్యక్రమం కొనసాగించడం వల్ల అక్కడ లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఏర్పడింది. సాయంత్రం సుమారు 5–30, 6 గంటల ప్రాంతంలో అక్కడ జరిగే పరిస్థితిని చూసి జిల్లా కలెక్టరు జాయింటు కలెక్టరును, ఎస్.పి ని. పంపించి వారికి ఉన్నటువంటి ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియపరచమని. అక్కడ సమస్యను చాకచక్యంగా పరిష్కారం చేయమని కోరడం జరిగింది. వారు అక్కడికి వెళ్ళి మాట్లాడితే నెల్లిమర్ల ప్రభుత్వమే దిగిరావాలి., ఇక్కడకు వారు వచ్చి లిఖితపూర్వక మైన హామీ ఇస్తేనే తప్ప ఈ ఉద్యమం ఆగదు అనే ఉద్దేశంతో ముందు ఊహించినటువంటి, ముందు అనుకున్నటువంటి ప్రకారంగా వారు ఆ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గంటల తరబడి జరుగుతున్నటువంటి సంఘటనలు, సామాన్య ప్రజలకు జరుగుతున్నటువంటి అసౌకర్యం చూసి అక్కడ రైల్వే ట్రాక్‌ను క్లియర్ చేయాలనే ఉద్దేశంతో పోలీసువారు ఆ కార్మికులందరినీ రిక్వెస్టు చేసిన తరుణంలో ఆ కార్మికులందరూ ఆ ట్రాక్‌మీద ఉన్న కంకర రాళ్ళను పోలీసువారిమీదకు విసరగా సుమారు 20మంది పోలీసువారికి గాయాలు తగిలి నటువంటి విషయం నాముందు మాట్లాడినటువంటి సభ్యులు ఎవరూ మనవిచేయలేదు. పోలీసులకు ఎప్పుడైతే బలమైన గాయాలు తగిలాయో ఒక డి.ఎస్.పి.కి బలమైన దెబ్బలు 12 తగిలి రైల్వే ట్రాకు మీద స్పృహ తప్పి పడిపోయాడు. 25 మందికి గాయాలు తగిలినవి. మ. వెంటనే ముందు జాగ్రత్తగా టియర్ గాస్ వదలడం జరిగింది. వెంటనే కార్మిక నాయకుడు శ్రీ ప్రసాద్ తమ దగ్గర రెడీగా పెట్టుకున్నటువంటి ఉల్లిపాయలు ముక్కు దగ్గర పెట్టుకోండి. ఉల్లిపాయలు ముక్కుదగ్గర పెట్టుకుంటే టియర్ గ్యాస్ వలన ఎటువంటి ప్రమాదం ఉండదని తెలియజేయడం కార్మికుల దగ్గర ఉన్నటువంటి ఉల్లిపాయలు ముక్కులు దగ్గర పెట్టుకుని ఉండడం జరిగింది. ఆ విధముగా తాను చెప్పినట్లుగా ప్రసాద్ పేపర్లలో యిచ్చిన స్టేట్‌మెంట్ ప్రజలందరూ, గౌరవసభ్యులు చూసే ఉంటారు. దీనిని బట్టి ముందుగా ఊహించినటువంటి వారు కావాలని ఒక పథకం ప్రకారం చేసినటువంటిది.

శ్రీ ప్రసాదు, ఆయన సతీమణి, ఫ్యాక్టరీ నాయకుడు వీరు అంతా కలసి చేసిన మాట వాస్తవం కాదా? ప్రభుత్వం కావాలని చేసినటువంటిది కాదు. సుమారుగా 7, 8 మాసాలుగా అక్కడ జరుగుతున్న సంఘటనలు – వాటి విషయంలో జిల్లా యంత్రాంగం ప్రసాదుగారు ఎన్నో మార్లు కలిసే ఉన్నారు. దీనికి సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు కార్మికులకు న్యాయం చేకూర్చాలని, వారి హక్కులను కాపాడాలని కోరుతూ జిల్లా యంత్రాంగాన్ని, జిల్లాకలెక్టర్లను కలవడం జరిగింది. అనేకమార్లు కార్మికనాయకులతో ఈ విషయం గురించి ప్రస్తావించడం జరిగింది. 29వ తేదీన జరిగిన సంఘటన విషయంలో – దీని విషయంలో మరో మూడు రోజులలో కోర్టునుంచి జడ్జిమెంటు వస్తుందని తెలిసి కూడా – ఆ జడ్జిమెంటు తనకు వ్యతిరేకంగా వస్తుందని, ఆ మూడు రోజులు ఆగే ఓపిక లేకుండా– జడ్జిమెంటు తనకు వ్యతిరేకంగా వస్తే కార్మికులలో తనకున్న పలుకుబడి పోతుందనే భయంతో అక్కడ మొదలు 100 మంది కార్మికులతో ప్రారంభించిన ధర్నాను సాయంత్రము అయ్యేవరకు చుట్టుప్రక్కల ఉన్నటువంటి కార్మికులను సుమారు 1000 మంది వరకు చేర్చినటువంటి విషయం యిది. అక్కడ అమాయకులైన కార్మికులు అయిదుగురు మరణానికి సంబందించినటువంటి విషయం యిది. ఈ సంఘటన విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరెడ్డిగారు, మాజీ కార్మిక మంత్రి, ప్రస్తుత పౌర సరఫరాల మంత్రి శ్రీ పి. జనార్ధనరెడ్డిగారిని, అటవీ శాఖామాత్యులు శ్రీ జగన్‌మోహన్ రావుగారిని ఆ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ జరిగినటువంటి పూర్వాపరాలు తెలుసుకుని రావలసిందిగా వెంటనే పంపించడం జరిగింది. కార్మికులకు అన్యాయం జరగకుండా కార్మికుల శ్రేయస్సు కోరే ఈ ప్రభుత్వం తెల్లారేటప్పటికి అక్కడ జరిగిన సంఘటన పూర్వా పరాలు తెలుసుకునేందుకు ఇమ్మీడియెట్‌గా పంపడం జరిగిందని ఈ సందర్భంగా తమద్వారా గౌరవసభ్యులందరికీ తెలియచేస్తున్నాను. అక్కడ జరిగిన విషయాలు తెలుసుకుని మరణించిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, వారికి గృహ వసతి కల్పించాలని ఆదేశాలు జారీ చేసి, ఆరోజున ఆ విధంగా ప్రభుత్వ ధ్యేయమని ప్రకటించిన సంగతి ప్రతిపక్ష నాయకులకు తెలిసిన విషయమే. మరణించిన అయిదుకుటుంబాలు వారిని పరామర్శించి ఎఫెక్టు అయిన వారిని పరామర్శించి గాయాలు తగిలి విశాఖపట్టణం కె.జి.హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించి, వారికి కావలసినటువంటి వైద్య సౌకర్యాలు విషయంలో ఏ లోపము లేకుండా చూడాలని హాస్పిటల్ అధికారులను వెళ్లినటు వటి మంత్రులిద్దరూ ఆదేశాలు జారీ చేసినటువంటి సంగతి మన అందరికీ తెలిసిన విషయమే. ఈ జూట్ మిల్‌కు 100 సంవత్సరాలు చరిత్ర ఉన్నది. దీనితో బాటు గత 29, 30 సంవత్సరాలుగా మంత్రి శ్రీ సాంబశివరాజుగారికి అక్కడ పని చేస్తున్నటువంటి కార్మికులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆయన కార్మికులకు సేవ చేస్తూ కార్మికులకు అన్యాయం జరగకూడదని వారికి న్యాయం చేకూర్చాలనే సదుద్దేశ్యంతోనే అక్కడున్నటువంటి కార్మికులకు సేవలుచేస్తున్నటువంటి విషయం మనందరికీ తెలిసినదే. ఆయన ఒకే నియోజక వర్గము నుంచి ఆరు పర్యాయములు ఎన్నికయ్యారు. అక్కడున్నటువంటి ఆరువేలమంది కార్మికులు, ఆ గ్రామాలలోని ప్రజలు ఆరాధ్య దైవముగా ఆయనను తలంచుతున్నారు. ఆయన మంత్రివర్గంలో ఉన్నారని, జిల్లా యంత్రాంగాన్ని వినియోగించుకున్నారని అంటున్నారు. ఆయన మంత్రికాక మునుపే కార్మికులకు ఎనలేని సేవ చేసినటువంటి వారు.

గత 27 సంవత్సరాలుగా ఆ ప్రాంతము నుంచి శాసనసభ్యునిగా ఎన్నిక అవుతూ వస్తున్నారు· 1991 సంవత్సరములో······

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· నాగేశ్వరరావు:– శ్రీ పి· గురునాథరావుగారికి మీరు మాట్లాడడానికి పర్మిషను యిచ్చినందుకు మాకేమీ అభ్యంతరం లేదు· మా వైపునుంచి మాట్లాడినటువంటి వారు బాధ్యతాయుతంగా మాట్లాడినారు· యిష్యూస్ కానటువంటి యిష్యూస్ చేసి మినిస్టరుగారు చెప్పవలసిన సమాధానం వారే చెప్పడం జరుగుతున్నది· సమాధానం చెప్పడానికి మంత్రిగారు ఉన్నారు· సాంబశివరాజుగారు గురించి చెప్పారు కాబట్టి, వారుకూడా చెప్పుకోవచ్చు· సమాధానం మాత్రం కన్‌సర్న్‌డ్ మినిస్టరు చెబుతారు· గౌరవసభ్యులు రిప్లయి ఇచ్చే సాంప్రదాయం మంచిది కాదు·

శ్రీ జి· గురునాథరావు:– ప్రభుత్వానికి అక్కడ జరిగినటువంటి సంఘటనలు తెలియ చెప్పడానికి ప్రతి సభ్యునికి హక్కు ఉన్నది· ఆ హక్కునే నేను వినియోగించుకుంటున్నాను· శ్రీ అశోక గజపతిరాజుగారు అనేక విషయాలు చెప్పారు· వారు మంత్రిగా నాలుగు సంవత్సరాలు పనిచేశారు· ఈ రాజుగారు మంత్రిగా పనిచేశారు· ఆ రాజుగారు మంత్రిగా పనిచేశారు· ఈ రాజుగారు మంత్రిగా పనిచేసినప్పుడు వారి నియోజకవర్గములో ఈస్ట్‌కోస్ట్ జూట్‌మిల్లు మూడు సంవత్సరాలు మూతపడితే, ఆ మిల్లు ప్రక్కనే వీరి పెద్ద బంగళా ఉంటే ఆ బంగళాకు వెళ్ళి రావడమే తప్ప ఆ మిల్లును తెరిపించాలనే సదుద్దేశ్యము ఆయనకు కలుగలేదు· ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము 1989లో అధికారానికి వచ్చిన తరువాత 1990 సంవత్సరంలో ఈ మిల్లును పునరుద్ధరించడం జరిగింది· ఈ కాంగ్రెసు పార్టీకి 125 సంవత్సరాల చరిత్ర ఉన్నది· ఈ పార్టీ···

(ఇంటరప్షన్స్)

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I never claim the way the others are intervening. My name has been drawn into this unwarranted controversy. The East Coast Jute Mills is running now very smoothly. That did have similar problems of prolonged lockouts and all that. At that time, when illegal lockout was declared under various sections of the Act, the then district administration moved and arrested the Managing Director Mr. Ashok Kedia. For two days, he was in Central Prison. Mr. Sambasiva Raju, who is now the Minister of Sugars, has also intervened and helped in solving the problem. At that time we appreciated his action. Why can't he do it now in similar way? I am not shy of my name, but let it come in the right perspective. Let us all work together under

the laws of the land, under the Constitution, for the upliftment of our own people. Let us not take pride in killing, sub jugating them and seeing that people become slaves in free India.

1.00 మ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గురునాధరావుగారు, కంక్లూడు చేయండి.

శ్రీ జి. గురునాధరావు:- అధ్యక్షా, మరి గౌరవ ప్రధాన ప్రతిపక్షం వారు మాట్లాడే టప్పుడు కార్మికులమీద, కార్మికుల శ్రేయస్సు గురించి చాలా బాధపడ్డారు పాపం. ఇటు ప్రక్క కూర్చున్నప్పుడు వాటి తాలూకు విషయం ఏమైందో ఒకసారి మరచిపోయి ఉంటారు. అనేక వందల పరిశ్రమలు మూతపడి, అనేక వేలమంది నిర్భాగ్యులై రోడ్లమీద ఉండేటటువంటి పరిస్థితి మరచిపోయారా? ఎప్పుడూ కూడా కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికులకు ద్రోహం చేయకూడదని, కార్మికులకు న్యాయం చేయాలనే టటువంటి ధ్యేయంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన విషయం. అందువల్ల....

(ఇంటరప్షన్స్)

మరి 58 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలకు రిటైర్‌మెంట్ వయస్సు తగ్గించడం వల్ల కొన్నివేల మంది కార్మికులను ఇంటికి పంపించడం విషయం, అదేవిధంగా ఒక కలం పోటుతో విలేజ్ ఆఫీసర్స్‌ను 30 వేలమందిని ఇంటికి పంపించిన విషయం - ఇవన్నీ కూడా కార్మికులకు సహాయం చేయడానికా, కార్మికులకు ఏవిధమైన న్యాయం చేస్తున్నారో ఒకసారి జ్ఞాపకం చేసుకోవాలి. మరి ఏమి చేసినా ఈవేళ కార్మికుల గురించి పోరాటం చేసినా, కార్మికుల గురించి న్యాయం చేసినా, కార్మికుల హక్కులు కాపాడింది ఈవేళ మా ప్రభుత్వం తప్ప మీ ప్రభుత్వం కాదనేటటువంటి వాస్తవం తెలుసుకోవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కంక్లూడ్ చేయండి.

శ్రీ జి. గురునాధరావు:- ఏది ఏమైనా ఈవేళ జరిగిన సంఘటనను ఎవరూ కూడా సమర్థించరు. దీనిని న్యాయాన్యాయాలు విచారణ జరిపించి దానికి కారణమైనటువంటి వారికి శిక్షపడకతప్పదు. మరి మేము చేసినటువంటిది. అందులో ఆ మిల్లును ఏవిధంగా తెరపించాలని, అంతే తప్ప అక్కడ రాజకీయాలు చేయాలని, శవ రాజకీయాలు చేయాలని మాత్రం ఎప్పుడూ కూడా కోరలేదు. మరి అక్కడ మొన్ననే నూతన దంపతులుగా, మరి ప్రధాన ప్రతిపక్ష నాయకులు నూతన దంపతులుగా అక్కడ పర్యటన చేసి అశోకగజపతి రాజుగారి ఇంటిలో బ్రేక్‌ఫాస్ట్‌చేసి వచ్చారు తప్ప అక్కడ ఎవరినీ కూడా సందర్శించలేదు. ఎవరినీ కూడా పరామర్శించలేదనేటటువంటి విషయం ఒకసారి జ్ఞాపకం ఉంచుకోవాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. గురునాధరావు:- మరి మా పౌరసరఫరాల శాఖ మంత్రిగారు ఎవరైతే మరణించారో వారి కుటుంబాల దగ్గరకు వెళ్లి వారందరికీ న్యాయం జరగాలని....

శ్రీ కె. విద్యాధరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్....

శ్రీ జి. గురునాధరావు:- హాస్పిటల్‌లో ఉన్నటువంటి వారిని కాని, ఎవరైతే మరణించారో ఆ గ్రామాలు అన్నిటిలో వారందరి దగ్గరకు వెళ్ళి అక్కడ వారందరినీ చూసి రావడం జరిగింది. కాని ఈ నూతన దంపతులు అక్కడికి వెళ్ళి పార్టీ ఆఫీసులో ప్రసంగించి, అశోకగజపతిరాజుగారి ఇంటిదగ్గర బ్రేక్‌ఫాస్టు చేసి రావడం తప్ప ఇంకోటి లేదు.

(తెలుదుదేశం సభ్యులందరూ ఒకేసారి లేచి నో, నో అని అరిచారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి, చాన్సు ఇస్తాను, దయచేసి కూర్చోండి.

శ్రీ జి. గురునాధరావు:- ఏదో ఒక వెనుకబడినటువంటి, అమాయకమైనటువంటి జిల్లాలో శవ రాజకీయాలు చేయాలని చెప్పి నూతన దంపతులు మరి ముసలి మొగుడు వయసున్న పెళ్ళాముతో విహారయాత్ర చేసినటువంటి కార్యక్రమం...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీ జి. గురునాధరావు:- ఆ వెనకాల అనేకమంది తమ్ముళ్ళు, మరుదులు, అందరూ కూడా తిరగడం జరిగింది.

శ్రీ కె. విద్యాధరరావు:- కంట్రోలు చేయలేరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి. నేను ఛాన్సు ఇస్తాను. విద్యాధర రావుగారు కూర్చోండి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:-మీకు అది క్రెడిట్ కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అశోకగజపతిరాజుగారికి అవకాశం ఇవ్వండి. అక్కడ జరిగినటువంటిది ఏమో తెలియకుండా మళ్ళీ పేరెత్తి ఇక్కడ ఎ.సి.రూములలో కూర్చుని మాట్లాడడం కాదు. అశోకగజపతిరాజుగారి ఇంట్లో బ్రేక్‌ఫాస్టు తిని వచ్చారు అంటే - వెంటనే ప్రతిపక్ష నాయకుడు అక్కడికి వెళ్ళి - అశోక్‌కు మైక్ ఇవ్వండి.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, my submission is very simple. With all responsibility, I did not provoke the House when I spoke. I never povoked the House. I have mentioned the facts. If the Hon' Member had come with me, he would have known what had happened that day. The leader of Opposition Sri N.T.Ramarao garu, myself as a MLA and responsible representative of the people and Mr. Muddu Krishnama Naidu, who is also a responsible MLA, along with Smt. N.T. Rama Rao..

(Interruptions)

left Hyderabad by flight. We did not have breakfast anywhere. We were stopped twice on the way. Why? I do not know. I hope the Hon. Minister will enlighten us. We did not have any

public meeting. We went there no express our sympathines to the bereaved families. Who were the bereaved families ? Even the police were not in a position to to tell us. That is the position. An unannounced curfew was there. We went to Nellimerla to give confidence. రెచ్చగొట్టడానికి వెళ్ళలేదు. We went there to give confidence to the citizens of free India. We never held any public meeting anywhere provoking any one. We came back and held a press conference and inter-acted with people. Sri N.T. Rama Rao met a large number of women, who were beaten up. He did not go to the individual deceased houses. I have done that subsequently. One thing I can mention to the Hon' Member. We do not have gun men. They also do not have gun men. I stand security their lives personally. If they have that guts. let us go jointly, hear what they say. I was also a Minister. Come with us. We will show how it was handled.

Dr. P. Jaganmohan Rao :- Sir, he is misleading the House. Why talk about guts. I have gone and visited every bereaved family. We consoled them. I went inspite of police warning. I went to every House and conveyed the message of Hon. Chief Minister that he is for the opening of Mill. I announced it. I have the guts. Then itself, we went and visited. We are committed to the welfare of poor.

Sri P. Ashoka Gajapathi Raju :- I also know that the Chief Minister asked you and all the local Minister. I agree. On that Day Sri Sambasiva Raju was contacted on telephone. I also know what he told to the press. I dont't want to repeat it bacause it will again create pandemonium in the House. After he came back, the things are very, very confident....

Mr. Deputy Speaker :- You have already expressed your views.

Sri P. Ashoka Gajapathi Raju :- Some unfortunate things have happened unnecessarily. I don't want to provoke anybody in the House. I have not done it.

(అంతరాయము)

I have never gone into those statements. But the Minister himself, who is the local MLA, gives the impression that he cannot entertain...

(Interruptions)

Is this the way you are running the Government ? Is this the way to create pandemonium and solve problems ?

Sri K. Rosaiah :- I am on a point of order. మనం రూల్ 304 క్రింద ఒక అంశాన్నిగురించి చర్చిస్తున్నాం. టైం ఎంత ఏమిటి అనేది I leave it to the Chair and to the wisdom of the Hon'ble Member. సబ్జెక్టు ఇంపార్టెన్స్‌ను బట్టి కొంత అదనంగా తీసుకొంటున్నారు. సర్, మేము రాత్రంతా మాట్లాడాము, రెండు రోజులు మాట్లాడాము, మూడు రోజులు మాట్లాడాము అనేవి కూడా వస్తాయి. నేను ఆ వివరాల్లోకి వెళ్లడం లేదు. He is a signatory to the notice. ఒక సభ్యుడు ఎన్నిసార్లు మాట్లాడవచ్చు ? ఒకరు మాట్లాడారు, వారి అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. మరొక మెంబర్‌కూడా లేచి, అదికూడా నోటీసు సిగ్నిటరీస్‌లో ఒకరైన మెంబర్‌లేచి మాట్లాడితే I do not think that there is any right to another Member to reply. 304ను 304గా చూడండి. ఇంకొక మాట మనవి చేస్తున్నాను. ఈరోజు గవర్నరు అడ్రస్‌మీద అపోజిషన్ వైపునుంచి డిస్కషన్ ఇనిషియేట్ చేయవలసిన రోజు. ఇప్పుడు గం. 1-11 నిమిషాలు అయింది. ఎప్పటికి 304 పూర్తి అవుతుందో తెలియదు. మనందరం బి.ఏ.సి.లో తీసుకొన్న నిర్ణయం ప్రకారం రేపు ఛీఫ్ మినిష్టరుగారి రిప్లయి కావాలి. ఈ మధ్యన రాబోయే మాట ఏమిటంటే ఛీఫ్ మినిస్టరుగారి రిప్లయికి ముందు మేమందరం మాట్లాడాలి కదా అని వారు అంటారు. ఇలా అయితే సమయం ఎక్కడినుంచి వస్తుంది ? ఉన్నటువంటి సమయాన్ని 304 పేరుతో; జీరో అవర్ పేరుతో కన్‌జ్యూమ్ చేసి మాకు సమయం లేదంటే ఎట్లా వస్తుంది ? అందువల్ల నేను స్పీకరగారికి, స్పీకరగారి ద్వారా గౌరవ సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను. మీరు గవర్నరుగారి అడ్రసుమీద డిస్కషన్ కావాలంటారా లేక డిస్కషన్ లేకుండానే ఛీఫ్

మినిస్టరుగారి రిప్లయి కావాలంటారా? 304 పేరుతో గంటల తరబడి మాట్లాడడమే కాకుండా ఇలా ఒకరు మాట్లాడిన దానికి మరొకరు రిప్లయిచెప్పే కొత్త సాంప్రదాయాన్ని ఏర్పాటుచేసుకోవాలంటారా ఆలోచించమని కోరుతున్నాను·

Sri P. Ashoka Gajapathi Raju :- We are interested in our business. We never took the House into Pandemonium. I have been submitting through you what the local MLA and Minister has said: You see the headlines. "నెల్లిమర్లలో ఘెరావ్ చేస్తారు" అని ఉంది· This is what the Minister himself has said. I am not complaining against anyone. One fact which I would like to submit through you to the Legislative Affairs' Minister is that none of us has provocated the House. It is from the Treasury Benches who has provocated the House. It is the Legislative Affairs' Minister who is not allowing us to get a meaningful answer. We are interested to get a meaningful answer. We do not want to provocate the House.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి :- అధ్యక్షా····

శ్రీ కె· రోశయ్య :- అధ్యక్షా, ఎవరు రెచ్చగొడుతున్నారో, ఎవరు సమయాన్నంతా నియమనిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా వాడుతున్నారో లోకానికి తెలియనిది కాదు· మీరు రెచ్చగొట్టనక్కరలేదు, మేము అంతకంటే రెచ్చగోట్టడంలేదు· నేను అడుగుతున్నాను, 304 అంశంపై ఒక సభ్యుడు మాట్లాడిన తరువాత మరొక సభ్యుడు మట్లాడుతున్నాడు· మరొక సభ్యుడు మాట్లాడుతుంటే అంతకుముందు మాట్లాడిన సభ్యుడికి Where is the right for him to reply ? Has he got the right to reply ? What is this ? ఎన్ని సార్లు మాట్లాడతారు? పైపెచ్చు మేము మాట్లాడితే మీరు రెచ్చగొడుతున్నారు అని అంటారా? రెచ్చాగొట్టే ఉద్యోగం మీరే గుత్తకు తీసుకొన్నారు· రెచ్చగొట్టడం ఇటువైపు వారెవరికీ చేతకాదు· అందులో అందెవేసిన చేయి మీరు, మీకు రెచ్చగొట్టడం తప్ప, సమయాన్ని మీ ఇష్టం వచ్చినట్లుగా వాడుకోవడం తప్ప మర్యాదగాని, నియమనిబంధనలను పాటించడంగాని, గవర్నరు ప్రసంగంపై డిస్కషన్ చేయడంగానీ ఏదీ మీకు ఇష్టం లేదు·

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ విషయముపై సఫిషియంట్ టైం ఇచ్చాను. గుర్నాధ రావుగారూ, మీరు త్వరగా కంప్లీట్ చేయండి....

శ్రీ కె. విద్యాధరరావు:- వారు పేరు ఎత్తి తిట్టవచ్చు కాని మేము సమాధానం చెప్పవద్దా?

శ్రీ కె. రోశయ్య:- పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ సం. 304 మేటర్‌పై వారు మాట్లాడిన తరువాత Is there provision to reply? I want a ruling from the Chair. డిబేటుకు మంత్రిగారు జవాబు చెప్పాలి. కాని ఇలా మొదట ఒక మెంబరు మాట్లాడి, ఆ తరువాత మరొక మెంబరు మాట్లాడుతుంటే మరొకసారి, మరొకసారి, మళ్ళీ మూడవసారి మాట్లాడే ప్రొవిజన్ ఉందా? I request the Chair to give ruling.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, రోశయ్యగారు ఇప్పుడే వచ్చారు, వి వాంట్ టు హెల్ప్ హిం. మీరు డిస్కషన్ వింటున్నారు, మేము స్ట్రోక్ వేయడం లేదు. ఎవరూ ప్రొవోక్ చేయవద్దండి. కాని ఎన్.టి.రామారావుగారు అశోకగజపతిరాజు దగ్గరికి బ్రేక్ ఫాస్ట్‌కి వెళ్ళారు అని అంటే He has right to answer. బ్రేక్‌ఫాస్ట్‌కోసం పోయారని అంటారా? Is is not provocation?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నాగేశ్వరరావుగారికి నాదొక సజెషన్. ఒక మెంబర్ మరొకరిగురించి అలా మెన్షన్ చేయడం మంచిది కాదు...

శ్రీ పి. నాగేశ్వరరావు:- థాంక్స్....

శ్రీ కె. రోశయ్య:- కాని అలా ఎవరైనా మెన్షన్‌చేస్తే రెండవవారు మాట్లాడి నప్పుడు వారికి ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకొని ఒకమాట చెప్పవచ్చు. కాని ఒక మెంబర్ మాట్లాడిన తరువాత మరొక మెంబర్ మాట్లాడుతుంటే ఇలా రిప్లయి చెప్పే అవకాశం ఉందేమో చెప్పండి. యూజ్ ఎ లెర్నెడ్ మెన్.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఐ ఎగ్రీ విత్ యు. నేను కోఆపరేట్ చేస్తాను. ఇక్కడ డిస్కషన్ కావాలి. మీ మెంబర్ కూడా అరగంటనుంచి మాట్లాడుతున్నారు. It is our 304 also. He is also involved in it.

Mr. Deputy Speaker:- Ashok Gajapathi Raju garu, I have given you sufficient time. Please co-operate.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- మీరు మాట్లాడవచ్చు. వారు మాట్లాడవచ్చు...

శ్రీ జి. గురునాధరావు:- అధ్యక్షా,....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్.- దయచేసి కూర్చోండి.

శ్రీ జి. గురునాథరావు:- అధ్యక్షా, మా మూడు జిల్లాలు కూడా చాలా వెనుకబడిన ప్రాంతాలు ఈ మూడు జిల్లాలు చాలా సున్నితమైనవి. అక్కడి ప్రజలు కూడా చాలా అమాయకమైనవారు అలాంటి ప్రాంతంలో వీరు రాజకీయంగా లబ్ధి పొందడానికి ఏదో చేస్తున్నారు. గ్రామం తగలబడిపోతోంటే ఎముకలు ఏరుకొని నామెత మాదిరిగా ఈ రకంగా ఇక్కడ రాజకీయం చేయడానికి వచ్చి అక్కడి ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేయకుండా ఇక్కడ ప్రశాంతతను నెలకొల్పవలసిన సమయం ఆసన్నమైంది. అందుకు అందరి సహకారం కావాలి మీకు తెలుసు గత ప్రభుత్వ హయాములో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో పలు సంఘటనలు జరిగాయి అనేక ప్రాంతాలలో కాల్పులు జరిగాయి. లాకౌట్స్ జరిగాయి సమ్మెలు జరగాయి. కాని ఎక్కడా వారు ఈ విధమైన సానుభూతినిగాని, ఈ విధమైన అభిమానాన్నిగాని చూపిన సందర్భాలు లేవు. గౌరవనీయులైన వంగవీటి మోహనరంగారావుగారు ఘాటుణంగా హత్యకు గురి అవుతే అక్కడికి వెళ్లి వారు సానుభూతిని తెలియపరచలేదన్న విషయం అందరికి తెలుసు. ఈవేళ నెల్లిమర్లలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి ఈవేళ అన్ని రాజకీయ పార్టీలు, అన్ని వర్గాలవారు రాజకీయాలకు అతీతంగా అక్కడి కార్మికులకు విశ్వాసం కల్పించి, ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పి, వారికి న్యాయం జరిగేట్లు చూడవలసిన అవసరం ఉంది మీకు తెలుసు. గత ప్రభుత్వ హయాములో టంగుటూరులో పొగాకు రైతులపై జరిగిన కాల్పులుగాని, నీరుకొండలోగాని, కారంచేడులోగాని అనేక సంఘటనలు జరిగాయి. ఈ సంఘటనలను మర్చిపోయారేమో, ఒక్కసారి జ్ఞాపకం చేసుకోవాలి....

Sri A. Dharma Rao:- Sir, the Hon'ble Member is going into irrelevant topics.

శ్రీ జి. గురునాథరావు:- అక్కడ మిల్లును తెరిపించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. అక్కడి యాజమాన్యానికి శిక్ష విధించి కార్మికులకు మేలుచేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. నిన్న రాత్రి యాజమాన్యం అక్కడ కార్మిక నాయకులతో, అధికారులతో సంప్రదింపులు జరపడం జరిగింది. ఆ మిల్లును తెరిపించి అక్కడి కార్మికులందరికీ మా ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న విశ్వాసంతో నేను ఉన్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చి నందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను. జైహింద్.

శ్రీ జి. నర్సయ్య:- అధ్యక్షా, ఇప్పటిదాకా నెల్లిమర్ల జూట్‌మిల్లు కార్మికులమీద జరిగినటువంటి కాల్పులను, అట్లాగే ఆ కార్మికుల ఆకలి బాధలను గురించి పెద్దలు మాట్లాడారు. జనవరి 29న జరిగిన సంఘటనగాని, అక్కడికి వెళ్లిన ప్రతిపక్షాల నాయకులు, కార్మిక నాయకులు వీరందరు పోయి పరిసర ప్రాంతాల పరిస్థితిని అంతా చూసివచ్చారు. అట్లాగే గత కార్మికశాఖమంత్రి శ్రీ పి. జనార్ధనరెడ్డిగారు, అటవీశాఖ మంత్రిగారు వీరు కూడా అక్కడికి వెళ్లి వచ్చారు. అక్కడ జరిగింది ఏమిటో - ప్రతిపక్ష నాయకులు వచ్చి చూసి ఏదో కల్పితాలు చెప్పుతున్నారనేది కాకుండా అక్కడ ఏమి జరిగింది,

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము: నెల్లిమర్ల జూట్‌మిల్లు కార్మికులపై జరిగిన కాల్పుల గురించి.     17 ఫిబ్రవరి 1994

అక్కడ ఏమి చూశారనేది ఆ ఇద్దరు మినిస్టర్లు కూడా చూశారు. యీనాడు యిద్ది జరిగింది. తెలుగుదేశం గవర్నమెంటు యింతకుముందు మాట్లాడి నప్పుడు, కార్మికశాఖ మంత్రిగారు ప్రస్తావన తీసుకువచ్చారు. ఒకటి చెప్పు తున్నాను. తెలుగుదేశం గవర్నమెంటులో ఏమి జరిగింది. ఎన్ని లాకౌట్లు అయ్యాయి అనేది ఒకటి దృష్టిలో పెట్టుకుని యీ 5 సంవత్సరాలలో ఏమి జరిగింది అనేది దృష్టిలో పెట్టుకుని రెండు సంవత్సరాల ఒక నెల యిప్పటికి లాకౌట్‌లో వుండి చూసిన పరిస్థితులు యీ కాంగ్రెసు గవర్నమెంటులో ఉన్నాయి అనేది కనిపిస్తోంది. అట్లాగే, యీ కాంగ్రెసు గవర్నమెంటు - యిప్పుడు 5 మంది కార్మికులు చనిపోయింది కాదు, కాంగ్రెసు గవర్నమెంటులో, 1977లో కూడా 7 మంది కార్మికులను పొట్టన పెట్టుకున్న సంగతిని గుర్తు చేస్తున్నాను. అక్కడ తెలుగుదేశం గవర్నమెంటు హయాంలో ఏమి జరిగింది. మీ గవర్నమెంటు వుంటే ఏమి జరుగుతుందని ఒకసారి గమనంలో వుంచుకోవాలని మనవిచేస్తున్నాను. అయితే, యీ రెండు సంవత్సరాల కాలంనుంచి ప్రతి కార్మికుల బ్రతుకులతో, ఆకలితో చెలగాటం ఆడుతున్నటువంటి మేనేజ్‌మెంటు ఇప్పటి దాకా ఏదో అడ్డం పెట్టుకుని యింత దుర్మార్గానికి పాలుపడుతున్నారని చూడాలి యీనాడు 6 నెలల కాలంనుంచి లాస్టోరేకో చేస్తే పెద్ద తప్పు అయింది. 7నెలల కాలం నుంచి ప్రజలు ఆకలితో బాధపడుతుంటే, ఏ పద్ధతిలో చూశారు? ఏమి చేసింది యీ గవర్నమెంటు? 10 జనవరి, 1994న చర్చలు విఫలం అయ్యాయి. 12 తారీఖున మళ్లీ కావాలని అన్నారు. ఆ రోజు 10 తారీఖున చెప్పారు, ఏమి చేసుకుంటారో చేయండని. అండర్‌టేకింగ్ లేకుండా మిల్లును తెరవనని చెప్పారు. మిల్లు తెరవాలని హైకోర్టు జడ్జిమెంటు వున్నది. జీవో వున్నది. యీ గవర్నమెంటు జీవో యీ హైకోర్టు జడ్జిమెంటు ఒకటి కాదా? యీ లేబర్ డిపార్ట్‌మెంటు, యీ గవర్నమెంటు ఒకటి కాదా? గవర్నమెంటు ఒకటి, చట్టాలు ఒకటా? ఈనాడు గవర్నమెంటు చేసిన చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. గవర్నమెంటు చట్టాలు ఎవరికోసం చేస్తున్నారు? యీ కార్మికులకొరకు కాదా? యీ కార్మిక నాయకులు, ప్రతిపక్ష నాయకులు పోయి ఆ ప్రాంతం అంతా పరిశీలన చేసివచ్చారు. మేము పోయి, ఆ కార్మికుల నాయకునిగాని, దెబ్బలు తగిలిన పరిస్థితిని చూశాము. పోలీసులకు దెబ్బలు తగిలిన వారిని ఒక్కరిని కూడా చూడలేదు. విజయవాడ, విజయనగరం హాస్పిటల్‌లో చూశాము ఏ పోలీసు ఆఫీసర్ కూడా కనిపించలేదు. జక్కంపూడి రామ్మోహన్‌గారు, జనార్ధన్‌రెడ్డిగారికి కనిపించారో ఏమో చెప్పితే సంతోషిస్తాను. కార్మికులు మా వారు - కర్కోటంగా కాల్చి చంపారు. ఒక కార్మికుడు అడ్డంపోయి తన పొట్టలో దింపుకొని తన ప్రాణాలను విడిచారు. లాకౌట్ ఎత్తివేసేది లేదు అని మేనేజ్‌మెంటు నాయకులు అంటున్నారు. గవర్నమెంటు ఏమి చేయబోతోంది? యీ విషయాలన్నీ కూడా బోడేపూడివారు, అశోకగజపతిరాజుగారు చాలా క్లియర్‌గా చెప్పారు. ఆ గౌరవసభ్యులు చెప్పిన వాటిని పచ్చి అబద్ధాలు అని మనవిచేస్తున్నాను. అది ఏదైనా వుంటే విద్యాసాగరరావుగారు డిమాండుచేశారు. మీరు కూడా ఆ డిమాండును ఆలోచించాలి. యీ లాకౌట్‌ను ఎప్పుడు ఎత్తివేస్తారు?

శ్రీ ఎ. ధర్మారావు. - పచ్చి అబద్ధాలు అనేది తొలగించాలి.

శ్రీ జి. నర్సయ్య:- యీ గవర్నమెంటు ఏమి చేయ బోతోందని అడుగుతున్నాను కార్మికులకు ప్రభుత్వానికి 41 కోట్ల రూపాయలు బకాయి వుండి 60కేసులు నమోదు అయ్యాయి 240 వారెంట్లు యిష్యూ అయ్యాయి. యీ గవర్నమెంటు, యీ యాజమాన్యం ఏమి చెయబోతోంది. యిప్పుడే చెప్పాలని డిమాండు చేస్తున్నాను. అట్లాగే, యీ కార్మికులను కాల్చి చంపిన చర్య, పోలీసుల చర్యపై, అధికారులపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకోబోతోందో చెప్పాలని నేను డిమాండు చేస్తున్నాను ఎక్కడైనా బస్సు ఏక్సిడెంటు అయితే లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నారు. కాల్చి చంపిన వారికి 20 వేల రూపాయలు ప్రకటించామని గొప్పలు చెప్పుతున్నారు యిది ఎంత సిగ్గుమాలినపనో ఆలోచించండి. లాకౌట్ అని తానే మిల్లును మూసుకుని యీ కార్మికులను యిబ్బందులపాలు చేస్తున్నారు కార్మికులు లేనిపోని డిమాండ్లు చేయిడం వల్ల మూసివేశాము యీ తప్పు కార్మికులదేనని, అండర్‌టేకింగ్ అడిగిన యాజమాన్యంపై మీరు ఏరకమైన చర్య తీసుకుంటారని అడుగుతున్నాను ఎన్నో విషయాలు, ఎన్నో తప్పులు చేసిన యాజమాన్యాన్ని మీరు ఏ పద్ధతిలో శిక్షిస్తారో, కార్మికులకు జరిగిన అన్యాయం మీద న్యాయ విచారణ జరిపిస్తారాయని అడుగుతున్నాను మరణించిన కార్మిక కుటుంబాల వారికి లక్ష రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. యీ ఘటన మీద న్యాయవిచారణ జరిపించాలని, దెబ్బలు తగిలిన వారికి తగిన పద్ధతిలో ఎక్స్‌గ్రేషియా, నష్టపరిహారం చెల్లించాలి ఎన్ని తప్పులు, ఎన్ని కోట్ల రూపాయలు అప్పులు వున్న యాజమాన్యాన్ని వెంటనే శిక్షించాలని మీద్వారా గవర్నమెంటును అడుగుతున్నాను.

శ్రీ పి సాంబశివరాజు:- అధ్యక్షా, నేను క్లుప్తంగా అక్కడ జరిగిన విషయాలు తమకు మనవిచేస్తామనే ఉద్దేశ్యంతో తమ దగ్గర పర్మిషన్ తీసుకోవడం జరిగింది మొన్న జనవరి 9వ జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం, బాధాకరం అది ఏ పార్టీ నాయకులు గానీ, ఏ యూనియన్ నాయకులుగాని హర్షించదగిన విషయం కాదు. బాధపడవలసిన విషయం. దాని పూర్వాపరాలు ఒకసారి మనం చర్చించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మాత్రం నేను మనవిచేస్తున్నాను. జూన్‌లో లాకౌట్ ప్రకటించిన తరువాత జూన్ తాలూకు వేతనాలు యివ్వలేదని కార్మికశాఖ సంఘంవారు ఆరోజు నెల్లిమర్ల గేటువద్ద సుమారు 6 వేల కార్మికులు మేనేజ్‌మెంటును ఘెరావ్ చేస్తున్నప్పుడు అదృష్టవశాత్తూ నేను అందుబాటులో వుండడంవల్ల ఆరోజు కలకత్తాలో ఉన్న మేనేజ్‌మెంటుతో మాట్లాడి యిప్పించడం జరిగింది. ఆ రోజే చాలా గందరగోళం జరిగేది. అయితే ఆ తరువాత పరిస్థితులు ఇంకోలాగా పయనించడం జరిగింది. ఎప్పుడు అయితే జీతాలు యిచ్చామో, మేనేజ్‌మెంట్, జనార్ధనరెడ్డిగారు కార్మికమంత్రిగారు మొన్న రెండు పర్యాయాలు మీటింగు పెట్టడం, కన్నా లక్ష్మీనారాయణ లేబరుమినిస్టరుగా వున్నప్పుడు ఒకసారి మీటింగు పెట్టడం

1·30 మ· జరిగింది. మీటింగులో సమస్యా పరిష్కారం కాలేదు. జనార్ధనరెడ్డిగారి ద్వారా కూడా సమస్య పరిష్కారం కాలేదు. ఆనాటి నుండి అక్కడి కార్మికులు చనిపోవడం, గ్రామాలలో వుండే స్త్రీలను తీసుకుని వచ్చి రోడ్డుమీద నిలబెట్టి, ప్రభుత్వంమీద, నామీద లేనిపోని

నిందలు వేయడం, ప్రచారం చేయడం జరుగుతోంది. అంతే కాకుండా వారు రక్తపాతం సృష్టిస్తామని, మంత్రిగారి యింటిని పేల్చివేస్తామని పేపర్ స్టేట్‌మెంట్స్ యివ్వడం కూడా జరిగింది. అధ్యక్షా, ఆ సమాచారం తమ వద్దకు పంపుతాను. అందులోను కొంతమంది కార్మికులు వచ్చి, నెల్లిమర్లలోని మంచి వాతావరణాన్ని అతను పాడు చేస్తున్నాడని, తాము అతని వద్ద వుండలేమని, వేరుగా మీ దగ్గరకు మేము వస్తామని మూడువేల మంది కార్మికులు పేపర్‌మీద సంతకాలు పెట్టడమే కాకుండా నా దగ్గరకు కూడా రావడం జరిగింది. 4వ తేదీనాడు సమావేశం కూడా ఏర్పాటు చేశాను. ఈ సమస్య పరిష్కారం కావాలనే ఉద్దేశ్యంతో వారితో చర్చించిన 10 రోజుల తరువాత మేనేజిమెంట్‌తో కూడా చర్చించి ఒక ఎగ్రిమెంట్‌కు రావడం జరిగింది. ఎగ్రిమెంట్ మీద సంతకంపెట్టే విషయంలో కొన్ని యింప్లికేషన్స్ వుండడంవల్ల యిండివిడ్యువల్ అండర్‌టేకింగ్ యివ్వడం జరిగింది. ఇంతకు ముందు మాత్రమే కాకుండా, మొట్టమొదటి నుండి ప్రతిపక్షనాయకులకు మనవి చేయడం కూడా జరిగింది. ఈనాడు కొందరు ఆ విషయంలో వ్యాఖ్యానం చేస్తున్నారు. ఇది కోర్టులో వుండడం వల్ల దానిలోని మంచిచెడ్డల జోలికి నేను పోవడం లేదు. ఒకటి, రెండు రోజుల్లో జడ్జిమెంట్ రాబోతోంది. కోర్టు ఏమి చెప్పబోతోందో చూడవలసిన అవసరం ఎంతయినా వుందని మనవిచేస్తున్నాను. ఎప్పుడైతే కార్మికులలో మూడువేల మంది నా వైపుకు వచ్చారో, అప్పటి నుండి నేను కార్మికులను విడగొడుతున్నానని వేరే సంఘాన్ని స్థాపించబోతున్నానని నాపైన లిటిగేషన్స్ చేయడం జరిగింది. నేను ఎందుకోసం కార్మికులను విడదీశానో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈనాడు ప్రశాంత వాతావరణం వున్న మా జిల్లాలో ఎక్కడ నుండో వచ్చిన వారు వాతావరణం కలుషితం చేయడం జరుగుతోంది. రోజుకు ఒక రకంగా స్టేట్‌మెంట్ యిస్తున్నారు. సుమారు 20 క్యాసెట్స్‌కూడా రికార్డు చేయడం జరిగింది. నేను ప్రతిపక్ష నాయకులతో జరిగిన సమావేశంలో కూడా ఈ విషయం చెప్పాను. మంత్రిగారితో క్యాసెట్స్ తెప్పిస్తాను వినండి అని కూడా చెప్పాను. ఎంతో సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం జరిగింది. నవంబర్ 15 వ తేదీనాడు ఎగ్రిమెంట్ చేసిన తరువాత మిల్లును తెరిపించడం జరిగింది. 2,800 మంది కార్మికులు పనిలో చేరడం జరిగింది. ఐ.యఫ్.టి.యు.వారు కోర్టుకు వెళ్ళి యింటీరిమ్ ఆర్డర్‌ను తీసుకువచ్చారు. అందరినీ పనిలోకి తీసుకోవాలనేది ఆ ఆర్డర్. దానిమీద 29వ తేదీనాడు మా వర్గంవారు 3వేల మంది, మరో వర్గంవారు రెండువేలమంది, మొత్తం ఐదువేల మంది గేటుదగ్గర మోహరించడం వల్ల, లేబర్ అన్‌రెస్టు వల్ల మరలా గొడవలు జరగడం, మిల్లు మూతపడడం, మరలా లిటిగేషన్స్ రావడం జరిగింది. జనవరి 28వ తేదీన ఫైనల్ హియరింగ్ అయింది. ఆర్గ్యుమెంట్స్ అయిన తరువాత 2వ తేదీన జడ్జిమెంట్ చెబుతారని జడ్జి ఎనౌన్స్ చేసిన తరువాత 29వ తేదీన ఈ విధంగా మరలా చేయడం ఎంతవరకు సబబో ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను. మూడురోజుల తరువాత జడ్జిమెంట్ తమకు అనుకూలంగా రాదనే ఉద్దేశ్యంతో 29వ తేదీన రాస్తారోకో, రైల్‌రోకో చేయడం జరిగింది. దేశంలో అనేక చోట్ల అనేక పార్టీలు రాస్తా రోకో చేసినా రెండు గంటలో, మూడు గంటలో, నాలుగు గంటలో చేస్తారే తప్ప రోజుల తరబడి చేయరు. నేను ఆ విషయంలోకి వెళ్ళదలుచుకోలేదు.

ఏది ఏమైనప్పటికీ ఈ ప్రాంతంలో పరిస్థితులను సానుకూలం చేయాలనే ఉద్దేశ్యంతో ఎప్పటికప్పుడు మిల్లును తెరిపించడానికి ప్రయత్నిస్తున్నానే తప్ప మరొకటి కాదు. ఈ కార్యక్రమంలో మీరు ఎందుకు భాగస్వాములు అయినారని చాలామంది అంటున్నారు. ఐ.యఫ్.టి.యు. నాయకులు, 8వ తేదీన నేను క్యాంప్ నుండి వచ్చిన తరువాత విజయ నగరం వెడితే ఈ సమస్యను పరిష్కరించండని తెలుగుదేశం, సి.పి.ఐ., సి.పి.యం. వారిని నా దగ్గరకు పంపించారు. ఏదో ఒక రకంగా రాజీ చేస్తే బాగుంటుందని నేను వేయడం జరిగింది. రాత్రి పన్నెండు గంటలు, వొంటి గంట వరకు సంప్రదింపులు జరపడం జరిగింది. సంప్రదింపులు ఈ రోజుకు వాయిదా వేయడం జరిగింది. మిల్లును తెరిపించే ఏర్పాటు చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. నెల్లిమర్లకు సంబంధించిన లాభ నష్టాలు నాకు చెందుతాయి. గత 25 , 30 సంవత్సరాలుగా నాయకుడిగా వున్న నన్ను జయించలేక రాజకీయం చేయాలని ప్రయత్నిస్తున్నారే తప్ప మరొకటి కాదనేది సుస్పష్టం. ఉదాహరణకు తెలుగుదేశం పార్టీ హయాంతో నెల్లిమర్ల మిల్లు 9 నెలలు మూతపడినా ఒక్కరూ ఆనాడు నెల్లిమర్లకు వచ్చినపాపాన పోలేదు. ఆ మిల్లు లాకౌట్‌లో వుండగానే ఎలక్షన్స్ జరిగాయి. జనార్ధనరెడ్డిగారు కార్మికమంత్రిగా వుండగా రెండుసార్లు సమావేశాలు ఏర్పాటుచేశారు. నేను కూడా సమావేశాలకు వెళ్ళాను. ఆ సమావేశాల్లో మేనేజ్‌మెంట్ అనుకూలించకపోవడం వల్ల ఏమీ చేయలేకపోయారు. వారు చేయవలసిన కార్యక్రమం వారు చేశారు. ప్రభుత్వాన్ని విమర్శించినందువల్ల ఏమిటి ఉపయోగం? జనార్ధనరెడ్డిగారిమీద నిందారోపణ చేయాలనేది నా అభిమతం కాదు. ఈ విధంగా నెల్లిమర్లలో మొట్టమొదటి నుండి కలుగజేసుకోవలసి వచ్చింది. నన్ను కలుగజేసుకోవద్దంటే మానివేస్తానని కూడా నేను చెప్పడం జరిగింది. దాన్ని తిరిగి తెరిపించవలసిందిగా ఐ.యఫ్.టి.యు. నాయకులు చెప్పడం జరిగింది. మిల్లు చాలాసార్లు లాకౌట్ చేయడం జరిగింది. గత పది సంవత్సరాల కాలంలో 4 సార్లు తెలుగుదేశం హయాంలో, మూడుసార్లు కాంగ్రెస్‌హయాంలో, మొత్తం ఏడుసార్లు లాకౌట్ చేయడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ ఒక సమస్య ఏర్పడినప్పుడు సమస్య పరిష్కారం చేస్తామే తప్ప మరొకరకంగా చేయలేము. నేను వ్యతిరేకంగా చేస్తే నా ప్రాంతం నాకు వ్యతిరేకం అవుతుంది. ఇంకొక ప్రాంతంలో నేను కలుగజేసుకుంటే అది వేరే విషయం. నా ప్రాంతంలో నాకు ప్రతికూలత ఏర్పడితే నేనే అనుభవించవలసి వస్తుంది. అనేకమంది ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు. ముఖ్యంగా అశోకగజపతిరాజు నా గురించి వ్యక్తిగతంగా మాట్లాడారు కనుక వారికి సమాధానం చెప్పవలసిన బాధ్యత నాకు ఉంది. మొదటి పాయింట్ కార్మికుని దినసరి వేతనం నుండి రోజుకు రూ.5 కట్ చేయడం గురించి, వారితో బానిసల మాదిరిగా పని చేయించు కుంటున్నట్లుగా వారు ఆరోపించారు. వారికి కూడా తెలుసు. తెలుగుదేశం హయాంలో 9 నెలలు మిల్లు మూతపడితే ఒక తెలుగుదేశం నాయకుడు ఆమరణ నిరాహారదీక్ష 13 రోజుల పాటు చేయడం జరిగింది. ఆయన చాలా బలహీనంగా తయారయ్యారు. రెండురోజుల్లో మిల్లు విషయం సెటిల్ చేయకపోతే ప్రాంతాలు పోయే పరిస్థితి ఏర్పడింది. నేను కలుగ జేసుకొని ఏవిధంగా అయినా సరే మిల్లును తెరిపించాలని వుద్దేశంతో, రోజుకు కార్మికుల వేతనం నుండి రూ.5 చొప్పున యిస్తామని, రెండు సంవత్సరాల తరువాత తిరిగి యివ్వాలనే

ఒప్పందంతో తెరిపించడం జరిగింది తిరిగి రెండు సంవత్సరాల్లో యివ్వడం జరిగింది. ఒక వ్యక్తిని కాపాడడంకోసం ఆనాడు ఆ విధంగా చేశానే తప్ప ఇది స్వార్థ బుద్ధితో, స్వలాభం కోసం చేసింది కాదని మనవిచేస్తున్నాను. ఆ తరువాత ఎక్స్‌టెండ్ చేసిన విషయంతో నాకు సంబంధం లేదు. తరువాత సుమారుగా రెండున్నర సంవత్సరాలు మూతపడితే నేను తెరిపించాను నిన్నటి ఎగ్రిమెంట్ గురించి విమర్శ చేశారు నేను యిందాకే మనవి చేశాను. కోర్టులో ఈనాడో, రేపో జడ్జిమెంట్ రాబోతున్నప్పుడు వ్యాఖ్యానించడం మంచిది కాదు. పోలీసువారు ఎగ్రిమెంట్ మీద సంతకం పెట్టారనడం కరెక్టు కాదు. కేవలం కార్మికులే సంతకం చేశారు. పోలీసులకు ప్రమేయం లేదు. ఈ రోజులలో చైతన్యవంతమైన ప్రజలు ఎవరు పోలీసుల మాట విని సంతకం చేస్తారు? ఇటువంటిది సరైనది కాదు అని మనవి చేస్తున్నాను లాకవుట్ అయిన తరువాత ఎందుకు విజిట్ చెయ్యలేదని చంద్రబాబునాయుడు గారన్నారు. నేను ఎందుకు వెళ్ళలేదు అనేది దూరదృష్టితో ఆలోచించాలి అక్కడ జరజాపు పేట ఉంది. అదొక కమ్యూనిటీ చుట్టుప్రక్కల గ్రామాలు ఒక కమ్యూనిటీ నేను వస్తానని తెలిసి మా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కాపు కాశారు నేను ఆ టైములో వెడితే అక్కడ ఎవరయినా ఏదయినా అంటే లా అండ్ ఆర్డర్ బ్రేక్ అవుతుందనే ఉద్దేశంతో, ప్రశాంత వాతావరణం బ్రేక్ కారాదని వెళ్ళలేదు తప్ప మరొక ఉద్దేశం కాదు. అశోకగజపతిరాజుగారికి తెలుసు. జగ్గయ్యపేట ఎటువంటి గ్రామమో తెలుసు కొండగుంప, పోచంపేట, నారాయణ పట్నం, గరికపాడు వంటి గ్రామాలు ఎవరికి సపోర్టు చేస్తాయో కూడా వారికి బాగా తెలుసు. ఆ చుట్టుప్రక్కల గ్రామాలలో మళ్ళీ రెచ్చగొట్టి, వాతావరణం కలుషితం చెయ్యడం మంచిది కాదు. నేను మంచి బుద్ధితోనే వెళ్ళలేదు. జగ్గయ్యపేట వెళ్ళకపోతే ప్రత్యేకంగా వెళ్ళలేదు అని చెప్పడం భావ్యం కాదు. ఆ రోజున ఈ పరిస్థితిలో వెళ్ళలేదు కాని నా సహాయ సహకారాలు గవర్నమెంట్ ఏవిధంగా హామీ ఇచ్చిందో ఆ విధంగా నెరవేరుస్తానని, పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తాననీ, వారికి ఎక్స్‌టెన్షన్ కూడా ఇస్తాననే ఆ రోజునే మనవిచేశాను. ఆ తరువాత ఈ విధంగా ఆ సమస్యకు పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తున్నాము. దీనికి రాజకీయం చెయ్యరాదు. 30 సంవత్సరాలు సాంబశివరాజు ఏం చెయ్యలేదని ఈ రోజున ఎవరో ఒకరిని పట్టుకుని రాజకీయం చేద్దామనుకుంటే, ఆ అనుమానం అశోకగజపతిరాజుగారికుంటే ఆరు నెలలలో ఎలక్షన్స్ వస్తున్నాయి నా మీద పోటీ చెయ్యమనండి. ఎవరో ఒకరు రాజకీయాల నుంచి విరమించుకుంటారు ఎవరో దొరికారు. ఈ రోజు సాంబశివరాజును బలిపశువును చేద్దాము అనుకుంటే జరిగేది కాదు. వారి సూచనలను గౌరవించి, తప్పకుండా కృషి చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, 304 నిబంధన క్రింద ఇచ్చిన నోటీసుపై వైడ్ సబ్జెక్టు కావడం వల్ల చాలా సుదీర్ఘమైన చర్చ జరిగింది. ముందు అశోకగజపతిరాజుగారు మాట్లాడారు. నాగేశ్వరరావుగారు, వెంకటేశ్వరరావుగారు, విద్యాసాగరరావుగారు, గుర్నాధరావుగారు, గుమ్మడి నర్సయ్యగారు, సాంబశివరాజుగారు మొత్తం, ఏడుగురు మాట్లాడారు. స్టేట్‌మెంట్ చదివిన తరువాత గౌరవసభ్యుల అభిప్రాయాలకు వీలయినంత వరకూ తృప్తిపరచే విధంగా చెబుతాను. నెల్లిమర్ల జనపనార మిల్లులో సుమారు 6,000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. తయారైన ఉత్పత్తులను మిల్లునుండి బయటకు

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము: నెల్లిమర్ల జూట్‌మిల్లు కార్మికులపై జరిగిన కాల్పుల గురించి.

పంపించడానికి కార్మికులు యాజమాన్యాన్ని అనుమతించలేదన్న కారణంపై 5-7-1993 తేదీన యాజమాన్యం "లాకౌట్"ను ప్రకటించిన తరువాత ఇటీవలే సమస్య ప్రారంభమైంది. లాకౌట్ ప్రకటించిన పర్యవసానంగా, కార్మికులు 5-7-1993 తేదీన సామూహిక ధర్నా నిర్వహించి, 14-7-1993 తేదీన కలెక్టరేటుకు ఒక ఊరేగింపు జరిపారు. 21-7-1993 తేదీన కార్మికులు మిల్లు ఎదుట ధర్నా నిర్వహించి 21-7-1993 తేదీ మధ్యాహ్నం 2 2 గంటల నుండి 22-7-1993 తేదీ 24.00 గంటలవరకు మిల్లులోపల జనరలు మేనేజరును, ఇద్దరు పర్సనల్ ఆఫీసర్లను, లైజాను ఆఫీసరును నిర్బంధంలో ఉంచారు. ఆందోళన జరుపుతున్న కార్మికులు 13-9-1993, 14-9-1993 తేదీలలో రెండు రోజుల పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగజేస్తూ నెల్లిమర్లలో రాస్తారోకోను నిర్వహించి, 23-10-1993 నుండి 28-10-1993 వరకు ఆరు రోజులపాటు నిరాహార దీక్ష చేశారు. 11-11-1993 తేదీన, కార్మికులు నెల్లిమర్లలోని యూనియను కార్యాలయం ముందు బైఠాయింపుచేసి, సామూహికంగా సంతాప సమావేశం జరిపారు. మిల్లు కార్మికులు నిర్వహించిన ఈ అన్ని ఆందోళనలను ఎంతో నిగ్రహంతోను, బలప్రయోగానికి పూనుకో కుండాను స్థానిక పోలీసులే అదుపుచేశారు. వాస్తవానికి వేతనాల చెల్లింపుకు సంబంధించి వివాదం ఉత్పన్నమయి కార్మికులు మిల్లు ఆవరణలో కార్మిక అధికారిని చంపి, 11 మంది పోలీసు సిబ్బందితోపాటు పెక్కుమందిని గాయపరచిన దరిమిలా 1974 నుండి మిల్లులో అశాంతి నెలకొనివున్నది. 4-1-1994 తేదీన 144వ సెక్షనును విధించారు. యాజమాన్యం తోను, కార్మిక సంఘాలతోను చర్చలు జరపడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని కూడా ప్రభుత్వం ప్రయత్నించింది. అయితే, దానివల్ల ఎట్టి ప్రయోజనం కలుగలేదు.

29-1-1994 తేదీ ఉదయం సుమారు 11.00 గంటలకు పోట్రు ప్రసాద్ నాయకత్వంలో దాదాపు 2,500 మంది కార్మికులు అకస్మాత్తుగా నెల్లిమర్ల రైల్వే లెవల్ క్రాసింగు వద్ద రైల్ మరియు రోడ్డురోకో ఆందోళనను నిర్వహించారు. కార్మికులు ఉదయం సుమారు 11.45 గంటలకు రైల్వేలైను మీద బైఠాయించి, రైళ్ల రాకపోకలకు, రోడ్డు ట్రాఫిక్‌కు కూడా అవరోధం కలిగించారు. ఫలితంగా, అన్ని రైళ్లు, వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పోలీసులు, లభ్యంగావున్న బలగంతో వెంటనే ఆ స్థలాన్ని చేరుకొని, రాకపోకలను అనుమతించవలసిందని కార్మికులను కోరారు. కానీ, వారి కోరికను కార్మికులు తిరస్కరించారు. విజయనగరం సబ్‌డివిజనలు పోలీసు అధికారి, పోలీసు అదనపు సూపరింటెండెంటు ఆ సంఘటన స్థలానికి వెళ్లి, 144వ సెక్షను అమలులో వుందనీ, మైకుద్వారా ప్రకటించి అక్కడనుండి అందరూ వెంటనే వెళ్లిపోవలసిందిగా కోరారు పోలీసులు అన్ని చర్యలు తీసుకున్నప్పటికీ, పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదు. పరిస్థితి అదుపుమీరుతున్నందున, తగిన హెచ్చరికలుచేసిన తర్వాత, పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జీచేసి, 13 బాష్పవాయువు గోళాలను ప్రయోగించి 11 బాష్పవాయువు గ్రెనేడ్లను పేల్చారు. కానీ, అది ఆందోళన చేస్తున్న కార్మికులపై ఎట్టి ప్రభావం చూపలేదు. ఇందుకు బదులుగా, కార్మికులు, పోలీసులపై రాళ్లు రువ్వడం ప్రారంభించారు. ఫలితంగా, పోలీసు అదనపు సూపరింటెండెంటు ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, అయిదుగురు

సబ్ ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్ళు, ఎనిమిదిమంది పోలీసు కానిస్టేబుళ్ళు గాయపడ్డారు. అదుపుతప్పి, కోపోద్రిక్తులైన జనం పోలీసులను చుట్టుముట్టారు. పరిస్థితి విషమించడంతో అక్కడేవున్న ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు అయిన నెల్లిమర్ల మండల రెవెన్యూ అధికారి కాల్పులు జరిపి వారిని చెదరగొట్టవలసిందిగా పోలీసులను ఆదేశించారు. దానిపై అక్కడేవున్న పోలీసు సీనియర్ అధికారి అయిన విజయనగరం అదనపు పోలీసు సూపరింటెండెంటు ముందుగా హెచ్చరిక చేసిన తరువాత కాల్పులు జరపవలసిందిగా పోలీసులకు ఉత్తరువు చేశారు. పోలీసులు కాల్పులు జరపగా ఆందోళనకారులు చెల్లా చెదురుగా పారిపోయారు కాల్పులలో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు ఎనిమిది మంది గాయపడ్డారు. గాయపడినవారిని చికిత్సకోసం విశాఖపట్టణం, కె జి. ఆసుపత్రికి తరలించారు. గాయపడిన ఎనిమిది మందిలో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మరణించారు.

మృతిచెందిన అయిదుగురి సమీప బంధువులకు రూ.10,000/-ల చొప్పున, తీవ్రంగా గాయపడ్డ 12 మందికి రూ 2,000/-ల చొప్పున, స్వల్పంగా గాయపడ్డవారికి రూ.1,000/- చొప్పున ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా మంజూరుచేసింది.

ఈ సంఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించడమయింది విచారణ కొనసాగు తున్నది. సభ్యులు తమ అభిప్రాయాలను తెలియచేస్తూ, లేబర్ అన్‌రెస్ట్, లాకవుట్‌కు సంబంధించి, ఎవరి తప్పు ఎంతవరకూ ఉందో అనే విషయంలో చెప్పారు నా వద్ద ఫైరింగుకు సంబంధించిన సమాచారం ప్రధానంగా ఉంది. మిగతాది వేగ్‌గా ఉంది. పూర్తిగా లేదు. అయినప్పటికీ ఈ సమస్య లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్‌గా తయారుచేశారని అశోక్ గజపతిరాజుగారు అన్నారు. కాల్పులు జరపడం ఏ ప్రభుత్వానికీ కూడా అన్‌ప్లెజెంట్ యాక్ట్ అవుతుందే తప్ప హర్షదాయకం కాదు. దురదృష్టకరమైన సంఘటనే అవుతుంది. ఏ ప్రభుత్వానికి అయినా, కాకపోతే గత్యంతరం లేని పరిస్థితిలో అరాచకాన్ని అరికట్టడానికి ఇంతకంటే పద్ధతి లేనప్పుడు అవసరం ఉంటుంది. కాల్పులు జరిగాయి. దురదృష్టవశాత్తు 5 మంది చనిపోయారు. దీనిని రాజకీయంగా ఉపయోగించుకుని సాంబశివరాజుగారినో ఈ ప్రభుత్వాన్నో బదనామ్ చేద్దాం అనే ప్రయత్నం చేయకుండా ఇకముందు ఇలాంటి మ అరాచకాలు జరగకుండా ఉండడానికి ప్రశాంతంగా ఉండడానికి సమస్యను పరిష్కారం చేయ డానికి అందరం కలసి పనిచేస్తే బాగుంటుంది. కాల్పులు కూడా హెచ్చరికలులేకుండా, తొందరపాటుగా చేశారని నేను అనడం లేదు. 5 గంటలసేపు పేషెన్స్‌గా ఉండి వారిని పర్‌స్యువేట్ చేసినా రిక్వెస్ట్ చేసినా, హెచ్చరికలు చేసినా అన్ని రకాల ఫెయిల్ అయిన తరువాత, 20మంది పోలీసు ఉద్యోగులను తీవ్రంగా గాయపరచిన తరువాత వారిని ముట్ట డించిన తరువాత గత్యంతరం లేక కాల్పులు జరపవలసి వచ్చింది. కాల్పులు కూడా అనాలోచితంగా తొందరపాటుగా కాని వేరే ఉద్దేశ్యంతో కాని చేసింది కాదు. కాల్పులు జరిపిన తరువాత భీబత్సం చేశారని చెప్పి వెంకటేశ్వరరావుగారు చాలా ప్రశయంగా వర్ణించారు. అవి కట్టుకథలు చెప్పారని అనను కాని మాగ్నిఫైడ్ చేశారని చెప్పక తప్పదు. లేడీస్ని అవమాన

పరచాలని ఇబ్బంది పెట్టాలని కాని కార్మికులను ఇబ్బంది పెట్టాలని కాని పోలీసులకు లేదు. ప్రభుత్వానికి లేదు. ఈ ఇన్సిడెంట్ జరిగిన మరునాడు మరలా కంటిన్యుయస్‌గా ఐ.ఎఫ్.టి.యు. వర్కర్స్ సర్వరాయ టెక్స్‌టైల్ మిల్స్‌ను ట్రెస్‌పాస్ చేసి మిల్లును డ్యామేజ్ చేశారు. అలాగే ఒక బస్‌ను 30వ తేదీన దగ్ధం చేశారు. నియర్ జమ్మవలస ఐ.ఎఫ్.టి.యు. వర్కర్స్ మళ్ళీ 3 బస్‌లను అగ్రహారం వద్ద దగ్ధం చేశారు. అలాగే జాయింట్ కలెక్టరును అడ్డగించి గన్‌మేన్‌ను ఆసాల్ట్ చేసి ఆబ్‌స్ట్రిక్ట్ చేసి నానా ఇబ్బందులూ పెట్టి హెరాస్ చేశారు. ఈ విధంగా అడ్డూ, అదుపూ లేకుండా అరాచక చర్యలు జరుగుతూంటే కొద్దిమంది లీడర్స్ అమాయకులైన కార్మికులను పక్కదారి పట్టించి రెచ్చగొట్టి ఆవేశావేశాలకు పురికొల్పి చేస్తుంటే పోలీసులు ఊరుకుంటే అసమర్థతగా, బాధ్యతా రాహిత్యం క్రిందకు వస్తుంది. సమస్యను లా అండ్ ఆర్డర్‌లోకి తీసుకు వెళ్ళారని అన్నారు. మిల్లు సమస్య రైల్వేలైనుల మీదకు వెళ్ళింది. రైళ్ళను ఆపే సమస్య తీసుకు వెళ్ళారు. దానిని ఒకసారి గమనించాలి. మద్రాసు-కలకత్తా మెయిల్‌ను ఒక గంట రెండు గంటలు కాకుండా టోకెన్‌గా చేస్తామనేది లేకుండా నిరవధికంగా ఆపుచేస్తాము. స్తంభింప చేస్తామంటే ఎన్నివేల మంది లక్షలాదిమంది పాసెంజర్స్ బాధపడతారో ఎంత నష్టం వాటిల్లు తుందో గమనించాలి. కార్మికుల పట్ల నాకూ మా ప్రభుత్వానికి సానుభూతి ఉంది. కాల్పులంటే బాధాకరమయిన విషయమే నాకు, ప్రభుత్వానికి కూడా. కాని అవేమీ గమనించకుండా - పైగా వారు రెచ్చిపోయి అక్కడికి అక్కడ వచ్చిన ఇష్యూ కాదు. మోస్ట్ ప్లాన్డ్ మ్యానర్. మోస్ట్ ప్రిపేర్డ్ మ్యానర్‌లో ఎటువటి సిట్యుయేషన్ అయినా మీట్ కావడానికి ప్రిపేర్ అయ్యి అక్కడికి వెళ్ళారంటే - ఉల్లిపాయలు జేబులో పెట్టుకుని టియర్. గ్యాస్‌ని ఓవర్‌కమ్ చేయడానకి దే ఆర్ ఇల్ గైడెడ్. ఇల్ అడ్వయిజ్డ్, మిస్ గైడెడ్ అని చెప్పక తప్పదు. రాజకీయ నాయకులు ప్రయోజనాలను అడ్డంపెట్టుకుని నాయకత్వం వహించి, వారి నాయకత్వాన్ని పెంచుకోవడానికి, ప్రయోజనాలను పెంచుకోవడానికి కార్మికులను ఈ రకంగా బలి చేయడం మంచిపద్ధతి కాదు. దీనిని అన్ని రాజకీయ పార్టీలు ఖండించి మ్యానేజ్‌మెంట్‌ను తప్పకుండా శిక్షించవలసిందే. కాని మానేజ్‌మెంట్ పైన యాక్షన్ తీసు కోవడం లేదనే అభిప్రాయాన్ని చెబుతున్నారు. ప్రభుత్వానికి మానేజ్‌మెంట్‌పైన యాక్షన్ తీసుకునే అధికారం లేదు. ఇప్పుడున్న చట్టాలద్వారా ప్రభుత్వానికి ఎంత అధికారం ఉన్నదో తెలుసు. ఉన్న అధికారం ఉపయోగిస్తున్నారు. రెండు క్రిమినల్ కేసులు మేనేజ్‌మెంట్‌మీద పెట్టి అవి ఇప్పుడు నడుస్తున్నాయి. ప్రభుత్వానికి యాజమాన్యం అంటే ఫాస్ట్ కార్నర్ లేదు. ఇన్‌ఫ్యాక్ట్ పోలీసులు కూడా గత 5, 6 నెలల నుంచీ జరుగుతున్న ఈవెంట్స్‌ని కార్మికులు కూడా పనిలేక బాధపడుతున్నారని ఎన్ని ఈవెంట్స్ చేస్తున్నా కూడా పోలీసులు రెచ్చిపోకుండా కార్మికులను పర్స్యువేట్ చేస్తూ ఈ 5, 6 నెలల నుంచీ జరిగిన అన్ని సంఘటనలను కూడా దుస్సంఘటన లేకుండా చాలా జాగ్రత్తగా మేనేజ్ చేసుకుంటూ వచ్చింది. ఈసారి కూడా మ్యానేజ్ చేయాలని సకల ప్రయత్నాలు చేశారు. కాని దురదృష్ట వశాత్తు కొంతమంది కార్మికులను కొంతమంది నాయకులు మిస్‌గైడ్ చేసి వారిచేత తప్పనిసరిగా ప్రొవొకేట్ చేసి ఏదోరకంగా ఫైరింగ్ జరిపించాలని ఫైరింగ్ జరిగితే దానికయినా అగ్రివేట్ అయ్యి పరిష్కారం జరుగుతుందనుకున్నారో లేకపోతే ఇంకా

ఏదయినా ప్రయత్నం జరుగుతుందనుకున్నారో In a most planned manner, in a most prepared manner, they are fully guided. They are ill-advised, they are misguided. They forced the Police to that extent. It is an unfortunate situation where the Police has not other alternative except resorting for firing in the discharge of their duties. It is their absolute duty and responsibility to maintain law and order in the larger interests of the public. Therefore, there is no need even for a Judicial Enquiry. Magisterial Enquiry is going on. It will be for that purpose. Other aspects regarding the harassment and all that.....పోలీసులు హెరాస్ చేయాలని కాదు. బాధాకరమయిన విషయం. ఫర్దర్ ఇన్సిడెంట్స్‌కి వారిని పురికొల్పకుండా వెళ్లిన వాళ్ళు వాళ్ళను రెచ్చగొట్టకుండా ప్రశాంత వాతావరణం సృష్టించి సహాయపడడం మంచిది. మరునాడు జరిగిన సంఘటన మీద కొన్ని కేసులు పెట్టవలసి వచ్చింది. పబ్లిక్ ప్రాపర్టీస్. ప్రైవేట్ ప్రాపర్టీస్ డిస్ట్రాయ్ చేస్తుంటే లా అండ్ ఆర్డర్ బ్రేక్ చేస్తుంటే చూస్తూ పోలీసులు ఊరుకోలేరు. అటువంటివి కాకుండా సమస్య పరిష్కారం కావడానికి మిల్లు నడపడానికి ప్రయత్నించవలసిందిగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ జరిగిన సంఘటనపై ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి ప్రభుత్వం నిబంధనలో ఉన్నమేరకు తప్పకుండా వారికి ఇవ్వడం జరుగుతుంది. గుమ్మడి నర్సయ్యగారు పోలీసులు దెబ్బలు కనపడడం లేదన్నారు. కొందరికి ఒక పక్కే కనపడుతుంది. రెండవపక్క కనపడదు. వారు రెండుప్రక్కలా చూడడం నేర్చుకోవాలి. చనిపోయిన 5 గురితో సహా కార్మికుల సంఖ్య కంటే – 20 మంది కార్మికులకు దెబ్బలు తగిలితే పోలీసులకు 23 మందికి తగిలాయి. జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ కూడా తీవ్రమయిన గాయాలకు గురయిన తరువాత ఈ చర్యకు దిగవలసి వచ్చింది. ఇటువంటి పరిస్థితులు కల్పించి పోలీసు ఫైరింగ్‌కు ఫోర్స్ చేయవద్దని కోరుతున్నాను. అందరూ దీనికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– డిమాండ్స్‌కు సమాధానం చెప్పరా? అసలు మిల్లు తెరిపించే ఉద్దేశ్యం లేదా?

శ్రీ ఏ. ధర్మారావు:– మిల్లు తెరిపించే దానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుంది.

శ్రీ కె. విద్యాధరరావు:– గతంలో అరెస్టు చేసి మేనేజ్‌మెంట్‌ను జైలులో పెట్టిన సంఘటనలున్నాయి.

శ్రీ ఎ. ధర్మారావు:– మిల్లును తెరిపించడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషిచేస్తుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- గుర్నాధరావుగారు మాట్లాడిన తీరు చూస్తే ఎంత శ్రద్ధ ఉన్నదో అర్థం అవుతోంది. డ్రైల్యూట్ చేయాలనే ఆలోచన ఉన్నట్లు కనపడుతోంది. ప్రొవిడెంట్ ఫండ ఇవ్వలేదు.. బకాయిలు ఇవ్వలేదు. మిల్లు తెరిపించే ప్రయత్నం చేయలేదు.

శ్రీ ఏ. ధర్మారావు:- లాకౌట్ ఎత్తివేయడానికి ప్రయత్నం చేస్తున్నాము లాకౌట్ ఎత్తి వేయనందుకు, పి.ఎఫ్.లు చెల్లించనందుకు కేసు పెట్టాం. చట్టంద్వారా పోవాలి తప్ప హై హెండెడ్‌గా చేసే ప్రసక్తి లేదు. చట్టంద్వారా తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

Sri P. Ashoka Gajapathi Raju:- When there was nine months' illegal lock-out, the Management does not respond. Is it not high-handedness? There are 60 cases pending in various courts under various pieces of legislation on this very Management. Why is it that the Government does not take action as per law? What is preventing the Government? That is one thing.The second thing is about the ex-gratia. We have demanded that atleast a minimum of one lakh rupees should be given to the victims families. All these people who had died, their families be given one employment. Atleast. their children should be taken into the Social Welfare Hostels. What is the Government doing in that regard?

శ్రీ ఏ. ధర్మారావు:- ఇప్పుడు కార్మికులలో చాలామంది సాంబశివరాజుగారి వెంట ఉన్నారు. ఆ కార్మికుల ఇంటరెస్టు కాపాడడానికి జెన్యుయిన్‌గా, సిన్సియర్‌గా మిల్లు ఓపెన్ చేయించడానికి వారు, ప్రభుత్వం కూడా ప్రయత్నం చేస్తుంది. కూలగొట్టడానికి ప్రయత్నం చేయదు. రెండుప్రక్కలా చూడాలి. చట్టాన్ని అనుసరించిచేయాలని కాని హై హేండెడ్‌గా చేయడానికి ప్రయత్నం చేయకూడదు. చట్టంతో నిమిత్తం లేకుండా చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. చట్టరీత్యా ఉన్న అధికారాలను ఉపయోగించి మిల్లు తెరిపించ
2.00 డానికి ప్రభుత్వం కృషిచేస్తుంది. అధ్యక్షా, యాజమాన్యం మీద చర్య తీసుకోలేదు
మ అంటున్నారు. సి.సి. నెం. 213/92, 415/92, 202/93 అని చెప్పి మూడు కేసులు యాజమాన్యం మీద ప్రభుత్వం పెట్టింది. ఆ కేసులు చీపురుపల్లి, మేజిస్ట్రేటు కోర్టులో ప్రస్తుతం పెండింగ్‌లోఉన్నాయి. కార్మికులమీద ఈ ఒక్క ఇన్సిడెంట్ తప్ప యాజమాన్యం మీద ప్రభుత్వం చాలాకేసులు పెట్టడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అనుభవం వున్న మంత్రిగారు ఈ విధంగా చెబితే ప్రయోజనం ఏమిటి?

శ్రీ ఎ. ధర్మారావు:- ఏమి ప్రయోజనం అంటే లాస ఆఫ్ ద ల్యాండ్ వారికే తెలుసు. సర్‌సిల్క్ మిల్స్‌లో వారు ఏమి ప్రయోజనం సాధించారో చెబితే, ప్రయోజనం ఏమిటో మేము

చెబుతాము. We can take the horse to the pond, but not make it drik."గుర్రానికి గొట్టంతో నీళ్ళు పోయడమో, సెల్సైన్ ఎక్కించడమో చేయాలి"But, we can not make it to drink. That is the position. We have to deal with it in a careful manner.

## సభా సమక్షములో వుంచిన పత్రాలు

Mr. Deputy Speaker:- All the papers are deemed to have been laid on the Table of the House.

SEVENTEENTH ANNUAL ACCOUNTS FOR 1991-92 OF A.P. STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED WITH AUDITOR'S REPORT.

"A copy of the 17th Annual Accounts for 1991-92 of Andhra Pradesh State Civil Supplies Corporation Limited together with Auditor's Report and the Report of the Comptroller and Auditor General of India, in pursuance of Section 619 (A)(3) (f) of the Companies Act, 1956."

G.O.Rt.No. 1226, IND & COM. (S-II) DEPT., DT. 6-12-1993.

----

" A copy of the G.O.Rt.No. 1226, Ind. & Com. Dept., dated 6-12-1993 declaring the Nandyal Co-operative Sugar Factory as a Relief Undertaking, as required under Section 6 of the A.P. Relief Undertaking (Special Provisions) Act, 1971.".

## ప్రకటన:
## 18-2-94 తేదీన సభ చేపట్టబోయే కార్యక్రమం గురించి.

Mr. Deputy Speaker:- I am to announce to the House that there will be no Zero Hour and Notices under Rule 304. As soon as the Question Hour is over, there will be discussion on the Motion of Thanks to the Governor's Address and the Hon'ble Chief Minister will give reply at 1 P.M.

The House is now adjourned to meet again at 8.30 A.M. tomorrow.

(The House then adjourned at 2.01 p.m. to meet again at 8.30 A.M. on Friday, the 18th February, 1994).